

## అంతా ఏఐ మాయ!

మోదీ, రాహుల్‌కు బార్బీ మేకోవర్..

ఈ చిత్రం పుణ్యమాని అంతటా గులాబీ రంగు పులుముకొంది

7


f /manamnews
www.manamnews.com

# మనం

జనం కోసం అక్షర యజ్ఞం..

తిరుపతి
శనివారం
29-07-2023
వెల. రూ.5
• సంపుటి : 7 • సంచిక : 204
పేజీలు : 8

AMARAVATHI | TIRUPATI | KURNOOL | ELURU | VISHAKAPATNAM | ANANTHAPURAM | KADAPA | HYDERABAD | KARIMNAGAR | NIZAMABAD | NALGONDA | MAHABUBNAGAR | WARANGAL | KHAMMAM


శ్రావణ మాసం, శనివారం, తిథి : ఏకాదశి మ.01.05 వరకు, నక్షత్రం: జ్యేష్ఠ, తె :12.55 వరకు, వర్జ్యం: సా.08.04-09.32 వరకు, దుర్ముహూర్తం: ఉ.07.40-08.32 వరకు, రాహుకాలం: ఉ.09.10-10.46 వరకు

# వరద ప్రమాదాన్ని గుర్తించండి





దెబ్బతిన్న ఇళ్లకు రూ.10వేలు..

శిబిరాల నుంచి వెళ్లేటప్పుడు రూ.2వేలు : సీఎం జగన్

ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించాలి : సీఎం

సహాయక చర్యలకు సిద్ధంగా ఉండాలి

నిత్యావసర సరుకులు అందచేయండి

ముంపు శిబిరాల్లో ఉన్న వారికి రెండువేలు ఇవ్వండి

భారీ వర్షాలపై అధికారులతో సీఎం ఉన్నతస్థాయి సమీక్ష

వరద బాధితులకు అండగా నిలవాలని ఎమ్మెల్యేలకు సీఎం ఆదేశాలు

భారీ వర్షాలపై సీఎం జగన్ వీడియో కాన్ఫరెన్స్.. కలెక్టర్లకు కీలక ఆదేశాలు

**అమరావతి, జూలై 28 (మనం న్యూస్):**

వరద పరిస్థితిని గమనించి కలెక్టర్లు అన్ని జాగ్రత్తలూ తీసుకోవాలని సీఎం జగన్ ఆదేశించారు. వరద ప్రభావం ఉన్న ప్రాంతాల్లో సహాయ పునరావాసం కార్యక్రమాలు అత్యంత సమర్థ వంతంగా సాగాలన్నారు. అధికారులు మానవీయ కోణంలో సహాయం అందించాలన్నారు. ఉండాల్సినదాని కన్నా ఎక్కువగా మానవత్వంతో పని చేయాలని, దీన్ని అందరూ దృష్టిలో పెట్టుకోవాలన్నారు. ముంపు ప్రాంతాల వారికి నిత్యావసర వస్తువులతో పాటు, ఇంటికి వెళ్లేప్పుడు రెండువేల రూపాయలు ఇవ్వాన ల్నారు. రాష్ట్రంలో వర్షాలు, నదుల్లో ..మిగతా 6లో



## గ్రూపింగ్‌కు కన్వీనర్‌ను నియమిస్తాం

మేము 11 మంది సభ్యులతో సమన్వయ కమిటీని ఏర్పాటు చేస్తాం: ఖర్గే

ఆగస్ట్ 15 తర్వాతే ముంబయిలో ప్రతిపక్ష కూటమి మూడో సమావేశం!

**న్యూఢిల్లీ, జూలై 28 :** ప్రతిపక్ష కూటమి 'ఇండియా'(ఇండియన్ నేషనల్ డెవలప్‌మెంటల్ ఇన్‌క్లూజివ్ అలయన్స్) తన మూడో సమావేశాన్ని ఆగస్టు 15 తర్వాత లేదా సెప్టెంబర్ మొదటి వారంలో ముంబైలో నిర్వహిస్తుందని కాంగ్రెస్ మహారాష్ట్ర అధ్యక్షుడు నానా ..మిగతా 7లో



## ప్రతిష్టంభన మధ్యే విపక్షాల ఆందోళన

పార్లమెంట్ సోమవారానికి వాయిదా

వరుసగా ఏడోరోజూ మణిపూర్ మంటలు

టిఎంసి నేత ఒబ్రెయిన్‌పై మండిపడ్డ ధన్‌కడ్

సమస్య చర్చించడానికి రూల్ 267 కావాలని లేదు : గోయల్

**న్యూఢిల్లీ, జూలై 28 :** మణిపూర్ అంశంపై అధికార, ప్రతిపక్ష సభ్యులు పట్టువిడుపులు లేని ధోరణ ప్రదర్శించడంతో వరుసగా ఏడోరోజు కూడా పార్లమెంటు సమావేశాలు వాయిదా పడ్డాయి. ఉభయ సభల్లో ప్రతిష్టంభనతో పార్లమెంట్ సోమవారానికి వాయిదా పడింది. రాజ్యసభలో చైర్మన్ జగ్దీప్ ధన్‌కడ్, టీఎంసీ నేత డెరిక్ ఒబ్రెయిన్ మధ్య తీవ్ర వాగ్యుద్ధం చోటుచేసుకుంది. మణిపూర్ అంశంపై రూల్ 267 కింద విపక్షాలు ఇచ్చిన నోటీసును ధన్‌కడ్ తోసిపుచ్చడంతో టీఎంసీ ఎంపీ అభ్యంతరం వ్యక్తం చేశారు. దీంతో వీరిమధ్య వాదన చోటుచేసుకుంది. దీంతో సభను చైర్మన్ వాయిదా వేశారు. అటు, లోక్‌సభలోనూ మణిపూర్ అంశంపై విపక్ష నేతలు ఆందోళన కొనసాగించడంతో సభ ప్రారంభమైన రెండు నిమిషాలకే వాయిదా పడింది. పార్లమెంటు వర్షాకాల సమావేశాలు ప్రారంభమైనప్పటి నుంచి మణిపూర్ హింసపై చర్చ జరగాలంటూ ప్రతిపక్ష పార్టీలు ఉభయ సభలను స్తంభింపజేస్తున్నాయి. కాంగ్రెస్, టీఎంసీ, ఆప్ తదితర పార్టీల ఎంపీలు పెద్ద ఎత్తున నినాదాలు చేస్తూ, ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ ఈ ఘర్షణలపై స్పందించా లని డిమాండ్ చేస్తున్నాయి. శుక్రవారం కూడా ఇదే పరిస్థితి పునరావృతమైంది. టీఎంసీ ఎంపీ డెరెక్ ఒబ్రెయిన్, రాజ్యసభ చైర్మన్ జగదీప్ ధన్‌కర్ మధ్య వాడివేడి సంభాషణ జరిగింది. చివరికి సభ అర్థాంతరంగా వాయిదా పడింది. రాజ్యసభలో అన్ని కార్యకలాపాలను వాయిదా ..మిగతా 7లో



## ఢిల్లీలో డెంగ్యూ విజృంభణ..

అధికారులతో సీఎం కేజ్రీవాల్ సమీక్ష

దోమల ఉత్పత్తికి అవకాశమిచ్చే ఇళ్లకు రూ. 1000, వాణిజ్య సంస్థలకు రూ. 5000కు జరిమానా

**న్యూఢిల్లీ, జూలై 28 :** వరుసగా కురుస్తున్న వర్షాలతో సీజనల్ వ్యాధులు ప్రబలుతున్నాయి. పల్లెలు, పట్టణాలు అనే తేడాలేకుండా వైరల్ జ్వరాల తోపాటు డెంగ్యూ ..మిగతా 7లో

# పోలవరానికి జగనే శని



అహంకారంతో పోలవరం ప్రాజెక్టు నాశనం

శని పోతే తప్ప పోలవరం కల సాకారం కాదు

పోలవరంను దెబ్బకొట్టిన సీఎం జగన్

స్వార్థం కారణంగా పడకేసిన ప్రాజెక్ట్

పోలవరం పూర్తయి వుంటే లక్షల ఎకరాలకు సాగునీరు

పోలవరంపై ప్రజా చైతన్యం తీసుకు వస్తాం

పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చిన చంద్రబాబు

**అమరావతి, జూలై 28 (మనం న్యూస్):** పోలవరం తరతరాల ఆకాంక్ష అని టీడీపీ అధినేత చంద్రబాబు అన్నారు. పోలవరం రాష్ట్రానికి ఓ వరమన్నారు. పోలవరానికి జగనే శని అని.. అహంకా రంతో పోలవరం ప్రాజెక్టును నాశనం చేశారన్నారు. శని పోతే తప్ప పోలవరం కల సాకారం కాదన్నారు. పోలవరం పూర్తయితే ఏపీలోని అన్ని ప్రాజెక్టులకు నీళ్లివ్వొచ్చని చంద్రబాబు పేర్కొన్నారు. లక్షల ఎకరాల్లో పంటలకు, పరిశ్రమల అవసరాలకు నీటి సౌకర్యం కల్పించవచ్చన్నారు. విద్యుత్ ఉత్పత్తి చేయవచ్చన్నారు. పోలవరం ఏపీకి జీవనాడి అని ..మిగతా 6లో



# నేరుగా ఇంటి వద్దే సేవలు

జగనన్న సురక్ష ద్వారా సంక్షేమ కార్యక్రమాలు

11 రకాల సేవలు ఉచితంగా అందిస్తున్నాం

అర్హత ఉన్న ప్రతి ఒక్కరికి నూరు శాతం సంక్షేమం అందుతుంది

తూర్పు నియోజకవర్గ సమస్యలు పరిష్కరిస్తాం

నియోజకవర్గస్థాయి సమావేశంలో మంత్రి తానేటి వనిత

**విజయవాడ, జూలై 28 (మనం న్యూస్):** తూర్పు నియోజకవర్గ సమస్యలను సత్వరమే పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవడం జరుగుతుందని, జగనన్న సురక్ష కార్యక్రమం పేద ప్రజలకు రక్షగా నిలుస్తుందని రాష్ట్ర హోం మంత్రి విపత్తుల నిర్వహణ శాఖా మంత్రి డా.తానేటి వనిత అన్నారు. స్థానిక కలెక్టరేట్‌లోని పింగళి వెంకయ్య సమావేశ మందిరంలో శుక్రవారం రాష్ట్ర హోం, జిల్లా ఇన్‌చార్జ్ మంత్రి తానేటి వనిత అధ్యక్షతన తూర్పు నియోజకవర్గ స్థాయి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ జగనన్న సురక్ష కార్యక్రమం ద్వారా అర్హత ఉన్న ప్రతి ఒక్కరికి నూరు శాతం సంక్షేమం అందుతుందన్నారు. ఈ కార్యక్రమం ద్వారా 11 రకాల సర్టిఫికేట్లను ఉచితంగా అందిస్తున్నామన్నారు. గతంలో ఏ సర్టిఫికేటు తీసుకోవాలన్న రోజుల తరబడి నిరీక్షించాల్సిన అవసరం ఉండేదని గుర్తు చేశారు. రాష్ట్ర ..మిగతా 2లో



## కావాలనే లీక్ చేశారు

మణిపూర్ నగ్న ఊరేగింపు ఘటనపై హోం మంత్రి వ్యాఖ్యలు

దేశాన్ని కుదిపేసిన మణిపూర్ కీచక పర్వంపై కేంద్ర హోం మంత్రి అమిత్ షా కీలక వ్యాఖ్యలు చేశారు. ఉద్దేశ్యపూర్వకంగానే ఆ వీడియోను విడుదల చేశారని.. దీని వెనుక కుట్ర దాగి ఉందనేది తేల్చాల్సి ఉందని తెలిపారాయన. 7

## సహకార పరపతి సంఘాల బలోపేతం

సహకార చక్కెర ఫ్యాక్టరీలను పునరుద్ధరించాలి

సహకార బ్యాంకులను మరింత పటిష్టం చేయాలి

ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి డా.కెఎస్.జవహర్ రెడ్డి

**విజయవాడ, జూలై 28 (మనం న్యూస్):** సహకార పరపతి సంఘాలను ఆర్థికంగా మరింత పరిపుష్టం చేయాలని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి డా.కెఎస్.జవహర్ రెడ్డి సూచించారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కోఆపరేటివ్ డెవలప్మెంట్ కమిటీ సమావేశం ..మిగతా 2లో






## హైకోర్టు సిజెగా జస్టిస్ ధీరజ్‌సింగ్ ఠాకుర్

ప్రమాణస్వీకారం చేయించిన గవర్నర్ నజీర్

హాజరైన సీఎం జగన్, చంద్రబాబు, మంత్రులు

జస్టిస్ ధీరజ్‌సింగ్ ఠాకుర్ రాకతో న్యాయమూర్తుల సంఖ్య 28కి చేరింది 2

## పురంధేశ్వరి ఎవరికి అధ్యక్షురాలు?



బీజేపీ రాష్ట్ర అధ్యక్షురాలా లేక చంద్రబాబు గారి అధ్యక్షురాలా

మంత్రి గుడివాడ అమర్ నాథ్

**అమరావతి, జూలై 28 (మనం న్యూస్):** ఏపీ ప్రభుత్వం కేంద్ర ప్రభుత్వం నుంచి వచ్చిన నిధులు దుర్వినియోగం చేసిందని, అధికారిక, అనధికారిక ..మిగతా 2లో



## రాయలసీమకు తీవ్ర అన్యాయం

సీఎం జగన్ ఎందుకు స్పందించడం లేదు

సీమ విద్యావంతులంతా కూలీలకు వలస

జంతర్‌మంతర్ ధర్నాలో రాయలసీమ కన్వీనర్ బైరెడ్డి రాజశేఖర్ రెడ్డి 2

**మంచిమాట**

పదిమంది మనం చేసే ప్రతీ పనిని ప్రశంసించాలని ఆరాటపడటం వల్ల మనలోని బలహీనత బయటపడుతుంది

**శుభోదయం**




# గ్రానైట్ రంగాన్ని దెబ్బతీసిన జగన్

- విద్యుత్ ఛార్జీల పెంపుతో తీవ్ర భారం
- జగన్ పాలనలో భయంతో బతుకున్న జనం
- గ్రానైట్ పరిశ్రమల వారితో లోకేశ్ భేటీ

ఒంగోలు, జూలై 28 (మనం న్యూస్): జగన్ పాలనలో అన్ని వ్యవస్థలు సర్వనాశనం అయ్యాయని, విద్యుత్ ఛార్జీలు షాక్ కొడుతున్నాయని టిడిపి నేత లోకేశ్ అన్నారు. దోపిడీదార్లు, పేదలకి మధ్య యుద్ధం జరుగుతోందని, దోపిడీదారు జగన్ పాలనలో అన్ని రంగాల ప్రజలు బాధితులేనని అన్నారు. మైనింగ్ రంగంపై ఆధారపడిన వారు కూడా జగన్ బాధితులేనన్నారు. జగన్ పాలనలో జనం భయంతో బ్రతుకుతున్నారని, గ్రానైట్ పరిశ్రమపై రాష్ట్ర వ్యాప్తంగా 30 లక్షల మంది ఆధారపడి ఉన్నారని, అలాంటి రంగాన్ని జగన్ దెబ్బ కొట్టారన్నారు. జగన్ మైనింగ్ కంపెనీ కోసం రాష్ట్రంలో ఉన్న ఇతర అన్ని మైనింగ్ యజమానులను వేధిస్తున్నారని, గ్రానైట్‌ని ఇండస్ట్రీగా గుర్తించి రాయితీలు, ప్రోత్సాహకాలు ఇచ్చింది టీడీపీయేనన్నారు. టీడీపీ హయాంలో ఎప్పుడూ గ్రానైట్ పరిశ్రమను వేధించలేదన్నారు. జగన్ గ్రానైట్ పరిశ్రమను మోసం చేసి సంక్షోభంలోకి నెట్టేసారని విమర్శించారు. టీడీపీ హయాంలో రూ. 4 ఉన్న యూనిట్ విద్యుత్ ధర.. జగన్ పాలనలో రూ.7కు పెరిగిపోయిందని, కరెంట్ ఛార్జీలు తగ్గిస్తామని చెప్పి మమ్మల్ని మోసం చేసారన్నారు. 4 లక్షల మందికి ఉపాధిగా ఉన్న చీమకుర్తి గ్రానైట్ పరిశ్రమను జగన్ నాశనం చేశారన్నారు. జగన్ పాలనలో 800 ఫ్యాక్టరీల్లో సగం మూతపడ్డాయని, గ్రానైట్ ఎక్స్ పోర్ట్ చెయ్యడానికి ఇబ్బంది పడుతున్నామని చెప్పారు. కృష్ణపట్నం పోర్టు అదానీకి ఇచ్చి ఇతర కంపెనీల కంటైనర్లు రాకుండా చెయ్యడం వలన ఎక్స్ పోర్ట్‌పై ఒక్కో కంపెనీకి రూ.60 వేలు అదనంగా ఖర్చు అవుతుందని వారు వాపోయారు. రాయల్టీ తగ్గిస్తానని హామీ ఇచ్చిన సీఎం జగన్... ఇప్పుడు వంద శాతం పెంచి మా పొట్ట కొట్టారన్నారు. మైనింగ్ యాజమాను లపై విపరీతమైన గ్గన్లు వేసి వేధిస్తున్నారని, గ్రానైట్ ట్రాన్స్ పోర్ట్ రంగాన్ని ముఖ్యమంత్రి దెబ్బతీశారన్నారు. మరోవైపు ఓవర్ లోడ్ పేరుతో పోలీసులు వేధిస్తున్నారని, ఫైన్లు విపరీతంగా పెంచేశారని, రూ.2 వేలు ఉన్న ఓనర్ పెనాల్టీని జగన్ రూ.20 వేలు చేశారన్నారు. టన్నుపై వెయ్యి ఉన్న పెనాల్టీ జగన్ రెండు వేలు చేసారని, 400 లారీలు గతంలో తిరిగేవని, ఇప్పుడు కేవలం 40 లారీలు తిరిగే పరిస్థితి వచ్చిందని గ్రానైట్ రంగం ప్రతినిధులు లోకేష్‌కు తమ సమస్యలు చెప్పుకున్నారు. రాష్ట్రంలో జగన్ మైనింగ్ కంపెనీ తప్ప వేరే కంపెనీ ఉండకూడదనే ఉద్దేశంతో అందరినీ వేధిస్తున్నారని లోకేష్ అన్నారు. జీవో 42 తెచ్చి రాయల్టీని వంద శాతం పెంచారని, జీవో 65 తెచ్చి డెడ్ రెంట్‌ని 10 రెట్లు పెంచేసారన్నారు. సెక్యూరిటీ డిపాజిట్ 3 రెట్లు పెంచారని ఆరోపించారు. జీవో 90 తీసుకొచ్చి మైనింగ్ కంపల్సరీ పేరుతో ముందే పన్నులు వసూలు చేస్తున్నారని విమర్శించారు. జగన్ చీమకుర్తి వచ్చినప్పుడు అనేక హామీలు ఇచ్చారని, రాయల్టీ, కరెంట్ ఛార్జీలు తగ్గిస్తామని హామీ ఇచ్చి మాట తప్పారన్నారు. టీడీపీ అధికారంలోకి వచ్చిన వెంటనే మెరుగైన గ్రానైట్ పాలసీ తీసుకొస్తామని చెప్పారు. ఇతర రాష్ట్రాల్లో అమలు అవుతున్న మంచి పాలసీలు అధ్యయనం చేసి మెరుగైన పాలసీ అమలు చేస్తామని, అలాగే కరెంట్ ఛార్జీలు తగ్గించి గతంలో ఇచ్చిన రేటుకే విద్యుత్ అందిస్తామన్నారు.

## పురంధేశ్వరి ఎవరికి అధ్యక్షురాలు?

(మొదటిపేజీ తరువాయి)

లెక్కలు అంటూ పురంధేశ్వరి మాట్లాడారని మంత్రి గుడివాడ అమర్‌నాథ్ అన్నారు. ఆమె బీజేపీ రాష్ట్ర అధ్యక్షురాలా లేక చంద్రబాబు గారి అధ్యక్షురాలా అనేది అర్థం కావడం లేదని మంత్రి ఎద్దేవా చేశారు. నేడు పురంధేశ్వరి మరిదిగారి స్క్రిప్ట్ చదివిందని, ఎక్కడికి వెళ్లినా చిన్నమ్మ ఇదే స్క్రిప్ట్ చదువుతున్నారని అన్నారు. చిన్నమ్మకు స్టేట్ లో రాజకీయాలు చేయాలని తపన ఉందని అన్నారు. తండ్రి పార్టీ మరిది నడుపుతారని.. మరిది స్క్రిప్ట్ ఈమె చదువుతారని ఎద్దేవా చేశారు. మరిది గారిని అధికారంలోకి తేవాలని తాపత్రయ పడుతున్నారని అన్నారు. పిల్లని ఇచ్చాడు కనుక అటు బాలకృష్ణ మాట్లాడలేరని, దగ్గుపాటి వెంకటేశ్వర రావు సలహా లేకుండా పార్టీ నడిచేది కాదని విమర్శించారు. అలాంటి మీ భర్తని ఈ మాయల పకీర్ ఏమి చేశాడో అందరికి తెలుసని గుడివాడ అమర్ నాథ్ మాట్లాడారు. ఇప్పుడు మీరు కూడా ఆ మాయలో పడి మీ భర్తలా అయితే మేము ఏమి చేయలేం. మద్యం నుండి వచ్చిన ఆదాయంతో సంక్షేమమే అనడం దారుణం. బీజేపీ పాలిత రాష్ట్రాల లో మద్యం మీద ఆదాయం రావడం లేదా? సంక్షేమం అమలు చేసేటప్పుడు నిధులు వాడతాం. మధ్యాహ్న భోజన పథకం కోసం కేంద్రం నుంచి రూ.400 కోట్లు వస్తే మేం రూ.1,500 కోట్లు ఖర్చు పెట్టాం. రాష్ట్రాలకు వచ్చే ఆదాయాన్ని మాత్రమే మాకు తిరిగి పంపిస్తారు. కేంద్రంలో ఉన్న వారు చెప్పిన లెక్కలు కాదు.. ఇవి మరిది గారి మాటలు మాత్రమే. భూముల మీద ఉన్న శ్రద్ధ ఆ రోజు మీ మరిది గారు ఉన్నప్పుడు ఎందుకు గుర్తు రాలేదు? బాబు జనతా పార్టీ కోసం పని చేస్తున్నారు. మీరు కేంద్ర మంత్రిగా, విశాఖ ఎంపీగా పని చేశారని తెలియదా అని అన్నారు.

# సహకార పరపతి సంఘాల బలోపేతం



(మొదటిపేజీ తరువాయి)

శుక్రవారం విజయవాడలోని సిఎస్ క్యాంపు కార్యాలయంలో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి డా.కెఎస్.జవహర్ రెడ్డి అధ్యక్షతన జరిగింది. ఈసమావేశంలో ప్రధానంగా ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాలను ఆర్థికంగా బలోపేతం చేయడం, సహకార బ్యాంకులను మరితం పటిష్టవంతం చేయడం, సహకార చక్కెర ఫ్యాక్టరీలను పునరుద్ధరించడం, జాతీయ మల్టీ స్టేట్ కోఆపరేటివ్ సొసైటీలన్నిటినీ ఒకే గొడుగు కిందకు తీసుకురావడం, నేషనల్ కొఆపరేటవ్ డేటా బేస్ వంటి వివిధ అజెండా అంశాలపై సమావేశంలో చర్చించడం జరిగింది. ఈసమావేశంలో ప్రధానంగా రాష్ట్రంలోని వివిధ ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘాలను మరింత బలోపేతం చేయాల్సిన అంశంపై సిఎస్ జవహర్ రెడ్డి అధికారులతో విస్తృతంగా చర్చించారు. ఈ సమావేశంలో రాష్ట్ర వ్యవసాయ, సహకారశాఖ ముఖ్య కార్యదర్శి చిరంజీవి చౌదరి మాట్లాడుతూ సహకార సంఘాలను డిజిటలైజేషన్ చేసేందుకు 60:40 నిష్పత్తిలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు రూ.14.93 కోట్లు విడుదల చేశాయని తెలిపారు. కంప్యుటరైజేషన్ పూర్తి అయితే పిఏసిఎస్‌లు బ్యాంకు బ్రాంచ్ లుగా బ్యాంకింగ్ సేవలు అందిస్తాయన్నారు.ముఖ్యంగా పైలెట్ ప్రాజెక్ట్ క్రింద ప్రపంచ స్థాయి ధాన్యం నిల్వ కేంద్రంగా రాష్ట్రంలోని ఒక ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘాన్ని గుర్తించాల్సి ఉండగా అందుకు పశ్చిమ గోదావరి జిల్లా ఆచంటలోని మృత్యుంజయ విశాల సహకార పరిపతి సంఘంను ఎంపికైనట్టు ఆయన సిఎస్ జవహర్ రెడ్డికి వివరించారు. కేంద్ర ఎలక్ట్రానిక్స్ మరియు సమాచార మంత్రిత్వ శాఖ ద్వారా గుర్తించిన 300 సేవలను అందించేందుకు రాష్ట్రంలో 1900 ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘాలను కామన్ సర్వీస్ సెంటర్లుగా రిజిష్టర్ చేయుటలో భాగంగా 1519 సంఘములు దరఖాస్తు చేసుకోగా వాటిలో 1371 సంఘాలను అనుసంధానిచగా వాటిలో ఇప్పటికే 228 సంఘములు కామన్ సర్వీస్ సేవలను అందిస్తున్నాయని వివరించారు.రాష్ట్రంలోని మిగతా అన్నిపిఏసిఎస్‌లలో ఈవిధమైన సేవలను అందించేందుకు చర్యలు తీసుకోవాలని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి డా.కెఎస్.జవహర్ రెడ్డి సహకారశాఖ అధికారులను ఆదేశించారు.అర్హత కలిగిన ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘాల ద్వారా రిటైల్ పెట్రోల్, ఎల్.పి.జి.స్టేషన్లను ఏర్పాటు చేయటలో భాగంగా 83 సంఘాలను ఎంపిక చేయగా అందులో 31 సంఘాలు ఎన్‌ఓసిలు పొందాయని మరో 52 సంఘాల దరఖాస్తులు పరిశీలనలో ఉన్నాయని అధికారులు వివరించారు. జన ఔషధి కేంద్రాలను ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘాలు మరియు జిల్లా సహకార మార్కెటింగ్ సంఘాల ద్వారా ఏర్పాటుకు సంబంధించి 137ప్రాథమిక వ్యవసాయ పరిపతి సంఘాలు (పిఏసిఎస్),12 జిల్లా సహకార మార్కెటింగ్ సంఘాలు (డిసీఎంఎస్) ప్రాథమిక లైసెన్స్ కోసం ధరఖాస్తు చేసుకోగా వాటిలో 94 పిఏసిఎస్ లు,10 డిసీఎంఎస్ లు పూర్తి స్థాయి లైసెన్స్‌లు పొందాయని తెలిపారు.ఏలూరులోని జిల్లా సహకార మార్కెటింగ్ సంఘం ఇప్పటికే జన ఔషధి కేంద్రాన్ని నిర్వహిస్తోందని అధికారులు సిఎస్ కు వివరించారు. పియం కుసుమ్ థకం క్రింద పంచాయితీ స్థాయిలో పర్యావరణ హిత ప్రాజెక్టులను పిఏసిఎస్‌ల ద్వారా ఎంపిక చేయుటలో అడుసుమిల్లి విశాల సహకార పరపతి సంఘం(ఎల్ఎస్సిఎస్)బాపట్ల వారు సోలార్ ఫోటో వోల్టాయిక్ మాడ్యుల్‌ను ఉపయోగించుటకు ముందుకు వచ్చారని వివరించారు.

సహకార బ్యాంకులను బలోపేతం చేయుటలో భాగంగా రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా మరియు పట్టణ సహకార బ్యాంకులు రూపొందించిన తాజా నిర్దేశాలకు అనుగుణంగా కొత్తగా పట్టణ సహకార బ్యాంక్ బ్రాంచ్‌లను ఏర్పాటు చేయడం జరుగుతోందని వివరించారు. డిసిసిబిల్లో కొత్త బ్రాంచ్‌లు ఏర్పాటు చేసేందుకు ఆర్బిఐకి దరఖాస్తు చేసుకోగా ఇప్పటికే 29 లైసెన్స్‌లను మంజూరు చేశారు.మిగతా వాటికి కూడా ఆగష్టు 15లోగా లైసెన్స్ పొందేందుకు చర్యలు తీసుకోవడం జరుగుతోందన్నారు. సహకార బ్యాంకుల ద్వారా ఆధార్ ఆదారిత చెల్లింపులు చేసేందుకు వీలుగా సహకార బ్యాంకులను సంసిద్ధం చేయడం జరుగుతోందని వివరించారు.మూడు జాతీయ స్థాయి బహుళ రాష్ట్ర సహకార సంఘాలను ఒకే గొడుగు క్రింద రిజిష్టర్ చేయటం మరియు ప్రాథమిక, జిల్లా స్థాయి మరియు రాష్ట్ర స్థాయి సంఘాలు బహుళ రాష్ట్ర సహకార సంఘాలైన జాతీయ సహకార ఎగుమతుల సంస్థ, భారతీయ విత్తనాల సహకార సమితి, జాతీయ సహకార ఆర్గానిక్స్ సంస్థ సభ్యత్వం తీసుకునేలా ప్రోత్సహించటం జరుగుతోందని తెలిపారు. సహకార సంఘాల సమీకృత జాతీయ డేటా బేస్ సెంటర్ ఏర్పాటు చేయట విషయమై అన్ని సంఘముల వివరాలను డేటా బేస్‌లో నమోదు చేయటమైనదని రాష్ట్ర రిజిస్ట్రార్ ఆఫ్ కోఆరేటివ్ సొసైటీస్ ఎ.బాబు వివరించారు. ఎఐఎఫ్ పథకం క్రింద నిర్మించబడిన గోదాములను త్వరలో సంఘములకు అప్పగించి వాటిని వినియోగించుటకు చర్యలు తీసుకుంటున్నట్టు చెప్పారు. పైఅంశాలపై సమగ్రముగా చర్చించి తగు చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. ఈసమావేశంలో వ్యవసాయ, పశుసంవర్ధక శాఖ స్పెషల్ సిఎస్ గోపాల కృష్ణ ద్వివేది, వ్యవసాయ, అదనపు సిసిఎల్ఏ ఇంతియాజ్, తదితర అధికారులు పాల్గొన్నారు.

# రాయలసీమకు తీవ్ర అన్యాయం

న్యూఢిల్లీ, జూలై 28 (మనం న్యూస్): రాయలసీమ ప్రాంతానికి తీవ్ర అన్యాయం జరుగుతుందని రాయలసీమ కన్వీనర్ బైరెడ్డి రాజశేఖర్ రెడ్డి తెలిపారు. రాయలసీమకు జరుగుతున్న అన్యాయంపై జగన్ ఎందుకు మాట్లాడడం లేదన్నారు. జంతర్‌మంతర్‌లో సేవ్ రాయలసీమ పేరుతో రాయలసీమ పరిరక్షణ సమితి కన్వీనర్ బైరెడ్డి రాజశేఖర్ రెడ్డి ధర్నా నిర్వహించారు. ఈ ధర్నాకు భారీగా రైతులు, యువకులు హాజరయ్యారు. ఈ సందర్భంగా రాజశేఖర్‌రెడ్డి మాట్లాడుతూ.. రాయలసీమకు తీగల బ్రిడ్జ్ అవసరం లేదు. రాయలసీమకు కావల్సింది బ్రిడ్జ్ కం బ్యారేజ్. కర్ణాటక ప్రభుత్వం అక్రమంగా చేపడుతున్న అప్పర్ తుంగభద్ర డ్యాముల నిర్మాణాన్నిఅడ్డుకోవాలి. రాయలసీమకే కాదు.. తెలంగాణకు నష్టం జరుగుతుందని పేర్కొన్నారు. రాయలసీమ ప్రజలకు కావాల్సింది నీళ్లు, నిధులు, నియామకాలు. ఉద్యోగ అవకాశాలు లేకపోవడంతో రాయలసీమ యువత పీజీలు చేసిన వారు కూడా హైదరాబాద్, బెంగళూరు, చెన్నై, ముంబైలకు వెళ్లి మట్టిపనులు చేసుకుంటున్నారని అన్నారు. రాయలసీమ ప్రాంతం నుంచి ఎంతో మంది ముఖ్యమంత్రులు అయినా రాయలసీమకు ఒరిగిందేమీ లేదన్నారు. తుగ్లక్ అయినా కొన్ని మంచి పనులు చేసారు.. కానీ ప్రస్తుత సీఎం వ్యవహరిస్తున్న తీరు దారుణం. సీఎం జగన్ విశాఖపట్నం ఎగ్జిక్యూటివ్ క్యాపిటల్ అని మాట్లాడుతున్నారు. రాయలసీమకు హైకోర్టు బెంచ్ అన్నారు అక్కడ కుర్చీ ఉందో లేదో తెలియదు. విదర్భ, రాజస్థాన్ కంటే ఘోరమైన పరిస్థితిలో రాయలసీమ ప్రాంతం ఉంది. జగన్మోహన్ రెడ్డికి శ్రీబాగ్ ఒప్పందం తెలుసా? అందులో ఏ అంశాలు ఉన్నాయో తెలుసా?, సినిమా వాళ్ల వల్ల కూడా రాయలసీమ నష్టపోయింది. కొండారెడ్డి బూరుజు దగ్గర రంగు డబ్బాలు జల్లి రక్తపాతం అంటూ సినిమాలు తీశారని అంటూ బైరెడ్డి రాజశేఖర్‌రెడ్డి ధ్వజమెత్తారు.

# నేరుగా ఇంటి వద్దే సేవలు

(మొదటిపేజీ తరువాయి)

ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పరిపాలనలో తీసుకువచ్చిన వినూత్న సంస్కరణలతో నేరుగా ఇంటి వద్దే సేవలు అందుతున్నాయన్నారు. ప్రజల అవసరాలు తెలుసుకున్న ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి జగనన్న సురక్ష కార్యక్రమాన్ని నిర్వహించడం పట్ల ప్రజలు సంతోషాన్ని వ్యక్తిం చేస్తున్నారన్నారు. రాష్ట్రంలో ఇప్పటికే 99 శాతం మంది అర్హులకు పథకాలు అందుతున్నాయని మిగిలిన ఒక శాతం అర్హులకు కూడా జగనన్న సురక్ష పథకం ద్వారా లబ్ది చేకూర్చాలనదే ప్రభుత్వ ధ్యేయం అన్నారు. జిల్లా స్థాయి కమిటీలో ఇన్‌చార్జ్ మంత్రి, జిల్లాకు చెందిన మంత్రులు, జిల్లా కలెక్టర్, శాసనస భ్యులు, శాసనమండలి సభ్యులు, ప్రతీ నియోజకవర్గంలో స్థానిక సమస్యలను తెలుసుకుని పరిష్కరిస్తున్నామని, పరిష్కారం కాని వాటిని రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి దృష్టికి తీసుకువచ్చి పరిష్కరించడం జరుగుతుందన్నారు. స్థానిక నియోజకవర్గ ఇన్‌చార్జ్ దేవినేని అవినాష్ నియోజవర్గంలో పరిధిలో నగరపాలక సంస్థ, రెవెన్యూ శాఖలకు చెందిన సమస్యలను ప్రస్తావించడం జరిగిందన్నారు. జిల్లా స్థాయిలో పరిష్కారం అయ్యే సమస్యలకు పరిష్కారం చూపి నిధులు అవసరమయ్యే పనులకు సంబంధించి అధికారులను అంచనాల నివేధికలను రూపొందించాలని ఆదేశించడం జరిగిందని మంత్రి అన్నారు. నియోజకవర్గానికి సంబంధించి టిడ్కో గహాల మంజూరు, జగనన్న కాలనీ గహ నిర్మాణాల సమస్యలను పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. గత నాలుగు సంవత్సరాలుగా సుదీర్ఘ సమస్యలైన చాకలిచెరువు, కుమ్మరి చెరువు, రెల్లి చెరువు ప్రాంతాలలో నివాసం ఉంటున్న వారికి ఇళ్ళ పట్టాలు. కష్ణలంక రుద్రభూమి ప్రాంతంలో నివాసం ఉంటున్న వారికి శాశ్వత పట్టాలకు అర్హత మేరకు తగిన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. 19వ డివిజనలో 2 కోట్ల రూపాయల నిధులతో షాదీఖానా నిర్మించడం జరుగుతుందని, వీటిలో కోటి రూపాయలు నగరపాలక సంస్థ నిధులు సమకూరుస్తుందన్నారు. కృష్ణలంకలో కాపు కమ్యూనిటీ హాల్ నిర్మించేందుకు త్వరలో స్థల సేకరణ చేస్తామన్నారు. నగర ప్రజలకు సంబంధించి గత నాలుగు సంవత్సరాలలో 70 శాతం సమస్యలను పరిష్కరించామని, మిగిలిన 30 శాతం సమస్యలు పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. రామలింగేశ్వర నగర్ నుండి ప్రకాశం బ్యారేజ్ వరకు తీరం వెంబడి కష్ణలంక కరకట్ట ప్రాంతంలో మూడు దశల రిటైనింగ్ వాల్ నిర్మాణంలో ఇప్పటికే రెండు దశలలో నిర్మాణం పూర్తి చేశామని మూడవ దశలో ఉన్న నిర్మాణం తుది దశకు చేరకుందన్నారు. రిటైనింగ్ వాల్ నిర్మాణంతో కష్ణా నదికి పూర్తిస్థాయిలో వరద నీరు వచ్చినప్పటికి కరకట్ట ప్రాంత ప్రజలు ముంపు నుండి రక్షణ పొందుతారన్నారు. తూర్పు నియోజకవర్గంలోని పేద ప్రజలకు రాజధాని నడిబొడ్డున జగనన్న లేఅవుట్లలో ఇళ్ళ స్థలాలు కేటాయించి గృహాలను నిర్మిస్తామని మంత్రి అన్నారు. నియోజకవర్గ స్థాయి సమావేశంలో జిల్లా కలెక్టర్ ఎస్ డిల్లీరావు, తూర్పు నియోజకవర్గ ఇన్‌చార్జ్ దేవినేని అవినాష్, నగర మేయర్ రాయన భాగ్యలక్ష్మి, మున్సిపల్ కమీషనర్ స్వప్నిల్ దినకర్ పుడ్కర్, సబ్ కలెక్టర్ అదితి సింగ్, నగరపాలకసంస్థ అదనపు కమీషనర్లు శ్యామల, సత్యవతి అధికారులు ఉన్నారు.

# అమ్మ ఒడి కార్యక్రమానికి పిల్లల తరలింపు

- కోర్టు ధిక్కార పిటిషన్‌ను విచారణకు స్వీకరించిన హైకోర్టు

అమరావతి, జూలై 28 (మనం న్యూస్): అమ్మఒడి కార్యక్రమానికి స్కూల్ పిల్లలను తరలించడంపై దాఖలైన కోర్టు ధిక్కార పిటిషన్‌ను ఏపీ హైకోర్టు అనుమతించింది. విద్యా శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ ప్రవీణ్ ప్రకాష్ , హోం శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీలకు హైకోర్ట్ నోటీసులు జారీ చేసింది. ప్రధాన న్యాయూర్తి జస్టిస్ డీఎస్ ఠాకూర్ ధర్మాసనం ముందు న్యాయవాది జడ శ్రావణ కుమార్ వాదనలు వినిపించారు. ముఖ్యమంత్రి జగన్ పాల్గొన్న సభకు పిల్లలను తరలించడం చట్టవిరుద్ధమని ధర్మాసనానికి తెలిపారు. గతంలో హైకోర్టు ఇచ్చిన ఉత్తర్వులకు విరుద్ధమని శ్రావణ కుమార్ పేర్కొన్నారు. పిల్లలను తరలించిన అంశాన్ని విద్యాశాఖ అధికారి సమాచార హక్కు చట్టం కింద సమాచారం ఇచ్చిన అంశాన్ని న్యాయవాది ధర్మాసనం దృష్టికి తీసుకుని వచ్చారు. అధికారులే సమాచారం ఇచ్చారు కదా అని ధర్మాసనం వ్యాఖ్యానించింది. ప్రమాణ స్వీకారం చేసిన వెంటనే మొదటి కేసుగా ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ఠాకూర్ ధర్మాసనం విచారించింది. విద్యార్థులను రాజకీయ, ప్రభుత్వ కార్యక్రమాలకు తరలించి వద్దని హైకోర్టు ఆదేశాలు జారీ చేసిన తీర్పును న్యాయవాది శ్రావణ కుమార్ కోర్టుకి గుర్తు చేశారు. వెంటనే విద్యా శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ ప్రవీణ్ ప్రకాష్ , హోం శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీలకు నోటీసులు జారీ చేయాలని హైకోర్టు ఆదేశాలిచ్చింది.



# హైకోర్టు సిజెగా జస్టిస్ ధీరజ్‌సింగ్ ఠాకుర్

విజయవాడ, జూలై 28 (మనం న్యూస్): ఏపీ హైకోర్టు నూతన ప్రధాన న్యాయమూర్తిగా జస్టిస్ ధీరజ్‌సింగ్ ఠాకుర్ ప్రమాణస్వీకారం చేశారు. విజయవాడలోని తుమ్మలపల్లి కళాక్షేత్రంలో నిర్వహించిన కార్యక్రమంలో గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్ ఆయనతో ప్రమాణం చేయించారు. ఈ కార్యక్రమానికి హైకోర్టు న్యాయమూ ర్తులతో పాటు సీఎం జగన్, ప్రతిపక్ష నేత చంద్రబాబు, పలువురు మంత్రులు, ఉన్నతాధికారులు హాజరయ్యారు. జమ్మూకశ్మీర్ రాష్ట్రానికి చెందిన జస్టిస్ ధీరజ్‌సింగ్ ఠాకుర్ బాంబే హైకోర్టు న్యాయమూర్తిగా పనిచేస్తూ పదోన్నతిపై సీజేగా ఏపీ హైకోర్టుకు వచ్చారు. సుప్రీంకోర్టు మాజీ ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ టీఎస్ ఠాకుర్ తమ్ముడే జస్టిస్ ధీరజ్‌సింగ్ ఠాకుర్. ఆయన 1964 ఏప్రిల్ 25న జన్మించారు. 1989 అక్టోబరు 18న ఢిల్లీ, జమ్మూకశ్మీర్ బార్ కౌన్సిల్‌లో న్యాయవాదిగా పేరు నమోదు చేసుకున్నారు. 2011లో సీనియర్ న్యాయవాదిగా హోదా పొందారు. 2013 మార్చి 8న జమ్మూకశ్మీర్ హైకోర్టు న్యాయమూర్తిగా నియమితుల య్యారు. 2022 జూన్ 10న బాంబే హైకోర్టుకు బదిలీ అయి సేవలు అందించారు. ఏపీ హైకోర్టులో మొత్తం 37 మంది జడ్జిల వరకు ఉండొచ్చు. సీజేగా జస్టిస్ ధీరజ్‌సింగ్ ఠాకుర్ రాకతో న్యాయమూర్తుల సంఖ్య 28కి చేరింది. ప్రమాణ స్వీకార కార్యక్రమానికి హాజరైన శాసనమండలి చైర్మన్ కొయ్యే మోషేన్ రాజు, శాసనమండలి డిప్యూటీ చైర్మన్ జకియా ఖానమ్, సీఎస్ డాక్టర్ కె ఎస్ జవహర్ రెడ్డి, డీజీపీ కె వి రాజేంద్రనాథ్‌రెడ్డి, పలువులు న్యాయమూర్తులు, ఉపముఖ్యమంత్రి (పంచాయితీరాజ్, గ్రామీణాభివృద్ధిశాఖ) బూడి ముత్యాల నాయుడు, హోంశాఖ మంత్రి తానేటి వనిత, జలవనరులశాఖ మంత్రి అంబటి రాంబాబు, ఇతర ప్రజాప్రతినిధులు, న్యాయవాదులు, ఉన్నతాధికారులు. హైకోర్టు ప్రధాన న్యాయమూర్తిగా ప్రమాణ స్వీకారం చేసిన జస్టిస్ ధీరజ్ సింగ్ ఠాకూర్‌కి పుష్పగుచ్చం ఇచ్చి సీఎం జగన్ అభినందనలు తెలిపారు. అనంతరం హై టీ కార్యక్రమంలో గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్, సీఎం వైఎస్.జగన్, హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ధీరజ్ సింగ్ ఠాకూర్ తదితరులు పాల్గొన్నారు.

## వంగలపుడి అనితకు హైకోర్టులో ఊరట

- నమోదైన కేసులో తొందరపాటు చర్యలు వద్దు

అమరావతి, జూలై 28 (మనం న్యూస్): తెలుగు మహిళా అధ్యక్షురాలు వంగలపుడి అనితకు హైకోర్టులో ఊరట లభించింది. అనితపై నమోదైన కేసులో తొందరపాటు చర్యలు తీసుకోవద్దని న్యాయస్థానం ఆదేశించింది. తనపై అసభ్యకర పోస్టింగ్‌లు పెట్టారంటూ నందిగామకు చెందిన సజ్జన రావు ఇంటి ముందు అనిత ఆధ్వర్యంలో తెలుగు మహిళలు ఆందోళన చేపట్టారు. ఈ ఆందోళనపై పోలీసులు నాన్ బెయిల్‌బుల్ కేసులు నమోదు చేశారు. ఈ కేసులపై అనిత ధర్మాసనాన్ని ఆశ్రయించారు. అనిత తరపున న్యాయవాది వీవీ. సతీష్ వాదనలు వినిపించారు. విచారణ అనంతరం అనితపై తొందరపాటు చర్యలు తీసుకోవద్దని పోలీసులకు కోర్టు సూచించింది. 41 సీఆర్‌పీసీ కింద నోటీసులు ఇచ్చి విచారణ చేయాలని న్యాయస్థానం ఆదేశించింది.

# అంగన్‌వాడీ కేంద్రం తనిఖీ

- తనిఖీలు చేసిన బీజేపీ మహిళా మోర్చా ప్రవస్ నిషేధ రాజు

పుత్తూరు, జూలై 28, మనం న్యూస్: భారతీయ జనతా పార్టీ నగిరి నియోజవర్గం భారతీయ జనతా పార్టీ మహిళా మోర్చా ప్రవాస్ కార్యక్రమంలో భాగంగా పుత్తూరు మండలం పార్టీ కార్యాలయం నందు మహిళా మోర్చా ఆధ్వర్యంలో అంగన్వాడి కేంద్రాన్ని పర్యవేక్షించి అంగన్వాడి పిల్లలకు పండు బిస్కెట్లు పంపిణీ చేశారుమరియు వడమాల పేట మండలంలో ఆరోగ్య కేంద్రాన్ని పరిశీలించి ఆశా వర్కర్స్ కు కేంద్రం ఇచ్చిన సదుపాయాలనే వివరించి స్వీట్లు పంచారు మరియు పుత్తూరు మండలంలో యం. నిషీధ రాజు, మాట్లాడుతూ విద్యార్థులను కలిసి న్యూ ఓటర్స్ విద్యార్థులకి అవగాహన కల్పించి విద్యార్థులకు కొని సూచనలు ఇస్తూ రాబోయే ఎలక్షన్లలోమీకు నచ్చిన నాయకులను ఎన్నుకోవాల్సిందిగా కోరారు కొత్తగా కొట్టేసిన మీయొక్క ఫ్యామిలీ మెంబర్స్ కు వివరించి కొత్త ఓటర్స్ ని నమోదు చేసుకోవాలని మీ ఏరియాలో దీూా దగ్గర ఫామ్ ఫిల్ప్ చేసి ఓటర్ నమోదు చేసుకోవాలని విద్యార్థులకు తెలిపారు,



# గడప గడపలో ఆత్మీయ పలకరింపులు

- కొనసాగుతున్న రాష్ట్ర అటవీ శాఖ మంత్రి వార్డు బాట
- జననీరాజనం పలుకుతున్న ప్రజానీకం





సోమల, జూలై 28, మనం న్యూస్: రాష్ట్ర వ్యాప్తంగా జగనన్న సురక్ష క్యాంప్‌లు విజయవంతంగా నిర్వహించడం జరుగుతున్నదని, దీని ద్వారా ఊహించిన దానికంటే మెరుగైన ఫలితాలు ప్రజలకు అందుతున్నాయని రాష్ట్ర అటవీ విద్యుత్ పర్యావరణ శాస్త్ర సాంకేతిక భూగర్భ గనుల శాఖ మంత్రి డా.పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి అన్నారు. శుక్రవారం పుంగనూరు మున్సిపాలిటీలో రెండవ రోజు వార్డు బాట కార్యక్రమంలో భాగంగా 14, 16, 17, 18, 21, 22, 23 వార్డుల్లో తేరు వీధి సచివాలయం- 1, తూర్పు మొగ సాల, నాన్నబాలవీధిలలో ని గడప గడపనూ ఆత్మీయంగా పలకరించిన మంత్రికి ప్రజానీకం జననీరాజనం పలికారు. ఈ సందర్భంగా ప్రజలకు అందుతున్న సంక్షేమ పథకాలు, స్థానికంగా వారికున్న సమస్యలను మంత్రి అడిగి తెలుసుకున్నారు. వార్డు బాటలో భాగంగా వివేకానంద కాలనీలో మంజూరైన 20 లక్షలతో చేపట్టే సీసీ డ్రైన్స్, కుమ్మర వీధి నందు పుంగనూరు మున్సిపాలిటీ జనరల్ ఫండ్ నిధులు రూ.6.71 లక్షల తో చేపట్టే సీసీ రోడ్డు మరియు డ్రైన్,రూ.5.50 లక్షల జిజిఎంపి నిధులతో ఉర్దూ స్కూలు వీధి నందు సిసి రోడ్డు నిర్మాణాలకు మంత్రి శంకుస్థాపన చేశారు. మంత్రి మాట్లాడుతూరాష్ట్ర ప్రభుత్వం ప్రజలకు మేలు కలిగించే ప్రతి కార్యక్రమం నిర్వహించడం వలన వారికి చేరువవుతున్నదని అన్నారు. ప్రభుత్వం తరపున అందించే జనన, మరణ, ఆదాయం, కుల ధృవీకరణ వంటి 11 రకాల ధృవీకరణ పత్రాలను జగనన్న సురక్ష కార్యక్రమం ద్వారా క్యాంప్ జరుగుతున్న సచివాలయంలో అదే రోజు ఉచితంగా అందించడం జరుగుతున్నదన్నారు. దీని ద్వారా అర్హత కలిగి సంక్షేమ పథకాలు పొందని వారు లబ్ధి పొందవచ్చునని అన్నారు. ఈ కార్యక్రమాన్ని ప్రజలు పూర్తి స్థాయిలో ఉపయోగించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర జానపద కళల కార్పొరేషన్ చైర్మన్ కొండవీటినాగభూషణం, పలమనేరు కుప్పం మదనపల్లి అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ చైర్మన్ వెంకట్ రెడ్డియాదవ్, ఎంపీపీ భాస్కర్ రెడ్డి, మున్సిపల్ కమిషనర్ నరసింహ ప్రసాద్, తహసీల్దారు సీతారాం అధికారులు, ప్రజా ప్రతినిధులు, నాయ కులు పెద్దిరెడ్డి, జింకా చలపతి, ఎంఆర్ సి రెడ్డి, జయచంద్ర రెడ్డి, చంద్రారెడ్డి యాదవ్,కౌన్సిలర్లు,పెద్ద ఎత్తున లబ్ధిదారులు పాల్గొన్నారు.

## టేకుమంద తగ్గువారిపల్లి సచివాలయంలో ఎమ్మెల్యే ఆధ్వర్యంలో జగనన్న సురక్ష కార్యక్రమం

- కుల ధ్రువీకరణ పత్రాల పంపిణీ





బంగారుపాలెం, జూలై 28, మనం న్యూస్: రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డిఆదేశాల మేరకు జిల్లా పెద్దాయన పుంగనూరు శాసనసభ్యులు మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి సలహాల మేరకు. శుక్రవారం టేకు మంద. తగ్గువారి పల్లి గ్రామ సచివాలయంలో మన పూతలపట్టు శాసనసభ్యులు ఎమ్మెస్ బాబు కుల ధ్రువీకరణ పత్రాలను టేకు ముంద గ్రామం సచివాలయంలో కుల ధ్రువీకరి పతనాలు 392. తగ్గువారి పల్లి గ్రామ సచివాలయంలో 672. జగనన్న సురక్షిత సచివాలయం కార్యాలయంలో పత్రాలను లబ్ధిదారులకు అందజేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ప్రజల కోసం ఎన్నో సంక్షేమ పథకాలు చేపట్టిన ఘనత ముఖ్యమంత్రికి దక్కిందని అన్నారు. అనంతరం రాష్ట్రంలో ఏ ముఖ్యమంత్రి చేయని విధముగా మన ముఖ్యమంత్రి ప్రజల కోసం ఎన్నో సంక్షేమ పథకాలు చేపండ ఘనత జగనన్నకే దక్కిందని అన్నారు. అంతకు ముందు రాష్ట్ర పాల ఏకిరి కార్పొరేషన్ చైర్మన్ మాజీ జడ్పీ చైర్మన్ రాయదుర్గ నియోజకవర్గ పరిశీలకుడు ఎంబి కుమార్ రాజా మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రజల కోసం పాదయాత్ర ఇచ్చిన హామీలన్నీ నూటికి నూరు శాతం పూర్తి చేసిన ఘనత ఇప్పటి ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డికే దక్కిందని అన్నారు. పేద ప్రజల కోసం జగనన్న ఇంటి స్థలాలు. జగనన్న ఇంటి పట్టాలు. పేద విద్యార్థులకు అమ్మవడి. 108. 104. ఆరోగ్యశ్రీ. రైతు భరోసా. 45 సంవత్సరాలు నిండిన ప్రతి మహిళకు 18 వేల రూపాయలు. మరెన్నో సంక్షేమ హక్కుల తో పాటు రాష్ట్రంలో ప్రజలు కష్ట నష్టాలు తెలుసుకొని రాష్ట్ర ప్రభుత్వం ఇస్తున్న పథకాలను ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. రాష్ట్ర కార్పొరేషన్ కురప సంఘం డైరెక్టర్ మాజీ ఎంపీపీ కుమారుడు అమర్నాథ్ మాట్లాడుతూ కృప కులస్తులకు సంఘం ఏర్పాటు చేసి సేవలందించిన ఘనత రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి దక్కిందని సమా వేశంలో కొనియాడారు. టేకు మంద గ్రామపంచాయతీలో గ్రామ సభలు పెట్టి గ్రామసభల్లో నిరుపేదల కోసం తాసిల్దార్ ఆఫీస్ తిరక్కుండా కుల ధ్రువీకరణ పత్రాలను గ్రామంలో అందించడం సంతోషంగా ఉందని సభలో లబ్ధిదారులకు తెలియజేశారు. వైస్ ఎంపీపీ శిరీష్ రెడ్డి మాట్లాడుతూ బంగారుపాలెం మండలంలో పేదల కోసం జగనన్న చేస్తున్న పథకాలను ప్రతి ఒక్కరికి అదే విధముగా చూడాలని కార్యకర్తలకు అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ శిరీష్ రెడ్డి. సర్పంచి రత్నయ్య. తగవారిపల్లి సర్పంచి వాణి ప్రియ. ఎంపీడీవో మధుసూదన్ రెడ్డి. ఎంఈఓ నాగేశ్వరావు. సీఐ నాగరాజు రావు. తాసిల్దార్ బెనురాజ్. ఏడి విజయ్ కుమారు. పంచాయతీ కార్యదర్శి సింగల్ రాయులు. మండల కో ఆప్షన్ నెంబర్ అను. పోలీసులు గజేంద్ర. భాష. ఆశా వర్కర్లు. ఏఎన్ఎంలు. పంచాయతీ కార్యదర్శులు వీఆర్వోలు శంకర్. విద్యుత్ ఏయి రామిరెడ్డి. టేకు మంద గ్రామ పూతలపట్టు నియోజకవర్గం సభ్యులు వైయస్సార్ పార్టీ యువ నాయకుడు రెడ్డప్ప. ప్రకాష్ గౌడ్. రాజేంద్ర.సచివాలయం ఇంజనీరింగ్ సిబ్బంది పాల్గొన్నారు

## మునిసిపాలిటీలో జగనన్న సురక్షలో మునిసిపల్ చైర్మన్




కుప్పం, జూలై 28, మనం న్యూస్ : కుప్పం మున్సిపాలిటీ లోని 14,15 వార్డులకు సంబంధించిన సచివాలయం 5 లో జగనన్న సురక్ష కార్యక్రమాన్ని స్థానిక వార్డు కౌన్సిలర్, తిలగవతి ,14 వార్డు కౌన్సిలర్ మరియు మొదటి వైస్ చైర్మన్ బి. మునస్వామి ఆధ్వర్యంలో జరిగింది, ముఖ్య అతిథిగా విచ్చేసిన మున్సిపల్ చైర్మన్ డా. సుధీర్ మరియు కార్మిక నాయకులు 17 వ వార్డు కౌన్సిలర్ రంగన్న గారు హాజరయ్యారు, వైస్ చైర్మన్ మునస్వామి మాట్లాడుతూ పూర్వం నేను కూడా తెలుగు దేశంలోనే ఉన్నవాడిని మా కొత్తపేట సమస్యలను ఇక్కడ కావలసిన డ్రైనేజీ, సిసి రోడ్డు పనులకు ఇంజనీర్ దగ్గర ఎస్టిమేట్ వేసి అప్పటి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గారి మరియు మంత్రి లోకేష్ గారి దగ్గర ఇస్తేచివరికి ఆన్లైన్లో కొత్తపేట పేరు లేకుండా చూపించారు,చివరికి శాంక్షన్ అయిన అమౌంట్‌ని కూడా అప్పటివి ప్రభుత్వం కమిషన్లకు కక్కుర్తి పడి కాంట్రాక్టర్లను బెదిరించి అమౌంటును రిటన్ పంపించడం జరిగింది. ఆ తర్వాత నేను వైసీపీలో చేరడం చేరిన వెంటనే మన ప్రభుత్వం రావడం మా కొత్తపేట అభివృద్ధి కోసం మా ఎమ్మెల్సీ భరత్ అన్న తో చర్చించి అదేవిధంగా మున్సిపల్ చైర్మన్ డా. సుధీర్ గారితో చర్చించి సుమారు 15 కోట్లు, సీసీ రోడ్లకు డ్రైనేజీ నిర్మాణానికి కొత్తపేటకు కేటాయించి ఎప్పుడు లేని విధంగా ఈ నాలుగు సంవత్సరాలలో కొత్తపేట రూపు రేకులను మార్చడం జరిగింది. ఇది మన అందరి ప్రభుత్వం అంటే, రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో మన భరత్ ఎమ్మెల్యే రెడ్డెప్ప అన్నను ఎంపీ భారీ మెజారిటీతో మనమందరం గెలిపించాలని వైస్ చైర్మన్ మునస్వామి తెలియజేశారు. అదేవిధంగా 2500 సర్టిఫికెట్ నమోదు చేసిన వాలంటీర్లకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమం గురించి డా. సుధీర్ ,రంగన్న మాట్లాడుతూ సంక్షేమ అభివృద్ధి దిశగా ముందుకెళుతున్న మన జగనన్నను అందరూ ఆదరించాలని తెలియజేస్తూ వాలంటీర్లు అందరూ వారి కేటాయించిన 50 ఇంట్లో ప్రతి ఒక్కరికి కావలసినటువంటి సర్టిఫికెట్లు క్యాస్ట్, ఇన్కమ్, నేటివిటీ, బర్త్ మరియు డెత్ సర్టిఫికెట్లు రెవిన్యూ కి సంబంధించినటువంటి ముటేషన్, వన్ బి, అడంగల్ ఇటువంటి సుమారు 11 సర్టిఫికెట్లు వారికి ఫ్రీగా డబ్బులు తీసుకోకుండా సచివాలయంలో అందిస్తున్నారు, మీరు ప్రతి ఒక్కరు మీకు మంచి చేసే మన అందరి ముఖ్యమంత్రిని మళ్లీ గెలిపించాలని కోరారు,ఈ కార్యక్రమంలో మున్సిపల్ ,జగనన్న సురక్ష కోఆర్డినేటర్స్ కుమార్ మరియు కృష్ణ గంగమ్మ గుడి డైరెక్టర్ మునెప్ప జిల్లా ఎస్సీ సెల్ కమిటీ మెంబర్ మునుస్వామి , సచివాలయ కన్వీనర్లు, బూత్ ఏజెంట్లు, గంగప్ప, సూర్య,దేవా, మంజు, నరసింహులు, ఇంకా సీనియర్ నాయకులు మరియు కొత్తపేటకు సంబంధించి వివిధ హోదాలో ఉన్న నాయకులు మరియు మున్సిపాలిటీ సిబ్బంది, ఆశ వర్కర్లు, ఎఎన్ఎం సచివాలయ సిబ్బంది, గ్రామ వాలంటీర్లు, లబ్ధిదారులు, ప్రజలు అందరు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## విద్యుత్ కార్యాలయం ఎదుట ఉద్యోగులు నిరసన



మదనపల్లి, జూలై 28, మనం న్యూస్ : ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర విద్యుత్ ఉద్యోగుల కార్యాచరణ సమితి ఆధ్వర్యంలో శుక్రవారం మదనపల్లె సీ టీ ఎం రోడ్డు లోని విద్యుత్ కార్యలయం ముందు జీ ఎల్ ఎం గ్రెడెబ్ 2 ఉద్యోగులను క్రమబద్ధీకరించాలనీ, ఔట్ సోర్సింగ్ కాంట్రాక్టు ఉద్యోగు లను పెర్మనెంట్ చెయ్యాలని తదితర సమస్యలను వెంటనే పరిష్కరించాలని తమపై అధికారుల మొండి వైఖరి నశించాలని గేటు ముందు బైఠాయించి నిరసనకు దిగారు. అతి భయంకరంగా రెగ్యుల రైజేషన్ రూల్సును ప్రవేశ పెట్టారని ఇదంతా ప్రైవేట్ పరం చేసే విధానం లో విద్యుత్ ఉద్యోగులను ఇబ్బందులకు గురవుతున్నార న్నారు. ఈ రెగ్యుల రైజేషన్ రూల్సును ఎలా అయిన ఆపుకుని మనల్ని మనం కాపాడుకోవాలి అని దీని కోసం ఎంత వరకు పోరాడాలని పిలుపునిచ్చారు. ఈ నెల 31న భారీ ర్యాలీ చేపట్టి అంబెడ్కర్ విగ్రహానికి తమ సమస్యల అర్జీలను అందించి సభను నిరహించడం జరుగుతుందని , దీనికి ప్రతి ఒక్కరూ హాజరు కావాల ని కోరారు. ప్రభుత్వము తమ న్యాయమైన డిమాండ్ లను పరిష్కరించ కుంటే నిరవధిక సమ్మెలకు దిగుతామని హచ్చరించారు. ఈ కార్యక్రమంలో జేఏసిచైర్మన్ జాఫర్, విద్యుత్ శాఖ ఉద్యగులు పాల్గొన్నారు.

## మదనపల్లి శ్రీ వెంకటరమణ స్వామి దేవాలయమా.. డంపింగ్ యార్డా..?

- దేవాదాయ శాఖ అధికారులను నిలదీసిన భారతీయ జనతా పార్టీ నాయకులు




మదనపల్లి, జూలై 28, మనం న్యూస్: మదనపల్లి పట్టణంలోని శ్రీ వెంకటరమణ స్వామి దేవాలయం పరిసరలో చెత్త చెదారం నిల్వ ఉండడంతో శుక్రవారం బిజెపి నాయకులు బండి ఆనంద్ ఆధ్వర్యంలో నిరసన తెలియజేశారు.రాష్ట్ర ప్రభుత్వం దేవాలయాల నుండి వచ్చే ఆదాయాన్ని చూస్తున్నారు తప్పిస్తే దేవాలయ పరిసరాలు పరిశుభ్రత గురించి ఎందుకు ఆలోచించట్లేదో తెలియని పరిస్థితిని అన్నారు. దేవాలయాలు చుట్టూ చెత్త చెదారం ఉంటుంటే అక్కడ పందులు కుక్కలు, గుంపులు గుంపులుగా చేరి భక్తులపై దాడి చేస్తుంటే నేను మతసామరస్యానికి ప్రతిరూపం అని చెప్పుకుంతున్న ఎమ్మెల్యే నవజ్ బాషా మీ మతాలకు చెందిన స్మశానాల్లో శుభ్రంగా ఉంచుతారు రాత్రిపూట వందల లైట్లు వెలుతురు ఉంటాది అదే మేము పవిత్రంగా భావించే అయ్యప్ప టెంపుల్ ముందర మూడు లైట్లు వేసే యోగ్యత కూడా మీ ప్రభుత్వానికి లేదా ఎందుకు స్పందించటలే దన్నారు 300,400 సంవత్సరాలు కలిగినటువంటి మడికల శివాలయం ముందర కావచ్చు అయ్యప్ప స్వామి గుడి దగ్గర కావచ్చు వరాల ఆంజనేయ స్వామి గుడి దగ్గర కావచ్చు ప్రసన్న ఆంజనేయ స్వామి టెంపుల్ దగ్గర బొంబు బజార్‌లో వెలిసిన ఆంజనేయస్వామి గుడి దగ్గర ఇలా నగరం లోని అన్ని ప్రధాన ఆలయాల దగ్గర ఇదే దుస్థితి. ఈ కార్యక్ర మంలో బిజెపి పట్టణ అధ్యక్షుడు జర్మన్ రాజు, వేణుగోపాల్, హరికృష్ణ,భవాని, నాని, కిరణ్, గిరి. ఎ ఆనంద్ కుమార్, శబరీష్ మల్లె నాయక్ పెద్ద ఎత్తున బిజెపి కార్యకర్తలు పాల్గొన్నారు

## బోయకొండలో కాళికాదేవి విగ్రహ ప్రతిష్టకు విరాళం





సోమల,జూలై 28, మనం న్యూస్ : పవిత్ర పుణ్యక్షేత్రం శ్రీ బోయకొండ గంగమ్మ దేవస్థానం నందు నూతనంగా నిర్మిస్తున్న పెద్ద భోగమండపం నందు గంభీరమైన కాళికాదేవి విగ్రహం ఏర్పాటు చేయడానికి సిద్ధం చేశారు. ఈ మేరకు దాత విగ్రహం తయారీ చేయుటకు దాతలు ముందుకు వచ్చారు. దిగువల పల్లె పంచాయతీ వైస్ ప్రెసి డెంట్ అరుణ శ్రీనాథ్, రెడ్డిల ప్రోత్సా హంతో ఫారిన్ లో బోస్టన్ నగరంలో నివాసమ ఉన్న మహేశ్, జయలక్ష్మి దంపతులు 2 లక్షల వ్యయంతో విగ్రహాన్ని తయారు చేయించుటకు ఆలయ ఈవో తో సంప్రదించారు. ఈ క్రమంలో పుంగనూరులో పర్యటిస్తున్న మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి సమక్షంలో శిల్పులకు అడ్వాన్స్ లక్ష రూపాయలు అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమం లో చిత్తూరు యంపీ రెడ్డెప్ప, వైకాపా రాష్ట్ర కార్యదర్శి పెద్దిరెడ్డి, కార్యనిర్వహణాధికారి చంద్రమౌళి విగ్రహ దాతలు మహేశ్ ,జయలక్ష్మి దంపతులు పాల్గొన్నారు.

## మంత్రి పర్యటన విజయవంతం చేద్దాం

- ఎంపీడీవో నాగరాజు



సోమల, జూలై 28, మనం న్యూస్ : సోమల మండలంలో త్వరలో పర్యటించనున్న రాష్ట్ర మంత్రివర్యులు డాక్టర్ పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి పర్యటన విజయవంతం చేయాలని ఎంపీడీవో నాగరాజు ప్రజాప్రతినిధులు, అధికారులను కోరారు. ఈ మేరకు ఆవులపల్లి సచివాలయం నందు సన్నహ సమావేశం నిర్వహించడం జరిగినది. ఈ సమావేశంలో ఎంపిపి ఈశ్వరయ్య, జెడ్పీటీసీ కుసుమ మోహన్, ఏఎంసీ అరుణ నాగేశ్వర్ రావు, మండల అధికారులు మహేందర్ రెడ్డి శ్యాం ప్రసాద్ రెడ్డి ఆవులపల్లి, పెద్దఉప్పరపల్లి, అన్నెమ్మగారిపల్లి, పేటూరు, 81 ఉప్పరపల్లి పంచాయతీల సర్పంచులు ఎంపీటీసీలు సచివాలయం సిబ్బంధి పాల్గొన్నారు.

## మునిసిపాలిటీలో ప్లాంటేషన్ మొక్కలు నాటే కార్యక్రమంలో మునిసిపల్ చైర్మన్



కుప్పం, జూలై 28, మనం న్యూస్ : కుప్పం మున్సిపాలిటీ లో ప్లాంటేషన్ మొక్కలు నాటే కార్యక్రమాన్ని ప్రారంభించిన కుప్పం మున్సిపల్ చైర్మన్ డా. సుధీర్ కుప్పం బాయ్స్ హై స్కూల్ ఆవరణంలో మొక్కలు నాటి కార్యక్రమాన్ని ప్రారంభించారు, ప్రతి వార్డులను ప్రతి వార్డులోనూ 20 నుండి 30 మొక్కలు నాటే కార్యక్రమాన్ని వార్డ్ కౌన్సిలర్ ఆధ్వర్యంలో మెప్మా విభాగంలో పనిచేస్తున్న ఆర్పి ల సహాయంతో ప్రతి మహిళా ఒక మొక్క నాటి వాటిని పెంచాలని సూచించారు, కార్యక్రమంలో కౌన్సిలర్లు రంగన్న నాగరాజు, రాజ్ కుమార్, హంస సోమశేఖర్, విజయ్, మునిరాజు, మరియు ఆంజనేయస్వామి గుడి చైర్మన్ కుమ రేషన్ సంఘమిత్రలు సీసీలు,మెప్మా ఎవశీ ఇతరులు పాల్గొన్నారు

## దేశ సేవలో మరణించిన వినాయకం దేవునితో సమానం

- వినాయక స్మారక స్తూపం ప్రారంభించిన జిల్లా కలెక్టర్ షన్మోహన్ సగిలి



పూతలపట్టు, జూలై 28, మనం న్యూస్ : దేశ ప్రజల కోసం 28 సంవత్సరాలకే తన ప్రాణాలర్పించి అమరుడైన వినా యకం సేవలు మరువ రానివని చిత్తూరు కలెక్టర్ షనోమో హన్ సగిలి అన్నారు. పూతలపట్టు మండలం చిన్న బండపల్లి కి చెందిన కృష్ణయ్య రాజమ్మ కుమారుడు వినాయకం 2008లో ఉత్తరా ఖండ్ 8 వ బెటాలియన్ ఎన్ డి ఆర్ ఎఫ్ చేరాడు ఆరు సంవత్సరాలు పాటు ప్రజలకు సేవలు అందించాడు. 2013 జూన్ 25వ తేదీ ఉత్తరాఖండ్ రాష్ట్రం కేద్రీనాథ్ యాత్రలో భారీ వర్షాల తో భక్తులు ప్రమాదంలో చిక్కుకున్నారు వీరిని కాపాడడా నికి వినాయకతో పాటు ఎన్‌డిఆర్ ఎఫ్ బృందం హెలికాప్టర్లో భక్తులను కాపాడడానికి వెళ్తూ వాతావరణం అనుకూలించక హెలికాప్టర్ బ్లాస్ట్ అయింది దీంతో అందులో ఉన్న ఎన్ డి ఆర్ ఎఫ్ బృందం అమరులైనారు వినాయకం మృతదేహం రెండు రోజుల తర్వాత స్వగ్రామం తీసుకుని వచ్చి ఆర్మీ లాంఛనాలతో దహన క్రియలు చేశారు. అప్పటి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వా ,దికారులు జిల్లా కలెక్టర్ జిల్లా అధికారులు ప్రతిపక్ష నేత నారా చంద్రబాబు నాయుడు పలువురు వచ్చి వీర మరణం పొందిన వినాయకంకు నివాళులర్పించారు. 11 సంవత్సరాలు తర్వాత శుక్రవారం స్వగ్రామంలో వినాయకశీ జ్ఞాపకార్థంగా 53 ఇండో బెటాలియన్ బార్డర్ ఫోర్స్ కమాండెంట్ అమిత్ బెట్టి ఆధ్వర్యంలో వినాయకశీ గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలలో అమర వీరుల స్మారక స్తూపం ఏర్పాటు చేశారు. ఈ స్థూపాన్ని జిల్లా కలెక్టర్ ప్రారంభించారు. కలెక్టర్ జిల్లా అధికారులు ఆర్మీ అధికారులు మండల అధికారులు ప్రజలు స్మారక స్థూపానికి నివాళులర్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల నుండి దేశ సేవ కోసం వెళ్లి ప్రాణాలర్పించిన వినాయకం చిన్న వయసులో పెళ్లి చేసుకునే వయసులో ఇలాంటి సంఘటన జరగడం దురదృష్టకరమన్నారు. దేశ సేవలో మరణించిన వినాయకం దేవునితో సమానమని ఆయన సేవలు జీవితాంతం మరువలేరన్నారు వినాయకం తల్లిదండ్రులతో కలెక్టర్ మాట్లాడి ఓదార్చి మీకు ఎలాంటి సహాయం కావాలన్నా ప్రభుత్వం అండగా ఉంటుందని కలెక్టర్ హామీ ఇచ్చాడు. చిన్న బండపల్లి నూలు కొండపై ఉన్న సుబ్రహ్మణ్యస్వామి ఆలయానికి రహదారి, పాఠశాల అభివృద్ధికి నిధులు మంజూరు చేయాలని కలెక్టర్ ని గ్రామస్తులు కోరారు పరిశీలించి మంజూరు చేస్తానని కలెక్టర్ ప్రజలకు తెలిపారు. జిల్లా కలెక్టర్‌తో పాటు డిప్యూటీ కమాండెంట్ ఆయుష్ దీపక్, వినాయకంతో పాటు దేశం కోసం సేవలు అందించిన కార్తిక్, సర్పంచ్ మహేశ్వరి, పారిశ్రామికవేత్త తలుపులపల్లి బాబు రెడ్డి, తహశీల్దార్ విజయ భాస్కర్, ఎంపీడీఓ గౌరీ, ఎంఈఓ కృష్ణారెడ్డి, ఆర్మీ అధికారులు జవాన్లు గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

## కుప్పం నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ కన్వీనర్‌గా పోటుగారి భాస్కర్



కుప్పం, జూలై 28, మనం న్యూస్ : కుప్పం నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ సమన్వయ కమిటీ కన్వీనర్ గా డీసీసీ ఉపాధ్యక్షులు పోటుగారి భాస్కర్ ను నియమిం చినట్లు పీసీసీ అధ్యక్షులు గిడుగు రుద్రరాజు ఒక ప్రకటనలో తెలియజేసారు. ఈ సందర్భంగా పోటుగారి భాస్కర్ విలేకరులతో మాట్లాడుతూ తనపై నమ్మకం ఉంచి నియోజకవర్గ బాధ్యతలు అప్పగించడంతో తాను మరింత ఉత్సాహంతో కాంగ్రెస్ పార్టీ పతిష్టతకు కృషి చేస్తానని, నియోజకవర్గంలోని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులను, ఎస్సి, ఎస్టీ, ఓబీసీ,మైనారిటీ,యూత్ కాంగ్రెస్, ఎన్ఎస్‌యుఐ, మహిళా కాంగ్రెస్, ప్రొఫెషనల్ కాంగ్రెస్ నాయకులను సమన్వయ పరచుకొని వారి సలహాలు, సూచనలు తీసుకొని ముందుకు పోతానని పోటుగారి భాస్కర్ తెలిపారు.కాంగ్రెస్ పార్టీ కుప్పం నియోజకవర్గ సమన్వయ కమిటీ కన్వీనర్ పోటుగారి భాస్కర్ నియామకం పట్ల కాంగ్రెస్స్ సీనియర్ నాయకులు పలని, శాంతిపురం మండల అధ్యక్షులు మురుగన్, నాయకులు గోవిందప్పా, మునస్వామి, నాగరాజు, వెంకటేష్, నారాయనప్ప, నాగరాజు ఆచారి హర్షం వ్యక్తం చేశారు.

## శ్రీసిటీ మోండలేజ్ కంపెనీ ఆధ్వర్యంలో

# ప్రపంచ కాలేయ వ్యాధి నివారణ దినోత్సవం

వరదయపాలెం, జూలై 28, మనం న్యూస్: శ్రీ సిటీ లోని ప్రముఖ చాకోలెట్ తయారీ కంపెనీ,బాల్ రక్షా భారత్, హెచ్.యెస్.యెస్ ప్రాజెక్ట్ సిబ్బంది, వరదయ్య పాలెం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని కారిపాకం ఆరోగ్య కేంద్రం సిబ్బంది సంయుక్తంగా శుక్రవారం స్థానిక సచివాలయంలో ప్రపంచ కాలేయ వ్యాధి(హెప టైటిస్)నివారణ దినోత్సవం నిర్వహించారు. కార్యక్రమం కి ముఖ్య అతిథిగా సర్పంచ్ ఆనంద్ విచ్చేసారు. ఈ సందర్భంగా మోండ లేజ్-బాల్ రక్షా భారత్ (సేవ్ ది చిల్డ్రన్) హెచ్.యెస్.యెస్ ప్రాజెక్ట్ సూపెర్వైసర్ కిరణ్ కుమారి సి. హెచ్. ఓ రేవతి లు ప్రపంచ హెప టైటిస్ దినోత్సవం చరిత్ర, థీమ్ గురించి వివరించారు. లక్షణాలు, టీకా, చికిత్సపై ప్రజలకు అవగాహన కల్పించారు. వారి సందేహాలను నివృత్తి చేశారు. ఆల్కహాల్ వినియోగం, కలుషితమైన నీరు, ఆహారం నుండి దూరంగా ఉండాలని సూచించారు. మంచి పౌష్టికాహారం ఇంటిలో తయారు చేసిన ఆహారాన్ని తీసుకోవాలని, యోగా, వ్యాయామం వంటి కొన్ని రకాల సంక్షేమ కార్యకలాపాలు చేయాలనీ, రక్త మార్పిడి, సిరంజిల వాడకంపై పై అప్రమత్తంగా ఉండాలని అవగాహన కలిగించారు. కార్యక్రమంలో మొత్తం 22 మంది సభ్యులు పాల్గొన్నారు. సర్పంచ్ మాట్లాడుతూ మోండలేజ్-బాల్ రక్షా భారత్ (సేవ్ ది చిల్డ్రన్) హెచ్.యెస్.యెస్ ప్రాజెక్ట్ సిబ్బంది సహకారంతో ఆరోగ్య సేవలు ఎక్కువ మంది వినియోగించుకోవాలని కోరారు. సచివాలయం సెక్రటరీ శేఖర్, మహిళా పోలీస్, జన్ ఆరోగ్య సమితి కమిటీ సభ్యులు, ఆరోగ్య కేంద్రం సిబ్బంది పాల్గొన్నారు.



## శ్రీసిటీ డైకీ పరిశ్రమ వితరణతో రామచంద్రాపురం ప్రభుత్వ పాఠశాలలో తరగతి గది నిర్మాణం

- 20.50 లక్షల వ్యయంతో తరగతి గది, మరుగుదొడ్లు, స్టూడెంట్ డెస్కులు ఏర్పాటు



శ్రీసిటీ, జూలై 28, మనం న్యూస్: శ్రీసిటీలోని డైకీ అల్యూమి ని యం ఇండియా లిమిటెడ్ పరిశ్రమ వితరణతో సత్యవేడు మండలం రామచంద్రపురం మండల పరిషత్ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో నూతన తరగతి గది నిర్మించారు. ఆ సంస్థ కార్పొరేట్ సామాజిక బాధ్యతలో భాగంగా 20.50 లక్షల రూపాయల వ్యయంతో తరగతి గది, మరుగుదొడ్లు నిర్మాణంతో పాటు తరగతి గదిలో స్టూడెంట్ డెస్కులు, బెంచీలు ఏర్పాటు చేశారు. ఈ పాఠశాలలో తరగతి గది, ఇతర వసతుల కొరత వుండడంతో, శ్రీసిటీ ఫౌండేష న్ చొరవతో డైకీ పరిశ్రమ యాజమాన్యం ఈ వితరణకు ముందు కొచ్చింది.పాఠశాల ప్రాంగణంలో శుక్రవారం నిర్వహించిన ప్రత్యేక కార్యక్రమంలో డైకీ మేనేజింగ్ డైరెక్టర్ ఫుజివారా తొషియుకి లాంఛనంగా నూతన తరగతి గదిని పాఠశాల ప్రధానో పాధ్యాయులకు అందజేశారు. ఇది తమ కంపెనీ చేపట్టి న మొట్టమొదటి సీఎస్ఆర్ కార్యక్రమంగా పేర్కొన్న ఆయన, శ్రీసిటీ ఫౌండేషన్ తో కలసి పరిసర ప్రభుత్వ పాఠశాలలలో విద్యా వసతులు పెంచేందుకు ఈ తరహా మరిన్ని కార్యక్రమాలు చేపడతామని చెప్పారు. శ్రీసిటీ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ రవీంద్ర సన్నారెడ్డి తన ప్రకటనలో డైకీ పరిశ్రమ సీఎస్ఆర్ చర్యలను అభినందించారు. శ్రీసిటీ ప్రత్యేక చొరవకు పరిశ్రమల చురుకైన భాగస్వామ్యం తోడై ఈ ప్రాంతంలోని ప్రభుత్వ విద్యా సంస్థల మౌళిక సదుపాయాలు చాలా వరకు మెరుగుపడ్డాయన్నారు. తద్వారా శ్రీసిటీ పరిధిలోని ప్రభుత్వ పాఠశాలలలో విద్యా ప్రమాణాలు, విద్యార్థుల ఉతీర్ణత శాతం మెరుగుపడడంతో పాటు క్రీడా పోటీల్లోనూ విద్యార్థులు రాణిస్తున్నందుకు సంతోషంగా ఉందన్నారు.డైకీ పరిశ్రమ యాజమాన్యానికి పాఠశాల ప్రధానోపా ధ్యాయుడు కృతజ్ఞతలు చెబుతూ, ఈ ప్రాంతంలోని ప్రభుత్వ పాఠశాలల మౌళిక వసతుల అభివృద్ధికి ఎంతో చొరవ చూపుతు న్న శ్రీసిటీ ఫౌండేషన్ పనితీరును ప్రశంసించారు. కాగా, గ్రామం లో అంగన్వాడీ భవనం దుస్థితిలో వున్న కారణంగా, నూతన భవనాన్ని తరగతి గది మరియు అంగన్వాడీ కేంద్రం రెండింటికీ వినియోగించుకోనున్నారు. గ్రామ సర్పంచ్ పార్వతి సన్యాసయ్య, శ్రీసిటీ వైస్ ప్రెసిడెంట్ (కస్టమర్ రిలేషన్స్) సి.రమేష్ కుమార్, సెక్యూరిటీ హెడ్ వై.రమేష్, శ్రీసిటీ ఫౌండేషన్ మేనేజర్ సురేంద్ర కుమార్, డైకీ డిప్యూటీ డివిజనల్ మేనేజర్ గౌరవ్ భల్లా, హెచ్ ఆర్ మేనేజర్ రఫీ, గ్రామస్థులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## చిత్తూరు జిల్లా పరిషత్‌లో ఏం జరుగుతుంది ?

- కీలక దస్త్రం మాయం
- భాధ్యుడైన సీనియర్ అసిస్టెంట్‌పై సస్పెన్స్ వేటు



చిత్తూరు జిల్లా ప్రతినిధి, జూలై 28, మనం న్యూస్: గంగాధర నెల్లూరు పంచాయతీ ఎగవఉరు గ్రామానికి చెందిన బి.వి. మధుసూ ధన్ జెడ్.పి.లో సీనియర్ అసిస్టెంట్‌గా విధులు నిర్వహిస్తు న్నాడు.ఆయన నియంత్రణలో ఉం డే కీలక ఫైలు ఒకటి ఈ సంత్సరం జనవరి నెలలో మాయమయింది అని సమాచారం. ఈ ఫైలు చాలా ముఖ్యమైనదని ,పంచాయతీ నుంచి సచివాలయం వ్యవస్థ గా మార్చినపుడు చిత్తూరు ఉమ్మడి జిల్లా లో ఎక్కడెక్కడ సచివాలయం ఉన్నదో ఇందులో పొందుపరచిన ఫైలు అది. ఈ యొక్క ఫైలు అవసరమై పరిశీలించగా ఫైలు లేవని తెలుసుకొని సంబంధిత సీనియర్ అసిస్టెంట్ ను జెడ్.పి.లోని ఉన్నతాధికారులు ఫైలు విషయమై ప్రశ్నించగా తనకు తెలియదని బుకాయించడంతో పాటు ఉన్నతాధికారులకు నిర్లక్ష్యంగా సమాధానం చెప్పడంతో జెడ్.పి.ఛైర్మెన్ గోవిందప్ప శ్రీనివాసులు ఆదేశాలమేరకు ఓ అధికారి మధుసూధన్ ను విడులనుండి సస్పెండ్ చేశారు. అంతటితో ఆయన ఆగక సస్పెండ్ చేసిన అధికారి,మరియు పరజ ప్రతినిదులపైన,ఇటు తాను పనిచేసే పలువురు ఉద్యోగుల చెంత, అటు తాను ఉండే గ్రామం లో కొంతమంది స్నేహితు లు,ఒకరిద్దరు ప్రభుత్వ పాటశాలలో పనిచేసే ఉపాద్యాయులు దగ్గర,జిల్లాపరిషత్ లో జరిగే పనులగురుంచి, ముఖ్యమైన వాటి గురుంచి చెపుతూ తీవ్రమైన విమర్శలు,ఆరోపణలు చేసేవాడని సమాచారం.చేసేది ఏమి లేక ఫైలు ఎక్కడుందో తెలియకనే జెడ్.పి.ఉన్నతాధికారులు ఎంక్వయిరీ వేశారు. ఇంతలో నాలుగు నెలలుగా సస్పెండ్ అయి ఇంటికేపరిమితమైనమధుసూధన్. ఈ విష యమై శుక్రవారం పాత్రికేయులు జెడ్.పి. ఛైర్మెన్ జి..శ్రీనివాసులునీ అడుగగా గత వారంలో జెడ్.పి.సి. ఈ. ఓ పి.ప్రభాకర్ రెడ్డి దగ్గరికి వెళ్ళి తాను పొరపాట్లు చేశానని, ఎంక్వయిరీకి సహకరిస్తానని, నన్ను మన్నించండి అని రాత పూర్వకంగా రాసి అర్జి ఇవ్వడంతో మాన వతా దృక్పథంతో సస్పెన్షన్ ను ఎత్తి వేస్తూ అన్నమయ్య జిల్లా వాల్మికిపురం మండల ప్రజా పరిషత్‌లో పోస్టింగ్ ఇచ్చినట్లు తెలుపుతూ ఫైలు విషయం తెలిసే వరకూ మధుసూధన్ పై ఎంక్వయిరీ విధిస్తూ ఉత్తర్వులు జారీ చేశామని తెలిపారు.

# మణిపూర్ ప్రభుత్వాన్ని భర్తరఫ్ చేయాలి

- వీసీకే పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శివప్రసాద్ డిమాండ్



మదనపల్లి ప్రతినిధి, జూలై 28, మనం న్యూస్: మణిపూర్ లో జరుగుగుతున్న దారుణాలకు అక్కడి ప్రభుత్వమే కారణమని, కావున వెంటనే కేంద్ర ప్రభుత్వం ముఖం చేసుకుని అక్కడి ప్రభుత్వాన్ని భర్తరఫ్ చేయాలని విడుదలై చిరుతైగల్ కట్చి (వీసీకే పార్టీ) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పీటీయం శివప్రసాద్ డిమాండ్ చేశారు. మణిపూర్ రాష్ట్రంలో మహిళల నగ్న ఊరేగింపుపై నిరసన వ్యక్తం చేస్తూ శుక్రవారం స్థానిక సబ్ కలెక్టర్ కార్యాలయం ఎదుట వీసీకే పార్టీ, భారతీయ అంబేడ్కర్ సేన (బాస్) సంయుక్తంగా ఆందోళన చేపట్టాయి. ఈసందర్భంగా శివప్రసాద్ మాటాడుతూ మణిపూర్ కొండల్లో నిక్షిప్తమై వున్న విలువైన లోహాలు, ఖనిజాలు కార్పొరేట్ కంపెనీలకు అప్పగించేందుకే మణిపూర్ లో మంటలు రాజేశారని ఆరోపించారు. ఆర్టికల్ 371- (మణిపూర్ ట్రైబల్ యాక్ట్) ప్రకారం మణిపూర్ కొండల్లో గిరిజనేతరులు భూములు పొందడానికి వీల్లేదని, దీనివల్ల కార్పొరేట్ సంస్థలు అక్కడ మైనింగ్ చేయలేకపోతున్నాయని చెప్పారు. నాన్ ట్రైబల్స్ గా వున్న మైతేయి వర్గీయులను, ఎస్టీ జాబితాలో చేర్చడం ద్వారా మణిపూర్ కొండల్లో మైనింగ్ కు తలుపులు తెరవాలని అక్కడి ప్రభుత్వం కుట్ర చేసిందని, దీనికి వ్యతిరేకంగా కుకీ తెగల ప్రజలు ఆందోళన చేపట్టడంతో ప్రభుత్వం, కార్పొరేట్ కంపెనీలు సంఘ్ పరివార్ మూకలకు కుకీల ఆందోళనలు అణచివేసే పని అప్పగించాయని తెలిపారు. విద్వేషాలు రెచ్చగొట్టడంలో, విధ్వంసాలు సృష్టించడంలో ఆరితేరిన ఆరెస్సెస్ మూకలు అన్నదమ్ముల్లాగా వుండే మైతేయి - కుకీ తెగల మధ్య విద్వేషాలు రెచ్చగొట్టి ఈ నరమేదాన్ని కొనసాగిస్తున్నాయని ఆరోపించారు. మూడు నెలలుగా సాగుతున్న నరమేధంలో ఇప్పటివరకు 240 మంది ప్రాణాలు కోల్పోగా, 400 మందికి పైగా తీవ్ర గాయాల పాలయ్యారన్నారు. 270 గిరిజన గ్రామాలను బలవంతంగా ఖాళీ చేయించారని, 60 వేల మంది శరణార్థులుగా మారారన్నారు. రాష్ట్రంలో నిత్యం మహిళల నగ్న ఊరేగింపులు, అత్యాచారాలు, హత్యలు, గృహ దహనాలు నిత్యకృత్యమైపోయాయని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. భారతీయ మహిళల సంస్కారానికి ప్రపంచ దేశాలన్నీ చేతులెత్తి మొక్కుతు ంటే అలాంటి స్త్రీలను నడివీధుల్లో నగ్నంగా నడిపించి, పశువుల్లా మీదపడి అత్యాచారాలు చేసి, నరకయాతన చూపించి, చంపేసిన ముష్క రులను ప్రభుత్వాలు ఏంచేశాయని ప్రశ్నించారు. నవీన భారతదేశం అంటే నగ్న ఊరేగింపేనా అంటూ కేంద్ర ప్రభుత్వంపై నిప్పులు చెరిగారు. మణిపూర్ దారుణాలపై మోడీ ప్రభుత్వం వెంటనే స్పందించి, మణిపూర్ ప్రభుత్వాన్ని భర్తరఫ్ చేయాలని, ఆ రాష్ట్ర డీజీపిని సస్పెండ్ చేసి అతనిపై కేసులు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. మణిపూర్ లో దారు ణాలకు పాల్పడిన వారిని కఠినంగా శిక్షించాలని, మణిపూర్ లో శాంతియుత వాతావరణం నెలకొల్పుటకు తగు చర్యలు తీసుకోవాలని కోరారు. తెలంగాణలో దిశ అనే మహిళపై దారుణం జరిగితే అసెంబ్లీ వేదికగా తీవ్రంగా స్పందించి ఖండించి ఆమె పేరుతో దిశా చట్టాన్ని తెచ్చిన ముఖ్యమంత్రి జగన్మోహనరెడ్డి, మణిపూర్ మహిళలపై జరుగుతు న్న దారుణాలపై ఇప్పటికైనా స్పందించాలని డిమాండ్ చేశారు. టీడీపీ అధినేత చంద్రబాబు, జనసేన అధినేత పవన్ కళ్యాణ్ లు కూడా ఇప్పటి వరకు మణిపూర్ దారుణాలపై స్పందించకపోవడం శోచనీయమ న్నారు. మణిపూర్ లో శాంతియుత వాతావరణం పునరుద్దరణకు వైకాపా, టీడీపీ, జనసేన పార్టీలు తక్షణమే స్పందించి కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకురావాలన్నారు.ప్రపంచంలో ఏమూల అమానుషం జరిగినా పెద్దఎత్తున నిరసన ర్యాలీలు, శాంతి ర్యాలీలు తీసే ప్రభుత్వ, ప్రైవేట్ విద్యా సంస్థలు మణిపూర్ నరమేధంపై ర్యాలీలు తీయకపోవడంలో అంతర్యమేమిటని ప్రశ్నించారు. ప్రపంచ వ్యాప్తంగా నిరసన వ్యక్తం చేస్తున్న మణిపూర్ దారుణాలపై మౌనంగా ఉండడం ఎంతమాత్రం తగదని ప్రభుత్వ, ప్రైవేట్ విద్యా సంస్థలకు హితవు పలికారు. మణిపూర్ హింస ప్రభుత్వ ప్రేరేపిత హింస అని, దీనిపై ప్రతీ ఒక్కరూ నిరసన వ్యక్తం చేయాలని అయన విజ్ఞప్తి చేశారు. ఈకార్యక్రమంలో వీసీకే పార్టీ రాష్ట్ర ప్రచార కార్యదర్శి ముత్యాల మోహన్, బాస్ కేంద్ర కమిటీ ప్రతినిధులు పోతబోలు రెడ్డెప్ప, బురుజు లక్ష్మీనారాయణ లతోపాటు వీసీకే, బాస్ నాయకులు గిన్నెల మనోహర్ రెడ్డి, రాయల్ సూర్య, సాన్నికంటి రెడ్డెప్ప, మంచూరి మారెప్ప, ఉత్తన్న, జి.వి. రమణ, సాంబ, శశికుమార్, క్రాంతి, తెట్టు శ్రీనివాసులు, జనార్ధన్, రవిశంకర్, నర్సీ, గంగాధర్, చంద్ర, మంజు, రెడ్డిప్రసాద్, కిరణ్ తదితరులు పాల్గొన్నారు. సబ్ కలెక్టర్ కార్యాలయం ఎదుట నిరసన అనంతరం ర్యాలీగా వెళ్లి, సబ్ కలెక్టర్ కార్యాలయం ఏవోకు వినతిపత్రం అందజేశారు. నిరసనాందోళన సందర్భంగా వీసీకే, బాస్ కార్యకర్తలు మోడీకి, బీజేపీ వ్యతిరేకంగా పెద్దఎత్తున నినాదాలు చేశారు.

## ఎంబిబిఎస్ విద్యార్థులకు రాష్ట్రస్థాయి ఫిజియాలజి హయగ్రీవ - 2023







తిరుపతి, జూలై 28, మనం న్యూస్: శ్రీ వేంకటేశ్వర వైద్య విజ్ఞాన సంస్థ (స్విమ్స్) యూనివర్సిటీ, శ్రీ పద్మావతి మహిళా వైద్య కళాశాల ఫిజియాలజి విభాగం వారిచే ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని యం.బి.బి.ఎస్. విద్యార్థులకు రాష్ట్ర స్థాయి ఫిజియాలజి హయగ్రీవ- 2023 క్విజ్ పోటీలను శుక్రవారం శ్రీ పద్మావతి మహిళా వైద్య కళాశాల నందు నిర్వ హించారు. ఈ కార్యక్రమంన్ని రిజిస్ట్రార్ డాక్టర్. అపర్ణ బిట్లా, ప్రిన్సిపాల్ డాక్టర్. శరన్ బి సింగ్, వైస్ ప్రిన్సిపల్స్ డాక్టర్. ముక్తేశ్వరయ్య, డాక్టర్. నాగరాజు, డాక్టర్. ఉమామహేశ్వర రావు క్విజ్ పోటీలను జ్యోతిని వెలిగించి ప్రారంభించారు. ఈ సందర్భంగా డాక్టర్. శరన్ బి సింగ్ మాట్లాడుతూ, గత నాలుగు సంవత్సరాలుగా స్విమ్స్ శ్రీ పద్మావతి మహిళా వైద్య కళాశాల డిపార్ట్మెంట్ ఆఫ్ ఫిజియాలజి ఆధ్వర్యంలో హయగ్రీవ క్విజ్ కాంపిటీషన్ ను నిర్వహిస్తున్నారని, దీని యొక్క ప్రధాన ధ్యేయం రాష్ట్రంలోని వైద్య విద్యార్థులలో వైద్య శాస్త్రంపై మక్కువను, వారిలోని ప్రతిభను వెలికి తీయడమే ప్రధాన ధ్యేయంగా ఇటువంటి కార్యక్రమాలను నిర్వహించడం జరుగుతోందని విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొనడం ద్వారా వైద్య విద్యలో తమ పరిజ్ఞానాన్ని మరింత మెరుగుపరచుకొని రోగులకు ఉన్నతమైన / నాణ్యమైన వైద్యసేవలను అందించాలని సూచించారు. అంతేకాక వైద్య విద్యార్థులు కేవలం తమ నైపుణ్యాలను మెరుగుపరచుకోవడమే కాక పేషంట్ల పట్ల వ్యవహార తీరును వారితో సత్సంబంధాలను వంటివి చాలా కీలకమని రోగుల పట్ల క్రమశిక్షణతో వివిధ దశలను అధిగమించాలని, విద్యార్థులు తమ కొనసాగించడం విషయ పరిజ్ఞానాన్ని అప్డేట్ చేసుకోవడంతో ముందుడాలని, తద్వారా తాము సాధించుకోవాలనుకున్న లక్ష్యాలను సులభంగా సాధించుకోవచ్చన్నారు. ఈ సందర్భంగా హయగ్రీ క్విజ్ కార్యక్రమానికి వివిధ వైద్య సంస్థలనుండి విద్యార్థులు పాల్గొన్నారు. ఈ క్విజ్ పోటీలకు ఆంధ్రప్రదేశ్ లోని 6 మెడికల్ కాలేజీల నుంచి విద్యార్థులు పాల్గొన్న వారందరికీ ప్రత్యేక అభినందనలను తెలియచేశారు.ఈ క్విజ్ కాంపిటీషన్లో పోలుగోన్న కాలేజీలు 1) తిరుపతి స్విమ్స్ శ్రీ పద్మావతి మహిళా వైద్య కళాశాల2) ఎస్. వి మెడికల్ కళాశాల తిరుపతి3)గవర్నమెంట్ మెడికల్ కాలేజీ నెల్లూరు 4) గుంటూరు మెడికల్ కాలేజీ5)నారాయణ మెడికల్ కాలేజీ నెల్లూరు :6) పి.ఈ.ఎస్ మెడికల్ కాలేజీ కుప్పం మొత్తం వివిధ కళాశాలల నుంచి యం.బి.బి.ఎస్. విద్యనభ్యసిస్తున్న 42మంది విద్యార్థులు, 14 టీం లుగా ఏర్పడి, ఈ క్విజ్ పోటీలో పాల్గొన్నారు.డావశరణ్ బి సింగ్, ఫిజియాలజి విభాగం అధిపతి, ఈ కార్యక్రమానికి ఆర్గనైజింగ్ ఛైర్మెన్ గా వ్యవహరించారు. ఈ రాష్ట్రస్థాయి క్విజ్ పోటీలలో మొదటి స్థానంను కుప్పం పి.ఈ.ఎస్ మెడికల్ కళాశాలకు చెందిన విద్యార్థులు ధార్మిక, శ్రేష్ఠమహేంద్ర రెడ్డి, సాయి, జాహ్నవి, రెండవ స్థానంను స్విమ్స్ శ్రీ పద్మావతి మహిళా వైద్యకళాశాలకు చెందిన విద్యార్థులు భావన పండెయ్, ఫాగున్ బెల్, హారిక, తృతీయ బహుమతిని స్విమ్స్ శ్రీ పద్మావతి మహిళా వైద్య కళాశాలకు చెందిన విద్యార్థులు అనూష, తనీషా నేత్ర,రీట్ ఆరోరా గెలుపొందారు. ఈ కార్యక్రమంలో పద్మావతి ఫిజియాలజీ వైద్యులు, అధ్యాపకులు, వివిధ వైద్య కళాశాలలకు చెందిన ఫిజియాలజీ వైద్యులు, అధ్యాపకులు, విద్యార్థినీ విద్యార్థులు అందరూ పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.






## పిఇఎస్ ఆసుపత్రి నూతన మెడికల్ సూపరింటెండెంట్ బాధ్యతల స్వీకరణ



కుప్పం జూలై 28 మనం న్యూస్ :కుప్పం పి ఇ ఎస్ ఆసుపత్రి నూతన మెడికల్ సూపరింటెండెంట్‌గా బెంగళూరుకు చెందిన డావ సుబ్రమణ్య ఎన్‌కె ఎంబిబి ఎస్, ఎం.డి, ఎంబిఏ భాధ్యతలు స్వీకరి ంచినట్లు ఆసుపత్రి యాజ మాన్యం తెలియజేసింది .వీరు ఆసుపత్రినందుఅందుబాటులో ఉంటూప్రతి రోజు ప్రజలకు సేవలుఅందించనున్నట్లు ఆసుపత్రి యాజమా న్యం తెలియజేసింది.

## మానవ అక్రమ రవాణా నియంత్రించడం అందరి భాధ్యత




శ్రీకాళహస్తి రూరల్, జూలై 28, మనం న్యూస్ : మానవ అక్రమ రవాణా నియంత్రించడం అందరి భాధ్యతని ముచ్చువోలు పంచాయతీ కార్యదర్శి వినోద్ కుమార్ అన్నారు.ప్రపంచ బాలల అక్రమ రవాణా వ్యతిరేక వారోత్సవాల సందర్భంగా ముచ్చువోలు సచివాలయం శుక్రవారం సచివాలయ సిబ్బందికి, ఆరోగ్య కార్యక ర్తలకు, వాలంటీర్లకు ప్రగతి సంస్థ అవగాహనా కార్యక్రమం నిర్వహిం చారు. ఈ సందర్బంగా పంచాయతీ కార్యదర్శి వినోద్ కుమార్ మాట్లాడుతూ బాలల అక్రమ రవాణా అనేది తప్పిపోయిన పిల్లలు, బాల కార్మికులు, అపహరణ, వాణిజ్యపరమైన లైంగిక దోపిడీ,పిల్లలపై ఇతర నేరాల వంటి సమస్యలతో ముడిపడి ఉన్న అంశంఅన్నారు. ప్రగతి మండల కోఆర్డినేటర్ ప్రభాకర్ మాట్లాడుతూ మానవ అక్రమర వాణా గురించి గ్రామాలలో ప్రతి ఒక్కరికి అవగాహన కల్పించవలననే ఉద్దేశ్యంతో చైల్ రైట్స్ అండ్ యు (క్రై) డెవలప్మెంట్ సపోర్ట్ జనరల్ మేనేజర్ పీటర్ సునీల్ బాబు సహకారంతో ప్రగతి సంస్థ వారు పాఠ శాలలు, గ్రామాలలో అవగాహనా కార్యక్రమాలు నిర్వహించడం జరుగు తోందన్నారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి సాయి విజయ్, సచివాలయ సిబ్బంది,రామచంద్రయ్య, అంగన్వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## నిరుపేద విద్యార్థిని చదువుకు ఎమ్మెల్యే ఆర్థిక సాయం



రేణిగుంట, జూలై 28, మనం న్యూస్ : శ్రీకాళహస్తి నియోజకవర్గం రేణిగుంట మండలం,అల్లికేసం గ్రామంలో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా ప్రతి గడపకు వెళ్తున్న ఎమ్మెల్యే కి ఒక నిరుపేద కుటుంబం సాయం కోరింది. తమ బిడ్డ కౌసల్య ఇంటర్మీడియట్ పూర్తి చేసి నర్సింగ్ కోర్స్ చేరుటకు తమ ఆర్థిక పరిస్థితి అంతంతమాత్రంగానే ఉండడంతో ఫీజు కట్టలేని పరిస్థితిలో ఉన్నామని సహాయం చేయాలని ఎమ్మెల్యే ని కోరారు.వారి సమస్యను విన్న ఎమ్మెల్యే వెంటనే స్పందించి ఆ అమ్మాయి నర్సింగ్ కాలేజ్ చేరడానికి కట్టాల్సిన ఫీజు రూ 15,000లను అందజేసి అలాగే ఇంకా ఉన్నత చదువులకు ఏ సహాయం కావాలన్నా తానుంటానని హామీ ఇచ్చి వారి కుటుంబంలో వెలుగులు నింపారు. అలాగే తన అన్న బాలాజీ కాలేజీ ఫీజు కూడా తానే చూసుకుంటానని బాగా చదివి మీ కుటుంబాన్ని బాగా చూసుకొని మంచి ఉద్యోగం చేస్తూ సంతోషంగా ఉండాలని ఎమ్మెల్యే తెలిపారు.కార్యక్రమంలో ఎంపీపీ హరిప్రసాద్ రెడ్డి,జడ్పిటిసి సంధ్యారాణి,సర్పంచ్ సుధ, శివ రెడ్డి,ఎంపిటిసి శశి కిరణ్, ప్రకేష రెడ్డి, వేంకట ముని, శివ శంకర్, చంద్ర రెడ్డి, మధు రెడ్డి, సురేష్, ఏతెంద్ర, కుమార్,మునయ్య, బాల చంద్ర పాల్గొన్నారు.

## పాలయకిరి కార్పొరేషన్ చైర్మన్‌కు ఘనంగా సన్మానం



బంగారుపాలెం, జూలై 28, మనం న్యూస్: రాష్ట్ర పాల ఏకిరి కార్పొరేషన్ చైర్మన్ మాజీ జడ్పీ చైర్మన్ రాయదుర్గం నియోజకవర్గం పరిశీలకుడు ఎం వి కుమార్ రాజాకు శుక్రవారం ఆయన స్వగృహం నందు అనంతపురం జిల్లా పెనుగొండ పాల ఏకిరి కులస్తులు ఎం బి కుమార్ రాజాకు గజమాలవేసి సాలవులతో ఘనముగా సత్కరించారు. ఈ సందర్భంగా ఎంవీ కుమార్ రాజా మాట్లాడుతూ రాష్ట్రంలో పాలయగిరి కులస్తుల కాక బీసీలను కలుపుకొని పోయి అన్ని విధాల బీసీలకు వచ్చే సబ్సిడీలు ప్రతి బీసీ కులస్తులకు అందేలాగా చూస్తామని అన్నారు. అలాగే నన్ను నమ్మి నాకు ఈ పదవి ఇచ్చిన రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డికి జిల్లా పెద్దాయన పుంగనూరు శాసనసభ్యులు మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డికి తన కుమారుడు ఎంపీ పార్లమెంటు సభ్యులు నిధులను నా తోటి వైయస్సార్ పార్టీ కుటుంబ సభ్యులకు మరొక్కసారి కృతజ్ఞతలు తెలుపుతున్నాను. ఈ కార్యక్రమంలో బీసీ కులస్తులు పాల ఏకిరి నాయకులు పాల్గొన్నారు

## కర్ణాటక మద్యం పట్టివేత ఒకరి అరెస్ట్



కుప్పం, జూలై 28, మనం న్యూస్: కుప్పం మండలం సంబం. దించి నిన్న కుప్పం ఎస్ ఈ బి ఇన్స్పెక్టర్ రాబడిన సమాచారం మేరకు ఉబ్బుకుంట గ్రామానికి చెందిన చిన్నతంబీ నిఎస్ ఈ బి వారు పట్టుకొని కర్ణాటక మద్యంను 2588 ప్యాకెట్లు స్వాధీనం చేసుకొని సుమారు లక్ష రూపాయల అక్రమ కర్ణాటక మద్యం స్వాధీనం చేసుకున్నారని అసిస్టెంట్ సూపర్డెంట్ ఆయిషా బేగం తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎన్ఫోర్స్మెంట్ ఇన్స్పెక్టర్ కిషోర్ కుమార్, ఎస్ ఈ బి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## స్మార్ట్ స్ట్రీట్ పనులు జాగ్రత్తగా చేపట్టండి

- కమిషనర్ హరిత



తిరుపతి కార్పొరేషన్, జూలై 28, మనం న్యూస్: తిరుపతి నగరంలో శ్రీనివాస సేతు క్రింది భాగాల్లో ఏర్పాటు చేస్తున్న స్మార్ట్ స్ట్రీట్ పనులను జాగ్రత్తగా చేపట్టాలని తిరుపతి స్మార్ట్ సిటీ ఎం.డి, తిరుపతి నగరపాలక సంస్థ కమిషనర్ హరిత అధికారులకు సూచించారు. తిరుపతిలో గత కొన్ని రోజుల నుండి జరుగుతున్న శ్రీనివాస సేతు క్రింది ప్రదేశాల్లో ఎంపిక చేయబడిన ప్రదేశాల్లో ఏర్పాటు చేస్తున్న స్మార్ట్ స్ట్రీట్ పనులను శుక్రవారం కమిషనర్ హరిత పరిశీలించారు. గ్రీనరీ పెంపుకు అధిక ప్రాధాన్యత ఇవ్వాలని, ఆకర్షణీయమైన విద్యుత్ వెలుగలను ఏర్పాటు చేయించాలని, ప్రజలు ఉదయం, సాయంత్రాలు సేద తీరెందుకు అనువైన బెంచీలను ఏర్పాటు చేయాలన్నారు. పుట్ పాత్ పనులు వేగవంతం చేయాలని, ఆన్ స్ట్రీట్ పార్కింగులకు అనువైన ప్రదేశాలను పెంచాలని, త్వరిత గతిన పనులను పూర్తి చేయాలని తిరుపతి నగర పాలక సంస్థ కమీషనర్, తిరుపతి స్మార్ట్ సిటీ ప్రాజెక్ట్ యమ్.డి హరిత ఆదేశాలను జారీ చేశారు. లీలామహల్ సర్కిల్ నుండి శ్రీనివాసం వరకు అదేవిధంగా మ్యాగో మార్కెట్ నుండి రామానుజ సర్కిల్ వరకు జాగురుతున్న స్మార్ట్ స్ట్రీట్ పనులను కమీషనర్ పరిశీలించారు. కమిషనర్ వెంట మునిసిపల్ ఇంజనీర్ చంద్రశేఖర్, ఆఫ్కాన్ సంస్థ ప్రతినిధి రంగస్వామి, ఏయికామ్ ప్రతినిధి భాలాజీ పాల్గొన్నారు.

## టీటీడీ ట్రస్టులకు రూ.30 లక్షలు విరాళం



తిరుమల, జూలై 28, మనం న్యూస్: టీటీడీలోని పలు ట్రస్టులకు శుక్రవారం రూ.30 లక్షలు విరాళంగా అందింది. దాతలు ఈ మేరకు విరాళం చెక్కులను తిరుమలలోని కార్యాలయంలో టీటీడీ ఛైర్మన్ వైవి. సుబ్బారెడ్డికి అందజేశారు. బెంగళూరుకు చెందిన దాతలు మంజునాథ రెడ్డి, కృష్ణారెడ్డి కలిసి ఎస్.వి అన్న ప్రసాదం ట్రస్టుకు రూ.20 లక్షలు, బాలాజి ఆరోగ్యవరప్రసాదిని స్కీమ్ కు ఆనందకుమార్ అనే భక్తుడు రూ.10 లక్షలు అందజేశారు.

## ప్రపంచ ప్రకృతి పరిరక్షణ దినోత్సవం



బంగారుపాళ్యం, జూలై 28, మనం న్యూస్: చిత్తూరు జిల్లా, బంగారుపాళ్యం మండలం,కాటప్ప గారి పల్లి సచివాలయ పరిధిలో ఎగువ, దిగువ ఎద్దులవారిపల్లి కాటప్పగారిపల్లి గ్రామాల్లో ప్రపంచ ప్రకృతి పరిరక్షణ దినోత్సవ సందర్భంగా, శుక్రవారం గ్రామ సచివాలయ ఆవరణలో, మరియు గ్రామాల్లో 400 చెట్ల మొక్కలను నాటడం జరిగింది. ఈ కార్యక్రమం సర్పంచ్ అనసూయమ్మ ఆధ్వ ర్యంలో నిర్వహించారు. సర్పంచ్ అనసూయమ్మ మాట్లాడుతూ ప్రకృతి కి ఎంతో ఆహ్లాదకరమైన చెట్లను పెంపొందించడం, ప్రకృతిని పర్యావరణాన్ని రక్షించడంలో ప్రతి ఒక్కరూ పాల్గొని పర్యావరణాన్ని రక్షించాలని ఆమె పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ సెక్రటరీలు కుమార్, అనితలు పాల్గొన్నారు. పంచాయతీలోని సంఘ మిత్రలు భవిత,మునెమ్మ మాట్లాడుతూ మా పంచాయతీలోని గ్రామా లను సౌందర్యవంతంగా తీర్చిదిద్దడమే మా కర్తవ్యం అని, ప్రకృతి వలన మంచి గాలి, వాతావరణం అనుకూలంగా ఉంటుందని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సచివాలయ కన్వీనర్లు పాల్యం కరుణా కర్, రెడ్డమ్మ, పంచాయతీ కన్వీనర్ ఆర్.వెంకటేష్,కె.చంద్ర, సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు, వైఎస్ఆర్సిపి కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఎన్నికల కమిషన్ సూచనలు

# పాటించి ఓటరు జాబితా తయారుచేయాలి

- ప్రధాన ఎన్నికల అధికారి

తిరుపతి టౌన్, జూలై 28, మనం న్యూస్: ఎన్నికల కమిషన్ ఎప్పటకప్పుడు జారీ చేసే సూచనలు పరిగణలోకి తీసుకొని ప్రత్యేక ఓటర్ల జాబితా సవరణ 2024 మేరకు ఓటర్ల జాబితా తయారు కావాలని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి ముఖేష్ కుమార్ మీనా అన్నారు. శుక్రవారం సాయంత్రం అమరావతి నుండి ప్రత్యేక ఓటర్ల జాబితా సవరణ -2024 ప్రతి ఇంటికి వెళ్లి బిఎల్ఓలు సర్వే చేస్తున్న నేపథ్యంలో ఎన్నికల ప్రధాన అధికారి అన్ని జిల్లాల కలెక్టర్లు, ఈ ఆర్ ఓ లతో సమీక్ష నిర్వహించగా కలెక్టరేట్ నుండి జిల్లా కలెక్టర్ కె. వెంకట రమణా రెడ్డి, అడిషనల్ ఎస్పి వెంకటరావు, ఈఆర్ఓలు పాల్గొన్నారు. సిఇఓ మాట్లాడుతూ జనాభా ఆధారంగా ఓటర్ల జాబితా వుండాలని ఎన్నికల కమిషన్ సూచించిన రేషియో పాటించాలని అన్నారు. ఓటర్ల జాబితాలో ఫోటోలు క్లియర్ గా వుండాలని అన్నారు. ఎన్నికల కమిషన్ సూచించిన విధంగా బిఎల్ఓల, ఎన్నికల విధులు అధికారుల, సిబ్బంది




నియామకం జరగాలని అన్నారు. జేసిలు ఆర్ఓగా నియామకం ప్రతిపాదనలు పంపాలని అన్నారు. ప్రతి వారం రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం ఏర్పాటు చేసి బిఎల్ఓల ఇంటింటి పర్యటనలో అందిన క్లైములు వివరాలు తెలియజేయాలి అన్నారు. బిఎల్ఓలు యాప్ సరిగా పనిచేయని పక్షంలో మాన్యువల్ తీసుకోవాలి, ఎక్కువ మంది



బిఎల్ఓల లాగిన్ అవడంతో పాబ్లం వుందని అన్నారు. ఎన్నికల కమిషన్ సూచించిన ఆదేశాలు ఎప్పటకప్పుడు అనుసరించి ఎస్ ఎస్ ఆర్ 2024 జాబితా సిద్ధం చేయనున్నామని వివరించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్లో డిఆర్ఓ కోదండ రామిరెడ్డి, ఈ ఆర్ ఓ లు కనక నరసా రెడ్డి, శ్రీనివాసులు, చంద్ర ముని, రామారావు , నగరపాలక డిప్యూటీ కమిషనర్ చంద్ర మౌలిస్వర రెడ్డి, ఏ ఈ ఆర్ ఓ వెంకటరమణ, ఎలక్షన్ తహశీల్దార్ సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## డాలర్స్ సబ్సిడీ పెట్రోల్కు విశేష స్పందన



- డాలర్స్ దివాకర్ రెడ్డికి శుభాకాంక్షలు చెప్పేందుకు తరలివచ్చిన జనం

తిరుపతి, జూలై 28, మనం న్యూస్: ప్రముఖ రియల్ ఎస్టేట్ కంపెనీ అయినా డాలర్స్ గ్రూప్ ఆఫ్ చైర్మన్ డాక్టర్ సి దివాకర్ రెడ్డి బర్తడే నీ పురస్కరించుకొని అభిమానులు, స్నేహితులు శుక్రవారం ఏర్పాటు చేసిన సబ్సిడీ పెట్రోల్ కు వాహనదారుల నుండి భారీగా స్పందనలభించింది. దివాకర్ రెడ్డి గత 20 సంవత్సరాలుగా రియల్ ఎస్టేట్ రంగంలో రాణిస్తూ ఏపీ తెలంగాణ రాష్ట్రాలలో తనకంటూ ఓ ప్రత్యేక గుర్తింపును తెచ్చుకున్నారు. ఎవరు ఏ సాయం కోరి వచ్చిన తాను ఉన్నానంటూ భరోసా కల్పించే గొప్ప వ్యక్తి డాక్టర్ సి. దివాకర్ రెడ్డి. దివాకర్ రెడ్డి కి వచ్చిన ఆలోచన మేరకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పెట్రోల్ ధరలను విపరీతంగా పెంచడంతో వాహనదారులకు తన వంతు ఏదో ఒకటి చేయాలనే తపనతో 112 రూపాయలు ఉన్న పెట్రోల్ లీటర్ ధరను ఆయన బర్తడేని పురస్కరించుకొని స్నేహితులు,అభిమానులు సబ్సిడీతో వంద రూపాయలకు ఇచ్చేలా వాహనదారులకు ఏర్పాటు చేశారు. తిరుచానూరు రోడ్డులోని అర్బన్ హాట్ పక్కనున్న కే జి ఎన్ భారత్ పెట్రోల్ పంప్, చంద్రగిరి సమీపంలోని తొండవాడ వద్దనున్న శ్రీ లక్ష్మి ఫ్యూయల్స్ (నయారా)లలో శుక్రవారం ఉదయం 8 గంటల నుండి రాత్రి 8 గంటల వరకు సబ్సిడీ పెట్రోలు వంద రూపాయలకే చంద్రగిరి తిరుపతి నియోజకవర్గం వితరణ చేసి డాక్టర్ సి దివాకర్ రెడ్డి తన దాతృత్వాన్ని చాటుకున్నారు.



**డాక్టర్ దివాకర్ రెడ్డికి శుభాకాంక్షలు తెలిపేందుకు తరలివచ్చిన జనం :**

డాలర్స్ గ్రూప్ ఆఫ్ చైర్మన్ డాక్టర్ సి. దివాకర్ రెడ్డి పుట్టినరోజులు పురస్కరించుకొని పురందర్ దాస్ కాంప్లెక్స్ లోని ఆయన ఆఫీసులో ఆయనకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపేందుకు చంద్రగిరి, తిరుపతి, శ్రీకాళహస్తి నియోజకవర్గాలకు చెందిన పలువురు ప్రజాప్రతినిధులు, అధికారులు, అభిమానులు సన్నిహితులు భారీగా తరలివచ్చారు. దీంతో ఆయన కార్యాలయం జనసంద్రంగా మారింది. వచ్చిన ప్రతి ఒక్కరితో ఆయన ఆప్యాయంగా పలుకరిస్తూ వారి సన్మానాలను స్వీకరించారు. కొంతమంది దివాకర్ రెడ్డి అభిమానులు స్నేహితులు భారీ కేక్ లను వేరువేరుగా ఆయన చేతుల మీదుగా కట్ చేసి అక్కడు న్నవారికి పంచిపెట్టారు.

**రేపు చంద్రగిరిలో డాలర్స్ ఆధ్వర్యంలో భారీ సమావేశం:**

డాక్టర్ సి దివాకర్ రెడ్డి స్థాపించిన డాలర్స్ గ్రూప్ ఏర్పాటు చేసి పది సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా పదవ సంవత్సర వేడుకలను 30వ తేదీ ఆదివారం చంద్రగిరి లో ఘనంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు చేశారు. చంద్రగిరి కోటకు ఎదురుగా ఉన్న మైదానంలో వేడుకలు జరుపనున్నారు. ఈ వేడుకలు ఆదివారం ఉదయం పది గంటలకు ప్రారంభం కానున్నాయి. టాలీవుడ్, బాలీవుడ్ సినీ కళాకారులు చే పలు సంస్కృతిక కార్యక్రమాలు, ఇంకా కనువిందు చేసే పలు కార్యక్రమాలను సిద్ధం చేశారు.

## కర్ణాటక మద్యం తరలిస్తూ పట్టుబడ్డ తమిళనాడు వాసులు



శాంతిపురం, జూలై 28, మనం న్యూస్: రాళ్లబూదుగూరు పోలీస్ స్టేషన్ పరిధిలో పలమనేరు ఎస్డిడిఒ ఎన్.సుధాకర్ రెడ్డి ఉత్తర్వుల మేరకు, కుప్పం ఇన్స్పెక్టర్ శ్రీధర్ సూచనలపై 28.07.2023 వ తేదీ ఉదయం, కుప్పం - కే జి ఎఫ్ రోడ్, 64 పెద్దూరు గ్రామ సమీపంలో పోలీసు సిబ్బంది వాహన తనీఖీలు నిర్వహిస్తుండగా అందులో భాగంగా ఓ బోలెరో వాహనం లో తమిళనాడు రాష్ట్రం, న్యూ పేట్, తిరుపత్తూర్ జిల్లా, శివరాజ్ పెటై గ్రామానికి చెందిన వేలుమణి రాజ, వయస్సు 25 మరియు హుస్సేన్, వయస్సు 25 కలసి సుమారు 2,10,600/- రూపాయల విలువ కలిగిన 3360 టెట్రా ప్యాకెట్స్ కర్నాటక మద్యాన్ని అక్రమంగా కర్నాటక రాష్ట్రం నుండి కుప్పం వైపు తీసుకొస్తుండగా, సదరు కర్నాటక మద్యాన్ని మరియు మద్యాన్ని తరలించడానికి ఉపయోగించిన ఒక బోలెరో వాహనాన్ని స్వాదినం చేసుకొని, ముద్దాయిలపై కేసు నమోదు చేసి రిమాండ్ కు తరలించామని ఎస్సై డీ మునిస్వామి తెలిపారు.

## వినాయక స్వామి వారి సన్నిధిలో చత్తీస్ఘడ్ సీనియర్ అధికారులు



కాణిపాకం, జూలై 28, మనం న్యూస్: శ్రీ స్వామివారిని దర్శించుకున్న చత్తీస్ఘడ్ రాష్ట్ర సీనియర్ ఐ.ఏ.ఎస్ అధికారులు అన్బాళగన్ గారు, ఐ.ఏ.ఎస్. అలారం మెయిల్మంగయ్, ఐ.ఏ.ఎస్. స్వామివారిని దర్శించుకున్నారు, వీరికి స్వాగతం పలికి దర్శన ఏర్పాటు చేసి స్వామివారి తీర్థ ప్రసాదాలను అందజేసిన దేవస్థానం ఈ.వో వెంకటేశు గారు, ఈ కార్యక్రమంలో ఏఈవోలు ఎస్.వి కృష్ణారెడ్డి, విద్యాసాగర్ రెడ్డి, ఐరాల ఎమ్మార్వో, టెంపుల్ ఇన్స్పెక్టర్ బాబు తదితరులు పాల్గొన్నారు.

## ఫిర్యాదు వచ్చిన ఓటర్ల లిస్టును క్షుణ్ణంగా పరిశీలించండి

- తిరుపతి ఓటర్ నమోదు అధికారి హరిత

తిరుపతి కార్పొరేషన్, జూలై 28, మనం న్యూస్: తిరుపతి నగరంలోని ఓటర్ లిస్టుపై వచ్చిన పిర్యాధులను పరిగణలోకి తీసుకొని, వాటిని క్షున్నంగ పరిశీలించాలని తిరుపతి నియోజకవర్గం ఓటర్ నమోదు అధికారి, తిరుపతి నగరపాలక సంస్థ కమిషనర్ హరిత అన్నారు. తిరుపతి నియోజకవర్గం ఓటర్ నమోదు పరిశీలక అధికారులతో శుక్రవారం కమిషనర్ హరిత ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ ప్రతి ఇంటికి వెల్లి ఓటర్ లిస్టును పూర్తి స్థాయిలో పరిశీలించాలన్నారు. ఇకపై ప్రతి బుధవారం గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం నిర్వహించేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఓటర్ల సర్వేపై ఇంటింటికి వెల్లేటప్పుడు బూత్ లెవల్ ఆఫిసర్స్ (బి.ఎల్.ఓ) తమ వెంట గుర్తింపు పొందిన జాతీయ రాజకీయ పార్టీల తరుపున నియమించిన బూత్ లెవల్ ఏజెంట్స్ (బి.ఎల్.ఏ) లకు సమాచారం ఇచ్చి తమతో తీసుకెల్లలా చూడాలన్నారు. ఇప్పటికే టిడిపి పార్టీ తరుపున పంపించిన బి.ఎల్.ఏలను కొన్ని ప్రాంతాల్లో సర్వేకు వెల్లేటప్పుడు, సరైన సమాచారం ఇవ్వడం లేదని తెలపడం లేదనే పిర్యాధులు చేసిన విషయాన్ని కమిషనర్ ప్రస్థావిస్తూ బి.ఎల్.ఏలు ఇకపై బిఎల్ఓలకు ఖచ్చితంగా సమాచారం అందివ్వాలని, ఈ విషయంపై సూపర్ వైజర్లు ప్రత్యేక శ్రద్ధ తీసుకోని, తిరుపతి నియోజకవర్గంలో ఇంటింటికి జరిగే



ఓటర్ల సర్వేకు వెల్లెటప్పుడు, ఇప్పటికే వైసిపి, టిడిపిల తరుపున రెకమెండ్ చేసిన బి.ఎల్.ఏలకు సమాచారం ఇవ్వాలన్నారు. ఓటర్ల నమోదులో గాని, తీసి వేయడంలో గాని చట్టబద్ధత పాటించాలని, ఏవైన తప్పులు జరిగితే చట్ట ప్రకారం కఠిన చర్యలకు అందరూ ఎదుర్కోవాల్సి వస్తుందని తిరుపతి నియోజకవర్గం ఓటర్ నమోదు అధికారి, తిరుపతి నగరపాలక సంస్థ కమిషనర్ హరిత హెచ్చరించారు. ఈ సమావేశంలో తిరుపతి నియోజకవర్గం ఏ.ఇ.ఆర్వోలు అర్బన్ ఎమ్మార్వో వెంకటరమణ, డిప్యూటీ కమిషనర్ చంద్రమౌళీశ్వర్ రెడ్డి, డిప్యూటీ తాసిల్ధార్ జీవన్, 26 మంది ఓటర్ నమోదు పరిశీలకులు పాల్గొన్నారు.

## బి కొత్తకోట మండలంలో రోడ్డు ప్రమాదం



- ముగ్గురికి తీవ్ర గాయాలు ఇద్దరి పరిస్థితి ఆందోళనకరం

మదనపల్లి క్రైమ్, జూలై 28, మనం న్యూస్: బి కొత్తకోట మండలంలో గురువారం రాత్రి జరిగిన ఓ రోడ్డు ప్రమాదంలో ముగ్గురు తీవ్రంగా గాయపడగా వారిలో ఇద్దరి పరిస్థితి విషమంగా ఉంది. ఎస్సై రామ్మోహన్ కథనం మేరకు.. మండలంలోని నాయుని వారిపల్లి పంచాయతి, పట్రవారి పల్లెకు చెందిన నాగరాజా (30) బండ పని చేసుకుని భార్య పిల్లల్ని పోషించుకుంటున్నాడు. ఈ క్రమంలో పనులు ముగించుకుని రాత్రి రోడ్డు పక్కన నడిచి ఇంటికి వెళుతుండగా పట్వారిపల్లి సమీపంలో



వెనక నుంచివేగంగా వచ్చిన ఓ బైకు బండ కార్మికుడు నాగరాజు (30) ను వేగంగా ఢీకొనడంతో తీవ్రంగా గాయపడ్డాడు. కాగా ప్రమాదానికి కారణమైన అదే మండలం, ఉలవల వారిపల్లికి చెందిన కృష్ణప్ప (60), మునిరత్నం (56 ) లకు తీవ్ర గాయాలు కాగా, ముగ్గురిని మదనపల్లి జిల్లా ప్రభుత్వాసుపత్రికి తరలించారు. వైద్యులు వారికి మెరుగైన వైద్యం అందించి ఇద్దరి పరిస్థితి ఆందోళనకరంగా ఉండడంతో తిరుపతికి వెళ్లాలని సూచించడంతో వెంటనే వారిని బెంగుళూరుకు తరలించారు. కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ రామ్మోహన్ తెలిపారు.

## విద్యుదాఘాతంతో పూరిల్లు ధ్వంసం



బంగారుపాలెం, జూలై 28, మనం న్యూస్ : బంగారుపాలెం మండలంలోని టేకుమంద గ్రామపంచాయతీ పరిధిలో విద్యుత్ షాక్ తో శుక్రవారం 12 గంటల ప్రాంతంలో ధ్వంసం అయినట్లు కుటుంబ యజమానురాలు ఆర్ రాణమ్మ తెలిపారు. విద్యుత్ శాఖతో పాటు నగదు. బంగారు నగలు దాదాపు ఒక ఐదు సంవత్సరాలు. పూరిల్లు ధ్వంసం అయింది. స్థానిక విఆర్ఓ రాజ కుమార్. పంచాయతీ కార్యదర్శి సింగల్ గాయకు వినతి పత్రం అందజేశారు. ప్రభుత్వం నుంచి ఆర్థిక సహాయం ఇవ్వాలని ఇంటి యజమానురాలు రాణమ్మ బోరుమన ఏడుస్తూ వినతి పత్రాన్ని అందించారు. ప్రభుత్వ నుంచి ఆర్థిక సహాయం చేయాలని కోరుతున్నారు.

# భారీ వర్షాలు వరదల పట్ల అప్రమత్తంగా ఉండండి

- జిల్లా కలెక్టర్లను సూచించిన ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి

నంద్యాల, జులై 28, మనం న్యూస్ : రాష్ట్రంలో భారీ వర్షాలు, నదుల్లో వరద ప్రవాహాల పట్ల అప్రమత్తంగా ఉండి ఎప్పటికప్పుడు జాగ్రత్త చర్యలు చేపట్టాలని రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి అన్ని జిల్లాల కలెక్టర్లను సూచించారు. శుక్రవారం మధ్యాహ్నం రాష్ట్రంలో కురుస్తున్న భారీ వర్షాలపై అన్ని జిల్లా కలెక్టర్లు, ఎస్పీలతో తాడేపల్లి నుంచి వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుండి జిల్లా కలెక్టర్ డా.మనజిర్ జిలాని సమూన్, జిల్లా ఎస్పీ కె. రఘువీర్ రెడ్డి, డిఆర్ఓ పుల్లయ్య తదితర జిల్లా అధికారులు పాల్గొన్నారు. వీడియో కాన్ఫరెన్స్ ద్వారా రాష్ట్రముఖ్యమంత్రి మాట్లాడుతూ వరద ప్రాంతాల్లో పర్యటించాలని, ముంపు ప్రాంతాలు, పంటపొలాలను సందర్శించి బాధితులకు అండగా నిలవాలని ఆదేశించారు. మానవత్వంతో ముమ్మరంగా సహాయ కార్యక్రమాలు చేయండి. లోతట్టు, మునక ప్రాంతాల వారిని సురక్షిత ప్రాంతాలకు, సహాయ శిబిరాలకు తరలించేందుకు యుద్ధప్రాతిపదికన ఏర్పాట్లు పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. సహాయ శిబిరాలలో అన్ని వసతులు కల్పించాలన్నారు. జిల్లాల్లో కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేసుకోవాలన్నారు. మండల స్థాయి, సచివాలయం స్థాయిలో కూడా సమాచారం సేకరణ ఉండాలి. వాలంటీర్లను అప్రమత్తం చేయండి. మునక ప్రాంతాలు, వరద ప్రభావిత ప్రాంతంలో నీటి



దిగ్బంధనంలో ఉన్న ప్రజలకు 25కేజీల బియ్యం, కందిపప్పు, ఆయిల్, ఎర్రగడ్డ, ఉర్లగడ్డలు తదితర రేషన్ అందించండి. ఇందుకు ఎం ఎల్ ఎస్ స్టాక్ పాయింట్లు, ఎఫ్‌పి షాపులలో రేషన్ సరుకులు సిద్ధంగా ఉంచుకోవాలి. త్రాగునీటి ప్యాకెట్లు పంపిణీ కొరకు ఏర్పాటు చేసుకోవాలి. వరద ప్రాంతాల్లో నీరు తగ్గి సహాయ శిబిరాల నుంచి ఇళ్లకు పంపేటపుడు కుటుంబానికి రూ. 2వేలు, ఒక్కరే ఉంటే రూ.1000లు ఇవ్వాలి. సహాయ కార్యక్రమాలు, పరిహారం పంపిణీలో పారదర్శకంగా మానవత్వంతో ఉండాలి. ఎక్కడ కూడా సహాయం అందలేదని ప్రభుత్వానికి మాట రాకూడదు. వర్ష గ్రామాల్లో పారిశుధ్యంపై ప్రత్యేక దృష్టి పెట్టి అన్నిచోట్లా బ్లీచింగ్ చేయండి. హెల్త్ క్యాంప్స్ చేయాలి. సిహెచ్సి, పీహెచ్సి లు, విలేజ్ హెల్త్ క్లినిక్స్‌లలో మందులు స్టాక్ ఉంచుకోవాలి. వర్షాలకు పాములు వస్తాయి యాంటీ డోస్ మందులు సిద్ధంగా ఉంచుకోవాలి. మునక ప్రాంతాలలో వరద నీటి ప్రభావం తగ్గాక దెబ్బతిన్న పాకలు, గుడిసెలు, గృహాలు తదితర ఆస్తి నష్టం వివరాల అంచనా నివేదికల సిద్ధం చేయాలని ముఖ్యమంత్రి పేర్కొన్నారు. వీడియో కాన్ఫరెన్స్ అనంతరం జిల్లా కలెక్టర్ డా.మనజిర్ జిలాని సమూన్ అధికారులను ఉద్దేశించి మాట్లాడుతూ జిల్లాలో భారీ వర్షాల వల్ల చెరువులు, వాగులు, వంకల పరీవాహక ఆర్ అండ్ బి రహదారుల్లో నీటి ప్రవాహాలు లేకుండా చర్యలు తీసుకోవాలని ఆర్ అండ్ బి ఎస్ఈని ఆదేశించారు. త్రాగునీటి పైపు లైన్లు, రక్షిత మంచినీటి పథకాల్లో నీరు కలుషితం కాకుండా చర్యలు తీసుకోవాలని ఆర్డబ్ల్యూఎస్ ఎస్ఈని కలెక్టర్ ఆదేశించారు. వర్షాల వల్ల గ్రామీణ ప్రాంతాల్లో పారిశుద్ధ సమస్యలు ఎత్తకుండా తలెత్తకుండా జాగ్రత్త చర్యలు తీసుకోవాలని డిపిఓ ను ఆదేశించారు. జల వనరులు, మైనర్ ఇరిగేషన్ శాఖలు నదుల్లోని నీటి నిల్వలు, పై ప్రాంతాల నుండి వస్తున్న వరద ప్రవాహాలను ఎప్పటికప్పుడు సమాచారాన్ని సేకరిస్తూ అప్రమత్తం చేయాలని ఇరిగేషన్ అధికారులను కలెక్టర్ ఆదేశించారు. వర్షాలు, వాగులు పొంగే ప్రవాహాలపై అధికారులంతా అప్రమత్తంగా ఉండి ఎప్పటికప్పుడు సహాయక చర్యలు తీసుకోవాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. కమ్యూనికేషన్ గ్యాప్ లేకుండా అధికారులందరూ సమన్వయంతో సహాయక చర్యలు చేపట్టేలా సిద్ధంగా ఉండాలని కలెక్టర్ సూచించారు.

## తూర్పుపల్లెలో అండర్ డ్రైనేజీ పనులకు భూమి పూజ



చంద్రగిరి, జూలై 28, మనం న్యూస్: చంద్రగిరి మండలం పనుపాకం పంచాయితీ తూర్పుపల్లి గ్రామంలో అండర్ డ్రైనేజీ నిర్మాణం కోసం శుక్రవారం ఉదయం భూమి పూజ కార్యక్రమాని వైఎస్ఆర్సిపి పంచాయతి అధ్యక్షులు పానేటి చెంగల్రాయలు,స్థానిక నాయకులు నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 2.50లక్షల తుడా నిధులు స్థానిక శాసనసభ్యులు చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి,చెవిరెడ్డి మోహిత్ రెడ్డి చొరవతో మంజూరు చేశారు. శాసనసభ్యులు గ్రామంలో అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేశారని అన్నారు.జాతీయ రహదారి నుంచి గ్రామంలోనికి సిమెంటు రోడ్డు నిర్మించారన్నారు. అదేవిధంగా అండర్ డ్రైనేజీ పనులతో పాటు సిమెంట్ రోడ్డును మంజూరు చేశాడని ఒకటి రెండు రోజుల్లో సిమెంట్ రోడ్డు పనులు ప్రారంభమవుతాయని వారన్నారు. గ్రామస్తులు ఈ సందర్భంగా మాట్లాడుతూ తమ గ్రామానికి డ్రైనేజీ వ్యవస్థ లేకుండా ఇబ్బంది పడుతున్నామని, అదే విధముగా పొలాల్లో రైతుల పండించిన పంటలు తోలుకొని రావాలన్నా రైతుల పొలాలల్లో ట్రాక్టర్‌తో దున్నాలన్న సుమారు 5 కిలోమీటర్లు వెళ్లి వచ్చేవాళ్ళమని, ఇక నుంచి అలా లేకుండా తమ గ్రామం నుంచి పొలాలు లేక వెళ్లే విధముగా డ్రైనేజీ వ్యవస్థతోపాటు సిమెంటు రోడ్డును నిర్మిస్తున్నందుకు ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డికి చంద్రగిరి నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి చెవిరెడ్డి మోహిత్ రెడ్డి లకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు కసాగో పాల్,జి.నాగభూషణం కాంట్రాక్టర్ ప్రకాశ్ రెడ్డి కె.దామోదరం(చిట్టి) కె.గోపి,ఎమ్మెల్యే కార్యాలయ ఎపిఆర్ఓ, గిరిబాబు పాల్గొన్నారు.

## చిరుధాన్యాలతో ఆరోగ్యాన్ని సంరక్షించుకోండి

- జిల్లా కలెక్టర్ డా.జి.సృజన



కర్నూలు, జూలై, 28 : మనం న్యూస్ చిరుధాన్యాలను రోజువారి ఆహారంలో భాగస్వామ్యం చేసుకోవడం ద్వారా ఆరోగ్యాన్ని సంరక్షించుకోవచ్చని జిల్లా కలెక్టర్ డా.జి.సృజన పేర్కొన్నారు.శుక్రవారం కలెక్టరేట్‌లోని రెవెన్యూ అసోసియేషన్ భవనం నందు వ్యవసాయ శాఖ సహకారంతో ఆంధ్రప్రదేశ్ విత్తన రైతు సేవా సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మిల్లెట్ కేఫ్‌ను జిల్లా కలెక్టర్ డా.జి.సృజన ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రస్తుత యాంత్రిక జీవన విధానంలో సరైన ఆహారం దొరకక చాలా మంది అనారోగ్యానికి గురి అవ్వతున్నారని ఈ మిల్లెట్ కేఫ్ ఏర్పాటు ద్వారా చిరుధాన్యాలతో తయారైన ఆరోగ్యకరమైన ఆహారాన్ని తీసుకోవడం ద్వారా అందరూ ఆరోగ్యంగా ఉంటారన్నారు. అదే సమయంలో ఇక్కడ ఏర్పాటు చేసిన మిల్లెట్ కేఫ్ ను ఉదయాన్నే వాకర్స్ ఉపయుక్తంగా ఉండే విధంగా మెనూ ఏర్పాటు చేసుకోవాలని నిర్వాహకుడు వేణుబాబు కు కలెక్టర్ సూచించారు. అదే విధంగా ఇక్కడ కేవలం విక్రయ నిమిత్తం ఏర్పాటు చేసిన వాటినే కాకుండా అప్పటికప్పుడు తాజాగా సిద్ధం చేయగలిగే మిల్లెట్ దోశ, రాగిఇడ్లి తదితర వాటిని అందించేలా కూడా ఏర్పాటు చేసుకోవాలన్నారు. మధ్యాహ్నం భోజనం కూడా చిరుధాన్యాలతో ఏర్పాటు చేసేలా చూడాలన్నారు. మిల్లెట్ కేఫ్ కు వచ్చే కొనుగోలుదారులకు కోసం సరైన సీటింగ్ ఏర్పాటు చేయడంతో పాటు సరైన షెడ్ ఏర్పాటుకు కూడా అనుమతులు మంజూరు చేస్తామని జిల్లా కలెక్టర్ తెలిపారు. కార్యక్రమంలో వ్యవసాయ సలహా మండలి ఛైర్మన్ బెల్లం మహేశ్వర రెడ్డి, వ్యవసాయ అధికారి పిఎల్.వరలక్ష్మి, ఏపిఎంఐపి పిడి ఉమాదేవి, నిర్వాహకుడు వేణుబాబు, వ్యవసాయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# వరద ప్రమాదాన్ని గుర్తించండి

(మొదటిపేజీ తరువాయి)

వరద ప్రవాహం, సహాయ పునరావాస కార్యక్రమాలపై వివిధ జిల్లాల కలెక్టర్లతో క్యాంపు కార్యాలయం నుంచి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా సీఎం జగన్ మాట్లాడుతూ అల్లూరి సీతారామరాజు, ఏలూరు, తూర్పుగోదావరి, పశ్చిమగోదావరి, అంబేద్కర్ కోనసీమ జిల్లాల కలెక్టర్లు అప్రమత్తంగా ఉండాలన్నారు. ప్రస్తుతం భద్రాచలం వద్ద నీటమట్టం 49.60 అడగులు ఉంది. రేపు భద్రాచలం వద్ద గోదావరి నీటిమట్టం 53.81 అడుగులకు చేరుకునే అవకాశం ఉన్నట్టుగా తెలుస్తోంది. ధవళేశ్వరం వద్ద నీటి ప్రవాహం ఇన్‌ఎలో, అవుట్ ఎలో 13 లక్షల క్యూసెక్కులు ఉంది. ఇది రేపటికి సుమారు 16 లక్షలకు చేరుకుని.. ఆ తర్వాత క్రమేపీ తగ్గుముఖం పట్టే అవకాశాలు ఉన్నట్టుగా అంచనా వేస్తున్నారు. 17 లక్షల క్యూసెక్కులు మూడో ప్రమాద హెచ్చరిక కాగా ప్రస్తుతం రెండు, మూడు ప్రమాద హెచ్చరికల మధ్యలో అంటే 13 లక్షలకుపైగా 17 లక్షలలోపే ప్రవాహం ఉంటుంది. గత ఏడాది గోదావరిలో 26 లక్షల క్యూసెక్కుల వరద ప్రవాహం చూశాం. ఒక్కరూపాయి అదనంగాఖర్చు చేసినా, బాధితులకు అండగా ఉండాలి. వారి పట్ల మానవతాదృక్ప దంతో వ్యవహరించాలి. కలెక్టర్లు మాకు మంచి చేశారు అన్న మాటే విని పించాలి. మన వల్ల జిల్లాకు మంచి జరిగింది, మంచి కలెక్టర్ అనిపించుకు నేలా పనిచేయాలి. అధికారులు ఈ విషయాన్ని మనసులో పెట్టుకోవాలని అన్నారు. లోతట్టు ప్రాంతాల ప్రజలు ఇప్పటికే కొన్ని చోట్ల ఖాళీలు చేశారు.16 లక్షల క్యూసెక్కుల ప్రవాహాన్ని దృష్టిలో పెట్టుకుని.. ఆ మేరకు అవస రమైన చర్యలు తీసుకోవాలి. అవసరం అనుకుంటే పరిస్థితిని అంచనావేసుకుని మిగిలిన ప్రజలనుకూడా సురక్షిత ప్రాంతాలకు తరలించాలి. బాధితులకు సహాయశిబిరాల్లో మంచి సదుపాయాలు కల్పించాలి. శిబిరాల్లో అధికారులు ఉంటే ఎలాంటి సదుపాయాలు కావాలనుకుంటారో అలాంటి సదుపాయాలన్నీ కూడా కల్పించాలి. ఆ మేరకు సదుపాయాలమీద ధ్యాస పెట్టాలి. అదే టైంలో సహాయ శిబిరాల నుంచి బాధితులను తిరిగి ఇళ్లకు పంపించేటప్పుడు ప్రతి కుటుంబానికి రూ.2వేలు రూపాయలు ఇవ్వండి. వ్యక్తులైతే వారికి రూ.1000లు ఇవ్వండి. మరో ముఖ్యమైన అంశం కచ్చా ఇళ్ల విషయంలో కలెక్టర్లు మానవీయ ధృక్పథంతో ఉండాలి. ఉదారంగా వ్యవహించాలి. కచ్చా ఇళ్లనుంచి సహాయ శిబిరాలకు వచ్చినవారిని వారిని తిరిగి ఇళ్ళకు పంపించేటప్పుడు వారికి రూ.10వేల రూపాయలు ఇవ్వాలి. ఇది తిరిగి వచ్చాక ఇంటిని నిర్మించుకోవడానికి వారికి ఉప యోగపడుతుంది. అలా చేయకపోతే వాళ్లు ఎక్కడికి పోవాలో తెలియదు. కచ్చా ఇంటి విషయంలో పాక్షికంగా దెబ్బతిందా? లేక పూర్తిగా దెబ్బతిందా? అన్న వర్గీకరణ వద్దు. వాళ్లు ఉండేదే కచ్చా ఇళ్లు అయినప్పుడు వర్గీ కరణ అనవసరం. అలాంటి వారికి రూ.10వేల ఆర్థిక సహాయం ఇస్తే తిరిగి ఆకచ్చా ఇంటిని మరమ్మతు చేసుకోవడానికి, తిరిగి కట్టుకోవడానికి ఉపయోగపడుతుంది. అలాంటి వారి జీవితాలపై మరింత భారం పడేలా వ్యవహరించకూడదు. అందుకే మానవీయ దృక్పథంతో వ్యవహరించాలని కలెక్టర్లను కోరుతున్నాను. ఇలాంటి సమయాల్లో వారికి బాసటగా నిలిచా మనే మాట రావాలి. అలాగే ముంపునకు గురైన ఇళ్లు, అలాగే వరదనీరు ప్రవహించిన ఇళ్లు ఉన్న ప్రాంతాల్లో నిత్యావసర సరుకులు పంపిణీచేయా లి. ఉదారంగా నిత్యావసరాలను పంపిణీచేయాలి. 25 కేజీల బియ్యం, కేజీ ఉల్లిపాయలు, కేజీ బంగాళాదుంపలు, కేజీ పామాయిల్, కేజీ కందిపప్పు ఇవ్వాలి. మొత్తంగా బాధితుల పట్ల మరింత ఉదారంగా, మానవతా దృకృథంతో వ్యవహించాలి. రాష్ట్రంలో ఈ నాలుగు సంవత్సరాల్లో ప్రతి ఏడాది కూడా ఇలాంటి పరిస్థితులను సమర్థవంతంగా ఎదుర్కొంటున్నాం. ఇప్పుడూ అప్రమత్తంగా ఉండాలి. కంట్రోలు రూమ్స్ ఏర్పాటుకు సంబంధించి జిల్లా స్థాయి నుంచి మండల స్థాయివరకూ కంట్రోల్ రూమ్స్ ఏర్పాటు చేయాలి. సచివాలయ స్థాయిలో కూడా కంట్రోల్ రూమ్స్ ఏర్పాటు చేయండి. సచివాలయాల సిబ్బందితో పాటు, వాలంటీర్ల సేవలను పూర్తిగా వినియోగించుకోవాలి. ముంపు బాధిత గ్రామాలమీద, లంకల మీద ప్రత్యేక శ్రద్ధ పెట్టండి. అదే విధంగా ఆయా ప్రాంతాల్లో నిత్యావసర వస్తువులు సరిపడా నిల్వ ఉండేలా చూసుకోవాలి. దీనిపై మరొక్కసారి సమక్షించుకొండి. లంక గ్రామాలలో జనరేటర్లు లాంటివాటిని సిద్ధంచేసుకోండి. తాగునీటి కొరత లేకుండా, తాగునీటి సరఫరా వ్యవస్థలు నిలిచిపోకుండా తగిన చర్యలు తీసుకోండి. తాగునీటి ప్యాకెట్లను సిద్ధంచేసుకోండి. ఆయా గ్రామాల్లో పారిశుద్ధ్య కార్యక్రమాలు ముమ్మరంగా చేపట్టండి. బ్లీచింగ్, ఫినాయిల్ వంటివి సిద్ధంగా పెట్టుకొండి. అదే విధంగా ఆరోగ్య శిబిరాల ఏర్పాటుపై కూడా ప్రత్యేక ధ్యాస పెట్టండి. విలేజ్ క్లినిక్స్, పీహెచ్‌సీలలో సరిపడా మందులను ఏర్పాటు చేసుకోండి. దీనిపై అధికారులు ఎప్పటికప్పుడు సమీక్షలు నిర్వహించుకోవాలి. వరదల కారణంగా పాముకాట్లు లాంటి ఘటనలు జరిగితే.. వాటికి అవసరమైన మందులను అందుబాటులో ఉంచుకొండి. వరదనీరు తగ్గాక పంట నష్టం వివరాలను నమోదు చేసుకుని రైతులకు బాసటగా నిలిచేలా చర్యలు తీసుకోవాలి. ప్రతి చర్యలోనూ ప్రజలకు ప్రభుత్వం అండగా ఉందన్న మెసేజ్ అందించాలి. అత్యంత పారదర్శకత పద్ధతిలో ఎన్యుమరేషన్ జరగాలి. వరద ప్రభావిత ప్రాంతాల్లో గర్భవతులు, బాలింతల విషయంలో తగిన జాగ్రత్తలు తీసుకోవాలి. వీరందరినీ కూడా వైద్యం, మంచి సదుపాయాలు ఉన్నచోటకు ముందేతరలించాలన్నారు. రాష్ట్రంలో వర్షాలు, నదుల్లో వరద ప్రవాహం, సహాయ పునరావాస కార్యక్రమాలపై వివిధ జిల్లాల కలెక్టర్లతో క్యాంపు కార్యాలయం నుంచి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సీఎం వైయస్.జగన్ సమీక్ష నిర్వహించారు. హోం, విపత్తు నిర్వహణశాఖ మంత్రి తానేటి వనిత, సీఎస్ డాక్టర్ కె ఎస్ జవహర్ రెడ్డి, డీజీపీ కె వి రాజేంద్రనాథ్ రెడ్డి, ల్యాండ్ అడ్మినిస్ట్రేషన్ చీఫ్ కమిషనర్ జిసాయి ప్రసాద్, పురపాలక, పట్టణాభివృద్ధిశాఖ స్పెషల్ సీఎస్ వై శ్రీలక్ష్మి, వ్యవసాయశాఖ స్పెషల్ సీఎస్ గోపాలకృష్ణ ద్వివేది, ఇంధనశాఖ స్పెషల్ సీఎస్ కె విజయానంద్, పౌరసరఫరాలశాఖ కమిషనర్ హెచ్ అరుణ్‌కుమార్, ఆర్‌అండ్‌బి కార్యదర్శి పి ఎస్ ప్రద్యుమ్న, మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ కమిషనర్ పి.కోటేశ్వరరావు, పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధిశాఖ కమిషనర్ ఎ.సూర్యకుమారి, ఏపీ స్టేట్ హౌసింగ్ కార్పొరేషన్ ఎండీ జి లక్ష్మీషా, ఏపీ విపత్తు నిర్వహణశాఖ డైరెక్టర్ డాక్టర్ బీఆర్ అంబేద్కర్ ఇతర ఉన్నతాధికారులు హాజరయ్యారు.

## విరివిగా మొక్కలు నాటుదాం- పర్యావరణాన్ని రక్షించుకుందాం

- జిల్లా కలెక్టర్ డాక్టర్ జి.సృజన



కర్నూలు జూలై 28 మనం న్యూస్: జిల్లాలో విరివిగా మొక్కలు నాటి, పర్యావరణాన్ని రక్షించుకోవలసిన బాధ్యత మనపై ఉందనిజిల్లా కలెక్టర్ డాక్టర్ జి. సృజన సంబంధిత అధికారులను సూచించారు. శుక్రవారం నగర శివార్లలోని జగన్నాథ గట్టు, డ్వామా డిసిబిసి ట్రైనింగ్ సెంటర్ ప్రాంగణంలో ప్రపంచ ప్రకృతి పరిరక్షణ దినోత్సవం కార్యక్రమంలో భాగంగా డ్వామా వారి ఆధ్వర్యంలో మొక్కలు నాటే కార్యక్రమంలో పాల్గొని జిల్లా కలెక్టర్ డాక్టర్ జి. సృజన మొక్కలు నాటినారు. సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఈరోజు ప్రపంచ ప్రకృతి పరిరక్షణ దినోత్సవం కార్యక్ర మం సందర్భంగా డ్వామా వారి ఆధ్వర్యంలో దాదాపు 1200 మొక్కలు నాటే కార్యక్రమం జరుపుకుంటున్నామని అన్నారు. ప్రస్తుతం వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో పర్యావరణ పరిరక్షణలో బాగంగా పచ్చదనం పెంపుదలకు జిల్లా వ్యాప్తంగా విస్తృతంగా మొక్కలను విరి విగా నాటాల్సిన అవసరం ఎంతైనాఉందన్నారు.డ్వామా వారి ఆధ్వ ర్యంలోని, ఆలూరు, బనవాసి, కాల్వబుగ్గ నర్సరీలలో దాదాపు ఐదు లక్షల మొక్కలు అందుబాటులో ఉన్నాయని వీటిని ప్రభుత్వ కార్యా లయాలు, పాఠశాలలు, అంగన్వాడీ కేంద్రాలు, సచివాలయాలలో మొక్కలు నాటే కార్యక్రమాన్ని చేపట్టాలన్నారు.మొక్కలు నాటడం ఒకరోజుతో సరిపెట్టకుండ వాటి సంరక్షణ బాధ్యతను కూడా తీసుకో వాలన్నారు ముఖ్యంగా అధికారులు ఈ కార్యక్రమంలో అత్యధికంగా పాల్గొనేలా చూడాలన్నారు. అనంతరం డ్వామా డిసిబిసి ట్రైనింగ్ సెంటర్ ప్రాంగణంలోఉన్న వనాన్ని డ్వామా పిడి అమర్నాథ్ రెడ్డి జిల్లా కలెక్టర్ గారికి వనములో ఉన్న 2500 టేకు చెట్లను, అల్ల నేరేడు చెట్ల ను, మామిడి చెట్లను, జామ చెట్లను, సీతాఫల చెట్లను, చూపించారు ఈ వనమునకు కాంపౌండ్ కూడా నిర్మించనున్నామని, ఈ పండ్ల చెట్లే కాకుండా పనస పండ్ల చెట్టును కూడా పెంచబోతున్నామని జిల్లా కలెక్టర్‌కి వివరించారు. ఈ వన సంరక్షణకు ఏదైనా అవస రమై తే నా దృష్టికి తీసుకు రావాలని డ్వామా పిడికి సూచించారు. మా ఆధ్వర్యంలో దాదాపు ఐదు లక్షల మొక్కల సిద్ధంగా ఉన్నాయని కలెక్ట ర్ గారికి వివరించారు, అటవీ శాఖ వారు కూడా ఇదేవిధంగా వనా లను పెంచి సంరక్షించాలని ఫారెస్ట్ అధికారి శివశంకర్ రెడ్డి కి సూచిం చారు. ఆర్గానిక్ పండ్లను ఆకుకూరలను పండించి మిల్లెట్స్ కేఫ్ మాది రిగానే కలెక్టరేట్‌లో విక్రయించేలా చూడాలని డ్వామా పిడి అమర్నా థ్ రెడ్డికి సూచించారు. కార్యక్రమంలో నగరపాలక కమిషనర్ భార్గవ్ తేజ, డ్వామా పిడి అమర్నాథ్ రెడ్డి, మెప్మా పీడీ మరియు డిఆర్డిఏ ఇన్చార్జి పిడి నాగ శివలీల. జిల్లా ఫారెస్ట్ అధికారి శివ శంకర్ రెడ్డి, పంచాయతీ రాజ్ ఎస్ఈ సుబ్రహ్మణ్యం, ఆర్డబ్ల్యుఎస్ ఎస్ఈ నాగేశ్వర రావు, డిపిఓ నాగరాజు నాయుడు,తదితర అధికారులు పాల్గొన్నారు.

## నేటి మొక్కలే రేపటి తరానికి జీవనాధారం



సోమల, జూలై 28, మనం న్యూస్ : నేటి మొక్కలే రేపటి తరానికి జీవనాధారం అని ఏపిఎం శివ పేర్కొన్నారు. జిల్లా కలెక్టర్ షన్మోహన్ ఆదేశాల మేరకు శుక్రవారం ఉదయం నుంచి సంఘంలోని ప్రతి మహిళ తప్పనిసరిగా ఒక మొక్కను నాటాలని ఆదేశించారని తెలిపారు. ఆదేశాల మేరకు సోమల మండలంలోని స్వయం సహాయక సభ్యులకు 2500 వివిధ రకాలైన మొక్కలను కొని స్వచ్ఛందంగా అందిచడం జరిగిందని తెలిపారు. మొక్కలను సంరక్షించాల్సిన బాధ్యత కూడా ఆ సభ్యురాలి చూడాలని కోరారు. కలిగిరి వద్దగల నర్సరీ నుంచి జామ, సీతాఫలం, బాదం, దానిమ్మ మరియు నేరేడు వంటి పండ్ల రకాలను సంఘమిత్రల సహకారంతో తీసుకొని వచ్చి సభ్యులకు అందజేయడం జరిగింది. మొక్కలు అన్నిటిని పొలాల వద్ద, ఇంటి ఆవరణంలో నాటించడం జరిగిందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఏపీయం శివతో పాటు సిసిలు గంగోజీ, నరసింహులు, సంఘమిత్రలు, మండల సమాఖ్య అధ్యక్షులు పాల్గొన్నారు.

## జగన్నాథ్ రెడ్డికి నివాళులర్పించిన ఎమ్మెల్యే



బంగారు పాల్యం, జూలై 28, మనం న్యూస్: పూతలపట్టు నియోజకవర్గం కాణిపా కంనందు యాదమరి మండలం ఈవో పిఆర్‌డి హరినాథ్ రెడ్డి తండ్రి జగన్నాథ్ రెడ్డికి శుక్రవారం పూతలపట్టు శాసనసభ్యులు ఎమ్మెస్ బాబు ఆయన మృతదేహం వద్ద నివాళులర్పించి పూలమాలవేసి వారి కుటుంబ సభ్యులకు మనోధైర్యం తెలుపుతున్న ఎమ్మెల్యే. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్‌పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు అధికారులుపాల్గొన్నారు.

# పోలవరానికి జగనే శని

(మొదటిపేజీ తరువాయి)

చంద్రబాబు కొనియాడారు. పోలవరం ప్రాజెక్టును సీఎం జగన్ మోహన్ రెడ్డి అహంకారంతో నాశనం చేశారని టీడీపీ అధినేత చంద్రబాబు మండిపడ్డారు. అమరావతిలోని టీడీపీ ఆఫీసులో పోలవరం ప్రాజెక్టుపై ప్రభుత్వ తీరుపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చారు. పోలవరం సహా అన్ని ప్రాజెక్టులపై ప్రజలను చైతన్యం చేస్తామని, జగన్ తీరును ఎండగట్టేలా చేస్తామని, జగన్‌ను గద్దె దించేలా ప్రజల్లో మార్పుకు యత్నిస్తామని అన్నారు. లేకుంటే రాష్ట్రానికి తీరని అన్యాయం జరగగలదని బాబు అన్నారు. ప్రభుత్వం తీరు వల్ల ప్రాజెక్టు పడకేసిందన్నారు. పోలవరం పునరావాసానికి టీడీపీ హయాంలో రూ. 4114 కోట్లు ఖర్చు పెట్టినట్టు తెలిపారు. వైసీపీ హయాంలో నిర్వాసితుల కోసం కేవలం రూ. 1890 కోట్లే ఖర్చు చేశారని చంద్రబాబు పేర్కొన్నారు. పోలవరం నిర్వాసితులకు ఎకరానికి రూ. 19 లక్షలు ఇస్తామని ఇచ్చిన హామీని తుంగలో తొక్కారన్నారు. పరిహారం ఇవ్వకపోగా లబ్దిదారుల జాబితా మార్చి అవకతవకలకు పాల్పడ్డారన్నారు. ప్రమాణ స్వీకారం రోజునే పోలవరం పనులను నిలిపేసిన ఘనత జగన్‌దేనని చంద్రబాబు ఎద్దేవా చేశారు. సుమారు 15 నెలల పాటు పోలవరం వద్ద ఎలాంటి నిర్మాణ సంస్థే లేకుండా చేశారన్నారు. కాంట్రాక్టరును మార్చొద్దని పీపీఏ చెప్పినా జగన్ వినలేదన్నారు. పీపీఏ స్పష్టంగా చెప్పినా మూర్ఖుడు కాంట్రాక్టరును మార్చారని చంద్రబాబు విమర్శించారు. నాటి వైఎస్ ప్రభుత్వం వేసిన చిక్కుముళ్లను విడదీసి పోలవరం నిర్మాణం చేపట్టామన్నారు. పోలవరం నిమిత్తం టీడీపీ హయాంలో 11,537 కోట్లు ఖర్చు పెడితే.. జగన్ కేవలం రూ. 4611 కోట్లతో సరిపెట్టారన్నారు. టీడీపీ హయాంలో 45.72 మీటర్ల ఎత్తున పోలవరం నిర్మించాలనుకుంటే జగన్ 41.15 మీటర్ల ఎత్తుతోనే సరిపెడుతున్నారని చంద్రబాబు విమర్శించారు. పరిహారం ఇవ్వకపోగా లబ్దిదారుల జాబితా మార్చి అవకతవకలకు పాల్పడ్డారన్నారని మండిపడ్డారు. ప్రమాణస్వీకారం రోజునే పోలవరం పనులు నిలిపివేసిన సీఎం జగన్ ప్రమాణ స్వీకారం రోజునే పోలవరం పనులను నిలిపేసిన ఘనత జగన్‌దేనని చంద్రబాబు ఎద్దేవా చేశారు. సుమారు 15 నెలల పాటు పోలవరం వద్ద ఎలాంటి నిర్మాణ సంస్థే లేకుండా చేశారన్నారు. కాంట్రాక్టరును మార్చొద్దని పీపీఏ చెప్పినా జగన్ వినలేదన్నారు. పోలవరం ప్రాజెక్ట్ అథారిటీ చెప్పినా మూర్ఖుడు కాంట్రాక్టరును మార్చారని జగన్‌పై ఆగ్రహం వ్యక్తం చేశారు. నాటి వైఎస్ ప్రభుత్వం వేసిన చిక్కుముళ్లను విడదీసి పోలవరం నిర్మాణం చేపట్టామన్నారు. పోలవరం నిమిత్తం టీడీపీ హయాంలో 11,537 కోట్లు ఖర్చు పెడితే జగన్ కేవలం రూ. 4611 కోట్లతో సరిపెట్టారన్నారు. టీడీపీ హయాంలో 45.72 మీటర్ల ఎత్తున పోలవరం నిర్మించాలనుకుంటే జగన్ 41.15 మీటర్ల ఎత్తుతోనే సరిపెడుతూ రాష్ట్రానికి ద్రోహం చేస్తున్నారని మండిపడ్డారు. పోలవరం తరతరాల ఆకాంక్ష అని టీడీపీ అధినేత చంద్రబాబు అన్నారు. ధవళేశ్వరం ఆనకట్ట కంటే ముందే పోలవరం నిర్మించాలనే ప్రతిపాదన ఉందన్నారు. టీడీపీ అధినేత చంద్రబాబునాయుడు ప్రాజెక్టుల పరిశీలనకు వెళ్లనున్నారు. ఆగస్టు 1వ తేదీ నుంచి రాయలసీమలో సాగునీటి ప్రాజెక్టుల సందర్శన ఉంటుందని, 3న గండికోట రిజర్వాయర్ పరిశీలన తర్వాత అనంతపురం జిల్లాకువస్తారు. 4న కళ్యాణదుర్గంలో బైరవానితిప్ప ప్రాజెక్టు, పేరూర్‌లో ఇతర ప్రాజెక్టులు పరిశీలిస్తారు.

## అన్నదానానికి విరాళాలు ఇచ్చి అమ్మవారి కృపకు పాత్రులు కాగలరు

- చైర్మన్ చంద్రశేఖర్ రెడ్డి



చంద్రగిరి, జూలై 28, మనం న్యూస్ : చంద్రగిరి గ్రామ దేవత శ్రీ మూలస్థాన ఎల్లమ్మ ఆలయంలో అన్నదాన్నికి విరాళాలు ఇచ్చి అమ్మవారి కృపకు పాత్రులుగలరు అని పాలక మండలి చైర్మన్ చంద్రశేఖర్ రెడ్డి భక్తులకు పిలుపునిచ్చారు. శుక్రవారం ప్రతి వారం అమ్మవారి ఆలయానికి వచ్చే భక్తులకు అన్న దానం జరుగుతుంది. ఈ నేపథ్యంలో స్థానిక పాతపేట చెందిన వీరం గారి మంజు నాథ్ కుటుంబ సభ్యులు అన్నదాన్నికి దాతలుగా వ్యవహరించారు. ఈవో పుట్టా రామకృష్ణారెడ్డి ఉభయ దాతలు వారి కుటుంబసభ్యులకు ఆలయ మర్యాదలు చేసి, శ్రీ మూలస్థాన ఎల్లమ్మ దర్శన ఏర్పాట్లు గావించి, తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో పాలక మండలి మెంబర్లు కోలా మల్లికార్జున(మల్లీ), వేమా రెడ్డి, శిరీష్ కుమార్, టిడిపి నాయకులు రమేష్ రెడ్డి, భక్తులు పాల్గొన్నారు.

## రాయలసీమలో ఇరిగేషన్ ప్రాజెక్టులను రద్దు చేసిన ద్రోహి సిఎం జగన్

- మదనపల్లి మాజీ ఎమ్మెల్యే దొమ్మాలపాటి రమేష్

మదనపల్లి, జూలై 28, మనం న్యూస్: రాష్ట్ర వ్యాప్తంగా 102 ప్రాజెక్టులను కూడా ఒక్క జీవోతో రద్దు చేసిన ఘనత జగన్ కే దక్కిందని మాజీ ఎమ్మెల్యే రమేష్ అన్నారు.శుక్రవారం టిడిపి కార్యాలయంలో విలేకరులతో సమావేశం ఏర్పాటు చేశారు. తెలుగు గంగా ప్రాజెక్ట్ 2020 నాటికి పూర్తి చేస్తామని చెప్పి 2023 అయిన ఇంకా పూర్తి చేయలేని అసమర్థులుగా నిలిచారు హంద్రీనీవా, గాలేరు నగరి ఫేస్ 1, ఫేస్ 2 ఏవీ కూడా అసమర్థంగానే ఉంచి ఇరిగేషన్ పరంగా రాయలసీమ అభివృద్ధికి నోచుకోలేని స్థితిలో ఉంచారని తెలియచేశారుఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు మదనపల్లె మండల ప్రధాన కార్యదర్శి కత్తి లక్ష్మన్న, సుబ్రమణ్యం రెడ్డి, నియోజకవర్గ తెలుగు యువత ప్రధాన కార్యదర్శి కార్తిక్, పసుపులేటి శ్రీనివాసులు, సికిందర్, పచ్చిపాల వెంకటేష్ పాల్గొన్నారు.

## ఢిల్లీలో డెంగ్యూ విజృంభణ..

(మొదటిపేజీ తరువాయి)

జ్వరం భయపెడుతండటంతో ప్రజలు ఆందోళన చెందుతున్నారు. డెంగ్యూ, టైఫాయిడ్, మలేరియా లక్షణాలతో జ్వరాలు వస్తుండడంతో ప్రభుత్వ, ప్రైవేటు ఆస్పత్రులు నిండిపోతున్నాయి. దేశ రాజధాని ఢిల్లీలోనూ ఇదే పరిస్థితి నెలకొంది. ఎన్సీఆర్ పరిధిలో ఇటీవల వచ్చిన వర్షాలు, వరదలతో ఢిల్లీలో డెంగ్యూ, మలేరియా కేసులు పెరుగుతున్నాయి. ఢిల్లీ మున్సిపల్ కార్పొరేషన్ తెలిపిన వివరాల ప్రకారం.. ఈ ఏడాది జూలై 22 వరకు ఢిల్లీలో మొత్తం 187 డెంగ్యూ కేసులు నమోదయ్యాయి. 2018 నుంచి పోలిస్తే ఈ స్థాయిలో కేసులు రావడం ఇదే అత్యధికం. కేవలం జూలై మొదటి మూడు వారాల్లో డెంగ్యూ కేసులు దాదాపు 65 నమోదయ్యాయి. జూన్లో 40, మేలో 23 వెలుగు చూశాయి. వీటికి తోడు 61 మలేరియా కేసులు నమోదయ్యాయ్యాయి. ఈ నేపథ్యంలో ఢిల్లీలో డెంగ్యూ పరిస్థితిని సమీక్షించేందుకు ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్ శుక్రవారం సచివాలయంలో సమావేశాన్ని ఏర్పాటు చేశారు. నగరాన్ని పట్టి పీడిస్తున్న డెంగ్యూ కేసులను ఎదుర్కోవడానికి సమగ్ర వ్యూహాన్ని రూపొందించాలని లక్ష్యంగా నిర్వహించిన ఈ సమావేశానికి ఆరోగ్య మంత్రి సౌరభ్ భరద్వాజ్, మేయర్ షెల్లీ ఒబెరాయ్, సంబంధిత శాఖల అధికారులు హాజరయ్యారు. అనంతరం ఆరోగ్య మంత్రి సౌరభ్ భరద్వాజ్ శుక్రవారం మీడియాతో మాట్లాడారు. 20 డెంగ్యూ నమూనాలకు జీనోమ్ సీక్వెన్సింగ్ నిర్వహించగా.. వాటిలో 19 నమూనాలలో టైప్-2 తీవ్రమైన స్ట్రెయిన్ ఉన్నట్లు తేలినట్లు చెప్పారు. డెంగ్యూ రోగులకు ఆసుపత్రుల్లో పడకలు రిజర్వ్ చేయాలని, ఆసుపత్రులు 'మొహల్లా' క్లినిక్లలో తగినన్ని మందుల నిల్వ ఉండేలా చూడాలని ఢిల్లీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్ ఆరోగ్య శాఖను ఆదేశించినట్లు భరద్వాజ్ తెలిపారు. ఇంటి చుట్టుపక్కలా ప్రాంతాల్లో నీరు నిలిచిపోయి ఉండటం, పరిసరాలు అపరిశుభ్రంగా ఉన్న ప్రదేశాల్లో దోమలువృద్ధి చెందడానికి ఆస్కారం ఉంటుందన్న ఆయన.. ఈ కారణంగానే దేశ రాజధానిలో పరిస్థితి తీవ్రతరంగా మారినట్లు తెలిపారు. ఈ క్రమంలో డెంగ్యూ వ్యాప్తిని నియంత్రించే చర్యల్లో భాగంగా దోమల ఉత్పత్తికి అవకాశమిచ్చే ఇళ్లకు రూ. 1000, వాణిజ్య సంస్థలకు రూ. 5000కు జరిమానాను పెంచుతున్నట్లు పేర్కొన్నారు.

## గ్రూపింగ్‌కు కన్వీనర్‌ను నియమిస్తాం

(మొదటిపేజీ తరువాయి)

పటోలే శుక్రవారం ప్రకటించారు. 26 పార్టీలతో కూడిన ప్రతిపక్ష కూటమి గతంలో జూలై 17-18 తేదీల్లో బెంగళూరులో సమావేశమైంది. ఎన్సీపీ అధినేత శరద్ పవార్తో సమావేశం అనంతరం కాంగ్రెస్ నాయకుడు నానా పటోలే మాట్లాడుతూ.. సెప్టెంబర్ మొదటి వారంలో సమావేశాన్ని షెడ్యూల్ చేయాలని కాంగ్రెస్ సూచించిందని చెప్పారు. అయితే తేదీలు ఇంకా ఖరారు కాలేదని ఆయన తెలిపారు. 'ఇండియా' కూటమిలో ఏ సభ్యుడు కూడా అధికారంలో లేని రాష్ట్రంలో ప్రతిపక్ష సమావేశం జరగడం ఇదే తొలిసారి. విపక్ష పార్టీల మొదటి సమావేశానికి బీహార్ ముఖ్యమంత్రి నితీష్ కుమార్‌కు చెందిన జేడీయూ పాట్నాలో ఆతిథ్యం ఇవ్వగా, రెండోది బెంగళూరులో జరగగా.. కాంగ్రెస్ ఆతిథ్యం ఇచ్చింది. ముంబైలో జరిగే సమావేశానికి శివసేన (యూబీటి), ఎన్సీపీ శరద్ పవార్ వర్గం, కాంగ్రెస్ ఆతిథ్యం ఇచ్చే అవకాశం ఉంది. జులై 17-18 తేదీల్లో బెంగళూరులో 26 పార్టీల ప్రతిపక్ష కూటమి 'ఇండియా' రెండో సమావేశం జరిగిన తర్వాత, గ్రూపింగ్‌కు కన్వీనర్‌ను నియమించేందుకు కూటమి 11 మంది సభ్యుల కమిటీని ఏర్పాటు చేస్తుందని కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే తెలిపారు. మేము 11 మంది సభ్యులతో సమన్వయ కమిటీని ఏర్పాటు చేస్తాము. కమిటీ కన్వీనర్గా ఎవరు ఉండాలనే దానిపై సమావేశం నిర్వహిస్తుంది. సమావేశం ముంబైలో జరుగుతుంది అని కాంగ్రెస్ చీఫ్ మల్లికార్జున్ ఖర్గే ఒక సమావేశం తర్వాత సంయుక్త విలేకరుల సమావేశంలో అన్నారు.

## అంతా ఏఐ మాయ!

న్యూఢిల్లీ, జూలై 28 : ప్రస్తుతం ప్రపంచవ్యాప్తంగా హాలీవుడ్ చిత్రం బార్బీ ఫీవర్ నడుస్తోంది. వార్నర్ బ్రదర్స్ సమర్పణలో మార్గోట్ రాబీ, ర్యాన్ గోస్లింగ్ నటించిన ఈ చిత్రం విజయవంతంగా ప్రదర్శితమవుతోంది. ఈ చిత్రం పుణ్యమాని అంతటా గులాబీ రంగు పులుముకొంది. ఆఖరికి గూగుల్లో బార్బీ చిత్రం గురించి సెర్చ్ చేసినా బ్రౌజర్ సైతం అదే రంగు కనిపిస్తోంది. దీనికి ఏఐని, పొలిటికల్ యాంగిల్ని మిక్స్ చేస్తే ఎలా ఉంటుంది? అదే ఆలోచన వచ్చింది ఓ ఔత్సాహికుడికి. మన దేశ రాజకీయ నాయకులకు అలా ఏఐ సాయంతో బార్బీ మేకోవర్ ఇచ్చాడు ఓ వ్యక్తి. ప్రధాని మోదీ, కాంగ్రెస్ అగ్రనేతలు సోనియా గాంధీ, రాహుల్గాంధీ, నితిన్ గడ్కరీ, మమతా బెనర్జీ, అమిత్ షా, లాలూ ప్రసాద్ యాదవ్, అరవింద్ కేజ్రీవాల్‌కు సినిమాటిక్ లుక్ ఇచ్చారు. మంచి మేకప్, కొత్త హెయిర్ స్టైల్స్, గులాబీ రంగుల దుస్తులతో మెరుస్తున్న ఆ ఫొటోలను ఓ వ్యక్తి ఇన్‌స్టాగ్రామ్ ఖాతాలో పంచుకున్నాడు. 'ఇందులో మీకు నచ్చిన వ్యక్తి ఎవరు?' అంటూ కామెంట్ను జోడించాడు. అంతే ప్రస్తుతం ఈ ఫొటోలు సామాజిక మాధ్యమాల్లో చక్కర్లు కొడుతున్నాయి. నిత్యం ఒకే తరహా దుస్తుల్లో కనిపించే నాయకులు.. ఇలా ట్రెండీ లుక్కులో కనిపించడంతో ఈ ఫొటోలు వైరల్గా మారాయి.

## మహారాష్ట్రను కుదిపేస్తున్న వర్షాలు

ముంబయి, జూలై 28 : గత కొన్ని రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలు మహారాష్ట్రను అతలాకుతలం చేస్తున్నాయి. రాజధాని ముంబయితో పాటు పూణె, నాగ్‌పూర్, షోలాపూర్‌లోని లోతట్టు ప్రాంతాలు నీట మునిగాయి. గడిచిన 24 గంటల్లో ముంబయి శివారు ప్రాంతాల్లో భారీ వర్షం కురిసిందని అధికారులు తెలిపారు. శుక్రవారం ఉదయం కూడా ఎడతెరిపి లేకుండా వర్షం కురుస్తోందని అన్నారు. నేడు నగరంలో భారీ నుండి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని, నగరానికి రెడ్ అలెర్ట్ జారీ చేసినట్లు భారత వాతావరణ శాఖ (ఐఎండి) వెల్లడించింది. దీంతో నగరంలోని ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలకు సెలవు ప్రకటించినట్లు బృహన్ ముంబయి మునిసిపల్ కార్పొరేషన్ (బిఎంసి) తెలిపింది. ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, అత్యవసరమైతే తప్ప బయటికి రాకూడదని బిఎంసి హెచ్చరించింది.గత 24 గంటల్లో ఛత్రపతి శివాజీ మహారాజ్ టెర్మినల్‌లో 153.5 మి.మీ., బైకుల్లాలో 119 మి.మీ, బాంద్రాలో 106 మి.మీ వర్షపాతం నమోదైనట్లు ఐఎండి అధికారులు తెలిపారు.

# ప్రతిష్ఠంభన మధ్యే విపక్షాల ఆందోళన

(మొదటిపేజీ తరువాయి)



వేసి, తాము లేవనెత్తిన అంశంపై చర్చించాలని కాంగ్రెస్, వామపక్షాలు, టీఎంసీ, ఎస్పీ, ఆప్, ఎన్సీపీ, డీఎంకే పార్టీలకు చెందిన 47 మంది ఎంపీలు శుక్రవారం ఉదయం రూల్ 267 ప్రకారం నోటీసులు ఇచ్చారు. అయితే సభ ప్రారంభమైన వెంటనే ఇద్దరు సభ్యులకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపింది. పదవీ విరమణ చేస్తున్న బీజేపీ ఎంపీ వినయ్ దినర్ టెండూల్కర్‌కు వీడ్కోలు పలికింది. అనంతరం రూల్ 267 ప్రకారం నోటీసులిచ్చిన ఎంపీల పేర్లను రాజ్యసభ చైర్మన్ జగదీప్ ధన్‌కర్ చదివారు. సభ్యులు లేవనెత్తిన అంశంపై చర్చించేందుకు అంగీకారం తెలిపానని గుర్తు చేశారు. పార్టీలకు అతీతంగా స్వల్ప కాలిక చర్చలో పాల్గొనాలని కోరారు. ప్రజలకు స్ఫూర్తిదాయకంగా సభ్యులు ప్రవర్తించాలని కోరారు. ప్రతిరోజూ ఒకే విధమైన పరిస్థితి కొనసాగడం వల్ల సభ్యులకు దక్కవలసిన గౌరవం లభించదన్నారు. తాను అనేక విధాలుగా సమాచారాన్ని సేకరించానని, ఈ సమాచారం చాలా బాధాకరంగా ఉందని చెప్పారు. రుసగా ప్రతి సమావేశాల్లోనూ, ప్రతి రోజూ రూల్ 267 ప్రకారం అనేక నోటీసులు వస్తున్నాయన్నారు. గడచిన 23 ఏళ్లలో ఇలాంటి ఎన్ని నోటీసులకు అనుమతి లభించిందో ఈ సభకు తెలుసునని చెప్పారు. ప్రశ్నోత్తరాల సమయం చాలా ముఖ్యమైనదని, ఎంపీలు ప్రభుత్వాన్ని ప్రశ్నలు అడుగుతారని చెప్పారు. పార్లమెంటరీ కార్యకలాపాలకు ప్రశ్నోత్తరాల సమయం హృదయం వంటిదని తెలిపారు. దీంతో డెరెక్ ఒబ్రెయిన్ స్పందిస్తూ, ఇదంతా మాకు తెలుసని అన్నారు. ఈ సమావేశాలు ప్రాంభమైనప్పటి నుంచి మణిపూర్ సమస్య గురించి ప్రతిపక్షాలు లేవనెత్తుతున్నాయని, దానిని చేపట్టాలని డిమాండ్ చేశారు. జగదీప్ ధన్‌కర్ స్పందిస్తూ, 'దీని గురించి మీకు తెలుసునని నాకు తెలుసు. మీరు చెప్పనక్కర్లేదు. కేవలం వినండి చాలు. మీరు వింటే, మీకు అర్థమవుతుంది' అని అన్నారు. కానీ ఒబ్రెయిన్ వెనుకంజ వేయలేదు. అప్పుడు ఆయనను తన స్థానంలో కూర్చోవాలని ధన్‌కర్ కోరారు. మిస్టర్ డెరెక్ ఒబ్రెయిన్, నాటకీయ ప్రదర్శనలు చేయడం మీకు అలవాటుగా మారింది. ప్రతిసారీ మీరు లేచి నిలబడతారు, అది మీ విశేష అధికారంగా భావిస్తారు. సభాపతి స్థానాన్ని గౌరవించడం మీ కనీస కర్తవ్యం. నేను ఏం చెప్పినా, మీరు లేచి, నాటక ప్రదర్శనలు చేస్తారని మండిపడ్డారు. జగదీప్ ధన్‌కర్ వ్యాఖ్యలపై స్పందించిన ఒబ్రెయిన్ మాట్లాడుతూ, ఆయన ముందు ఉన్న బల్లపై గట్టిగా కొడుతూ, తాను నిబంధనలకు అనుగుణంగానే ప్రవర్తిస్తున్నానని చెప్పారు. దీంతో ధన్‌కర్ స్పందిస్తూ, 'బల్ల మీద కొట్టకండి. దాన్ని కొట్టకండి. ఇది రంగస్థలం కాదని అన్నారు. 'మేం దీనిని సహించం, ఐయామ్ సారీ' అన్నారు. ఒబ్రెయిన్ ఏదో చెప్పబోతుండగా, ధన్‌కర్ సభను సోమవారానికి వాయిదా వేశారు. 'దీనిని మేం భరించలేం' అని అంటూ సభ నుంచి వెళ్లిపోయారు. మణిపూర్ అంశంపై పార్లమెంటు ప్రతిష్ఠంభనకు కారణమవుతున్న రూల్ 267 పై కేంద్ర మంత్రి, రాజ్యసభలో బీజేపీ పక్ష నేత పీయూష్ గోయల్ తొలిసారి వివరణ ఇచ్చారు. ఏ సమస్య అయినా చర్చల ద్వారా పరిష్కరించుకోవచ్చని, కానీ విపక్ష పార్టీలు రూల్ 267 కింద చర్చ జరపాలని పట్టుబట్టడం సరికాదని అన్నారు. మణిపూర్ హింసపై చర్చ విషయంలో అధికార, ప్రతిపక్షాల మధ్య ఏడు రోజులుగా ప్రతిష్ఠంభన కొనసాగుతోంది. రూల్ 267 కింద సభాకార్యక్రమాలన్నీ రద్దు చేసి చర్చ జరపాలని ప్రతిపక్షాలు పట్టుపడుతుండగా, అధికార పార్టీ మాత్రం నిరాకరిస్తోంది. స్వల్పకాలిక చర్చకు సిద్ధమని పదేపదే చెబుతోంది. ఈ నేపథ్యంలో రూల్ 267 నిబంధన కింద ఎందుకు చర్చను ప్రభుత్వం ఎందుకు కాదంటోందో కేంద్ర మంత్రి పీయూష్ గోయెల్ శనివారంనాడు వివరణ ఇచ్చారు. మణిపూర్ అంశంపై సరైన పద్ధతిలో చర్చ జరపాలని మరోసారి విపక్షాలకు మేము విజ్ఞప్తి చేస్తున్నాం. ఏ సమస్యకైనా చర్చలే పరిష్కారం. పార్లమెంటులో చర్చకు మేము అంగీకరించాం. అయితే విపక్షాలు మాత్రం రూల్ 267 రూల్ కిందనే చర్చ జరపాలని ఆ తర్వాత పట్టుబట్టాయి. మరొక మార్గం లేనప్పుడు మాత్రమే ఈ రూల్ వర్తింపజేయాలి. కానీ, ఈరోజుతో ఏడు రోజుల సభాసమయం గడిచిపోయింది. అత్యంత అరుదైన సందర్భాల్లో మాత్రమే రూల్ 267 అమలు చేయాల్సి ఉంటుందని కేంద్ర మంత్రి చెప్పారు. ఈ రూల్ కింద చర్చ జరపాలంటే, సభాపతి అనుమతిపై ఆరోజు నిర్దేశిరచిన సభా కార్యక్రమాలన్నీ రద్దు చేసి అత్యవసరంగా చర్చ మొదలుపెట్టాలి.

## కావాలనే లీక్ చేశారు..





న్యూఢిల్లీ, జూలై 28 : మణిపూర్ పరిణామాలు.. కాంగ్పోక్పి మహిళల నగ్న ఊరేగింపు ఘటన కేసుపై సుప్రీం కోర్టుకు హోం శాఖ నివేదించిన(అఫిడవిట్ రూపంలో) అంశాలను ఆయన మీడియాకు వివరించారు. ఈ క్రమంలోనే ఆయన సంచలన వ్యాఖ్యలు చేశారు. 1990 నుంచి మణిపూర్లో జాతుల నడుమ ఘర్షణలు జరుగుతున్నాయని.. తాజా పరిణామాల వరకు మాట్లాడారాయన. కేంద్రంలో మణిపూర్లో కాంగ్రెస్ అధికారంలో ఉన్నప్పుడు.. 1993లో నాగా-కుకీ, 1993 మే నెలలో మెయితీ-పంగల్, 1995లో కుకీ-తమిళులు, 1997-98 నడుమ కుకీ-పైతే ఘర్షణలు జరిగాయని గుర్తు చేశారాయన. అలాగే.. తాజా కుకీ-మెయితీ ఘర్షణల్లో భాగంగా మే 4వ తేదీన మహిళలపై జరిగిన దారుణంపైనా స్పందించారు. ఘటనలో వీడియో తీసిన వ్యక్తి అరెస్ట్ అయ్యాడు. అతని నుంచి వీడియో తీసిన మొబైల్ ఫోన్ పోలీసులు స్వాధీనం చేసుకున్నాం. పార్లమెంటు వర్షాకాల సమావేశాల నేపథ్యంలో.. మోదీ ప్రభుత్వాన్ని ఇబ్బంది పెట్టేందుకు అభాగ్యులైన కుకీ మహిళలతో కూడిన వీడియోను వైరల్ చేసి ఉంటారని భావిస్తున్నాం. వీడియోను కుట్రతోనే.. ఉద్దేశపూర్వకంగా లీక్ చేసి ఉంటారని అనుకుంటున్నాం. ఈ కుట్రను తేల్చేందుకే దర్యాప్తు కొనసాగుతోంది అని తెలిపారాయన. ఇదేకాదు.. మణిపూర్ ఉద్రిక్తతలను రెచ్చగొట్టేందు 2022లో మయన్మార్లో జరిగిన సంఘటనల తాలుకా రెండు వీడియోలను సోషల్ మీడియాలో ప్రసారం చేస్తున్నారు. వాటికి సంబంధించి కూడా మణిపూర్ పోలీసులు ఎఫ్ఐఆర్ నమోదు చేశారు అని వివరించారాయన. 'మణిపూర్ ఘటనకు సంబంధించిన కేసు సీబీఐకి బదిలీ అయ్యింది. ఆరు కేసులను ఇప్పటికే సీబీఐకి పంపాం. ఏడో కేసు ఫైల్ కూడా పంపాల్సి ఉంది. మరో మూడు కేసుల్ని జాతీయ దర్యాప్తు సంస్థకి అప్పగించాం. దర్యాప్తు నిష్పక్షపాతంగా కొనసాగుతుందని హామీ ఇస్తున్నాం. అలాగే.. మణిపూర్ వీడియో ఘటన కేసు విచారణ కూడా మణిపూర్ రాష్ట్రం బయటే జరగడం సబబుగా భావిస్తున్నాం. అందుకే ఈ విషయాన్ని సుప్రీంకోర్టుకు విజ్ఞప్తి చేశాం' మణిపూర్ మహిళల ఊరేగింపు సమయంలో.. అక్కడ పోలీసులుగానీ, ఆర్మీగానీ లేదని తేలింది. ఇటు నిఘా సంస్థలుగానీ, అటు హోం శాఖ గానీ.. వీడియోకు సంబంధించిన ఎలాంటి క్లూస్ దొరకలేదని వెల్లడించారా యన. ఘటనకు కారకులైన వారిపై కఠిన చర్యలు ఉంటాయని హోంమంత్రి అమిత్ షా స్పష్టం చేశారు.

మణిపూర్ అల్లర్లకు సంబంధించి ఇప్పటిదాకా 6,065 ఎఫ్ఐఆర్లు నమోదు అయ్యాయని తెలిపారు. కేంద్రం జోక్యం తర్వాత మణిపూర్ పరిస్థితి కొంతవరకు అదుపులోకి వచ్చింది. జులై 18వ తేదీ నుంచి మణిపూర్లో మరో మరణం సంభవించకుండా చూశాం అని అమిత్ షా మీడియాకు వివరించారు. మే 3వ తేదీ నుంచి జరుగుతున్న మణిపూర్ ఘర్షణలతో ఇప్పటిదాకా 147 మంది మరణించగా.. 40 వేల మందిని సురక్షిత ప్రాంతాలకు తరలించినట్లు అధికారులు చెబుతున్నారు. అలాగే.. ప్రస్తుతం అక్కడి పరిస్థితులు అదుఉలోనే ఉన్నాయని.. 72 శాతం ప్రభుత్వ ఉద్యోగులు తిరిగి విధుల్లో చేరారని.. 82 శాతం విద్యార్థులు తిరిగి బడి బాట పట్టారని వెల్లడించారు. వీలైనంత త్వరలో మణిపూర్ గడ్డపై శాంతిభద్రతలు పూర్తిస్థాయిలో సాధారణం అవుతాయని భావిస్తున్నట్లు అమిత్ షా తెలిపారు.

## ఫిరాయింపుల నిరోధక చట్టం సవరణ

- అలాంటి ప్రతిపాదన లేదన్న కేంద్రం

న్యూఢిల్లీ, జూలై 28 : ఫిరాయింపుల నిరోధక చట్టాన్ని సవరించే ప్రతిపాదనేదీ తమ వద్ద లేదని కేంద్ర ప్రభుత్వం శుక్రవారం లోక్‌సభలో తెలిపింది. ఎన్నికైన, నామినేటెడ్ సభ్యులు తమ పార్టీని ఫిరాయించకుండా నిరోధించేందుకు రాజ్యాంగంలోని పదో షెడ్యూల్‌లో నిబంధనలు పొందుపరిచారు. పదో షెడ్యూల్‌ని కానీ, ఫిరాయింపుల నిరోధక చట్టాన్ని కానీ సవరించే యోచన లేదని కేంద్ర న్యాయ శాఖ మంత్రి అర్జున్ రామ్ మేఘ్వాల్ ఓ ప్రశ్నకు లిఖిత పూర్వక సమాధానమిచ్చారు. చట్ట సవరణపై లోక్‌సభ స్పీకర్ గత జూలైలో నిర్వహించిన ప్రిసైడింగ్ అధికారుల సమావేశంలో ఏకాభిప్రాయం కుదరలేదని తెలిపారు. చట్టాన్ని అధ్యయనం చేసేందుకు నియమించిన కమిటీ సభ్యుల్లో రెండు భిన్నాభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. సభాపతికి మరిన్ని అధికారాలు కల్పించాలని మెజార్టీ సభ్యులు అభిప్రాయపడ్డారు. పార్టీ అధ్యక్షుడికి అధికారం కల్పించాలని మరికొంత మంది సభ్యులు సూచించారు. ఒక పార్టీ నుంచి ఎన్నికైన ఎమ్మెల్యేలు, ఎంపీలు మరో పార్టీలోకి ఫిరాయిస్తున్న ఘటనలు పెరిగిపోతున్న నేపథ్యంలో ఫిరాయింపుల నిరోధక చట్టాన్ని కఠినతరం చేయాలన్న డిమాండ్లు వినిపిస్తున్నాయి.

## బుల్లెట్ ట్రైన్‌కు భూసేకరణ సమస్య

- జాప్యానికి అదే కరాణమన్న మంత్రి వైష్ణవ్

న్యూఢిల్లీ, జూలై 28 : భూసేకరణలో ఎదురవుతున్న సవాళ్లతోనే ముంబైఅహ్మదాబాద్ మధ్య ప్రతిష్టాత్మక బుల్లెట్ రైలు ప్రాజెక్టులో జాప్యం జరుగుతోందని రైల్వే శాఖ మంత్రి అశ్వని వైష్ణవ్ పేర్కొన్నారు. భూసేకరణ సమస్యలతోనే ప్రాజెక్టులో అవాంతరాలు ఎదురవుతున్నాయని మంత్రి శుక్రవారం రాజ్యసభలో చెప్పారు. ఈ మెగా ప్రాజెక్టు పలు అంశాల్లో పురోగతిలో ఉన్నా భూసేకరణ అంశం ఇప్పటికీ ప్రధాన అవరోధంగా ముందుకొచ్చిందని అన్నారు. 2015లో చేపట్టిన అధ్యయన నివేదిక ఆధారంగా ఈ ప్రాజెక్టు లక్షా8వేల కోట్ల వ్యయంతో 8 ఏండ్ల వ్యవధిలో పూర్తవుతుందని అంచనా వేశారు. భూసేకరణ సహా పలు సమస్యల కారణంగా ప్రాజెక్టు అంతకంతకూ జాప్యమవుతోంది. ఈ ప్రాజెక్టు కోసం 1389 హెక్టార్ల భూమి అవసరం కాగా ఇప్పటికే 1381 హెక్టార్ల భూమి సేకరించారు. మహారాష్ట్రలో ప్రాజెక్టుకు అవసరమైన భూ సేకరణ ప్రాజెక్టుకు ప్రధాన అడ్డంకిగా మారింది. భూసేకరణలో సవాళ్లు ఎదురవుతున్నా నిర్మాణపరంగా బుల్లెట్ ట్రైన్ ప్రాజెక్టు పలు మైలురాళ్లను అధిగమించిందని మంత్రి తెలిపారు. ఈ ప్రాజెక్టుకు సంబంధించి సివిల్ కాంట్రాక్టులన్నింటినీ నిర్మాణ సంస్థలకు అప్పగించామని, ప్రాజెక్టును 28 కాంట్రాక్ట్ ప్యాకేజీలుగా విభజించి 23 ప్యాకేజీలను ఇప్పటికే కాంట్రాక్టర్లకు కేటాయించామని తెలిపారు. 248.64 కిలోమీటర్ల ఫౌండేషన్, 206.96 కిలోమీటర్ల మేర పిల్లర్లను పూర్తిచేయడం కీలక మైలురాయి అని మంత్రి పేర్కొన్నారు. దీనికి తోడు 69.8 కిలోమీటర్ల సూపర్‌స్ట్రక్చర్ కూడా పూర్తయిందని చెప్పారు. ఇక ఇప్పటివరకూ ఈ ప్రాజెక్టుపై ఏకంగా రూ.45,621.17కోట్ల వ్యయాన్ని వెచ్చించినట్టు వెల్లడించారు. భూసేకరణ ప్రక్రియ కొలిక్కిరాగానే ప్రాజెక్ట్ వ్యయం, పూర్తయ్యే సమయంపై స్పష్టత వస్తుందని చెప్పారు. రాబోయే నెలల్లో భూసేకరణ ప్రక్రియ వేగవంతమవుతుందని అన్నారు.

## రొట్టెల పండగకు ప్రత్యేక ఏర్పాట్లు

- పెయిడ్ ఆర్టిస్టులను పెట్టి తిట్టించడం సరికాదు
- నెల్లూరు దర్గాలో విపిఆర్, ఆదాల ప్రత్యేక ప్రార్థనలు



నెల్లూరు, జూలై 28 (మనం న్యూస్): రొట్టెల పండుగను ఘనంగా నిర్వహించేందుకు ఒకపక్క పకడ్బందీ ఏర్పాట్లు చేస్తుంటే అది ఓర్వలేక పెయిడ్ ఆర్టిస్టులను పెట్టి తిట్టిస్తున్నారని ఇది మంచి పద్ధతి కాదని నెల్లూరు ఎంపి ఆదాల ప్రభాకర్ రెడ్డి విమర్శించారు. నెల్లూరు నియోజకవర్గంలోని. 41వ డివిజన్లో కార్పొరేటర్ విజయలక్ష్మి, ఇంచార్జ్ బాబ్జిల ఆధ్వర్యంలో శుక్రవారం 10 లక్షల రూపాయలతో నిర్మించే రోడ్డుకు ఎంపి ఆదాల ప్రభాకర్ రెడ్డి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ నెల్లూరులో తిట్టుకునే సంస్కృతి ఇప్పుడు మొదలైందని, ఇది మంచి పద్ధతి కాదని హితవు పలికారు. గత 30 ఏళ్లుగా నెల్లూరు వాసులకు నేనేంటో తెలుసునని అన్నారు. వాళ్ళ విమర్శలు చేయడం వల్ల వారికే నష్టం తప్ప, మాకు ఒరిగేదేమి లేదని పేర్కొన్నారు. 41వ డివిజన్లో నాలుగేళ్లలో మూడున్నర కోట్ల రూపాయలు నిధులు ఖర్చు పెట్టామని తెలిపారు. ఇటీవల 20 లక్షల రూపాయలతో రోడ్డు వేశామని చెప్పారు. స్థానిక అవసరాలను బట్టి ఇంకా 30 నుంచి 40 లక్షల రూపాయలు దాకా వెచ్చించేందుకు వెనుకాడమని తెలిపారు. గురువారంతో ముగిసిన 'జగనన్న సురక్ష' కార్యక్రమం ఎంతో గొప్పదని ఎంపి ప్రశంసించారు. ప్రతి ఒక్కరి అవసరాలు తీర్చిందని అన్నారు. ఈ కార్యక్రమంలో విజయ డైరీ చైర్మన్ రంగారెడ్డి, డిసిసిబి మాజీ అధ్యక్షుడు ఆనం విజయ కుమార్ రెడ్డి, స్థానిక కార్పొరేటర్ విజయలక్ష్మి, ఇన్చార్జ బాబ్జి, కార్పొరేటర్లు అవినాష్, నూనె మల్లికార్జున యాదవ్, వైసీపీ నేతలు స్వర్ణ వెంకయ్య, నవీన్ కుమార్ రెడ్డి, కోడూరు కమలాకర్ రెడ్డి, ఆర్ఎస్సార్, మేఘనాథ్ సింగ్, హరిబాబు యాదవ్, పాశం శ్రీనివాసులు, శివ సునీల్ రెడ్డి, నరేంద్ర రెడ్డి, సుబ్బారెడ్డి, నరసింహారావు,మధు,తలారి విఠల్, జడ్పిటిసి సుధాకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు. ఇకపోతే సాయంత్రం నెల్లూరు నగరంలోని బారాషాహిద్ దర్గాను రాజ్యసభ సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి నెల్లూరు పార్లమెంట్ సభ్యులు ఆదాల ప్రభాకర్ రెడ్డి తదితరులు శుక్రవారం సాయంత్రం దర్శించుకున్నారు ఈ సందర్భంగా అక్కడ ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు ఆలయ కమిటీ వారికి ఘన స్వాగతం పలికింది.. అనంతరం వారు మీడియాతో మాట్లాడుతూ బారాషాహిద్ దర్గా రొట్టెల పండగకు లక్షలాదిమంది చేస్తున్నారని అందుకు అనుగుణంగా అన్ని ఏర్పాట్లు కూడా సిద్ధం చేశామని పేర్కొన్నారు.

## హైదరాబాద్-విజయవాడ హైవే బంద్

ట్రాఫిక్ అలర్ట్

హైదరాబాద్, జూలై 28 (మనం న్యూస్): వరద బీభత్సం.. హైదరాబాద్-విజయవాడ మార్గంలో బస్సులు రద్దు.. ప్రత్యామ్నాయ మార్గాల్లో అందుబాటులోకి బస్సులు కీసర మధ్య మున్నేరు వాగు ఉధృతి తెలుగు రాష్ట్రాల్లో కుండపోతగా కురుస్తున్న వర్షాలకు హైదరాబాద్-విజయవాడ హైవేపై వరద ప్రవహిస్తోంది. దీని ప్రభావంతో రోడ్డును మూసివేసిన అధికారులు.. వేరే మార్గంలో వాహనాలను పంపిస్తున్నారు. ఈ క్రమంలో హైదరాబాద్-విజయవాడ రెగ్యులర్ బస్సులను టీఎస్ఆర్టీసీ రద్దు చేసింది. వర్షపు నీరు చేరుకోవడంతో హైదరాబాద్-విజయవాడ నేషనల్ హైవేపై వాహనాలు రాకపోకలు పూర్తిగా నిలిచిపోయాయి. ఆంధ్రప్రదేశ్లోని కృష్ణా జిల్లా కీసర టోల్గేట్ సమీపంలోని ఐతవరం వద్ద హైవేపై మున్నేరు వాగు ఉప్పొంగి ప్రవహిస్తోంది. దీంతో హైదరాబాద్-విజయవాడ హైవేపై ప్రయాణాలు పూర్తిగా ఆగిపోయాయి. రోడ్లపైకి భారీగా నీళ్లు చేరుకోవడంతో హైదరాబాద్ నుంచి విజయవాడ వెళ్లే వాహనాలను కోదాడ, హుజూర్ నగర్, మిర్యాలగూడ మీదుగా అధికారులు దారి మళ్లిస్తున్నారు. వేరే మార్గంలో వాహనాలను మళ్లిస్తుండటం, వర్షపు నీరు రోడ్లపై నిలిచిపోవడంతో భారీగా ట్రాఫిక్ జామ్ ఏర్పడింది. కోదాడ-హుజూర్నగర్ రహదారిపై ఏకంగా 5 కిలోమీటర్ల మేర వాహనాలు నిలిచిపోయాయి. ఐతవరం సమీపంలో మున్నేరు వాగు పొంగి ప్రవహిస్తున్న నేపథ్యంలో తెలంగాణ ఆర్టీసీ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి బస్సు సర్వీసుల విషయంలో ప్రయాణికులను అలర్ట్ చేస్తుంది. ఈ మేరకు తెలంగాణ రాష్ట్ర ఆర్టీసీ ఎండి సజ్జనార్ ట్వీట్ చేశారు. ఈ ట్వీట్లో సజ్జనార్ హైదరాబాద్, విజయవాడ జాతీయ రహదారిపై వరద ప్రభావం గురించి పేర్కొన్నారు.

# అతడి స్థానం మా గుండెల్లో..



శాంసన్‌పై సూర్యకుమార్ కామెంట్స్ వైరల్

టెస్టు సిరీస్లో వెస్టిండీస్‌ను చిత్తు చేసిన భారత జట్టు వన్డే సిరీస్లోనూ అదరగొట్టింది. గురువారం జరిగిన తొలి వన్డేలో టీమ్ఇండియా 5 వికెట్ల తేడాతో కరీబియన్లను మట్టికరిపించిన విషయం తెలిసిందే. ఈ మ్యాచ్లో సంజూ శాంసన్ తుది జట్టులో చోటు దక్కించుకపోవడంతో అభిమానులు నిరాశ చెందారు. అయితే.. విధ్వంసక ప్లేయర్ సూర్యకుమార్ యాదవ్ శాంసన్ జెర్సీతో దర్శనమిచ్చి ప్రేక్షకులను ఒకింత అయోమయానికి గురి చేశాడు. సంజూ పేరుతో ఉన్న జెర్సీతో సూర్య కుమార్ బౌండ్రీ వద్ద ఫీల్డింగ్ చేస్తున్న సమయంలో అభిమానులు 'శాంసన్ ఎక్కడా?.. శాంసన్ ఎక్కడా?' అని బిగ్గరగా అరవడంతో.. సూర్య అభిమానుల వైపు తిరిగి తన స్పందన తెలియజేశాడు. రెండు చేతులను హృదయాకారంలో చేసి సంజూ తన గుండెల్లో ఉన్నాడంటూ సైగల ద్వారా వాళ్లకు తెలిపాడు. ఈ వీడియో కాస్త సామాజిక మాధ్యమాల్లో వైరల్గా మారింది.దీనిపై అభిమానులు తమదైన శైలిలో పంచ్లు పేలుస్తున్నారు. 'సంజూ స్థానంతో పాటు అతడి జెర్సీ కూడా కొట్టేశావా?' అని ఓ నెటిజన్ ప్రశ్నించగా.. 'నీ ప్రేమకు మేం ఫిదా బ్రో' అంటూ మరొకరు ట్వీట్ చేశారు. అయితే.. సూర్య కుమార్కి కేటాయించిన జెర్సీ సైజ్ సరిపోకపోవడంతో అతను శాంసన్ జెర్సీ వేసుకున్నాడట. అతడి కొత్త జెర్సీ రెండో వన్డే తర్వాత రానుంది. విండీస్తో టీ20 సిరీస్‌కు ఎంపికైన వాళ్లతో బీసీసీఐ సూర్య జెర్సీని పంపించనుందని సమాచారం.

### బెడిసి కొట్టిన ప్రయోగాలు

మూడు మ్యాచ్‌ల సిరీస్‌లో తొలి వన్డేలో సునాయాసంగా నెగ్గిన రోహిత్ సేన.. శనివారం రెండో వన్డేలో తలపడనుంది. తొలి మ్యాచ్‌లో చేసిన ప్రయోగాలు బెడిసి కొట్టడంతో ఈ సారి కూడా బ్యాటింగ్ ఆర్డర్లో మార్పులు చేస్తారా? లేదా? పాత పద్ధతినే కొనసాగిస్తారా? అనే అనుమానాలు పెరిగిపోతున్నాయి. అంతేకాదు రెండో వన్డేలోనైనా సంజూను ఆడిస్తారా? లేదా? అనేది తెలియాల్సి ఉంది.

# అబ్బెబ్బే.. నాకు అలాంటి బలహీనత లేదు..

## బుకాయిస్తున్న బాబర్!



శ్రీలంకపై పాకిస్తాన్ టెస్టు సిరీస్ నెగ్గింది. ఏడాదిగా టెస్టు విజయం లేని పాక్కు ఇది శుభవార్తే. అయితే ఆ టీం కెప్టెన్, స్టార్ ప్లేయర్ బాబర్ ఆజమ్ మాత్రం ఈ సిరీసులో తేలిపోయాడు.ఒక్కటంటే ఒక్క ఇన్నింగ్సులో కూడా పెద్దగా ఆకట్టుకోలేదు. ముఖ్యంగా లంక స్పిన్నర్ ప్రభాత్ జయసూరియను బాబర్ ఏమాత్రం ఎదుర్కోలేకపోయాడు. ఈ సిరీసులో మూడు ఇన్నింగ్సుల్లో బ్యాటింగ్ చేసిన బాబర్.. కేవలం 25.33 సగటుతో 76 పరుగులే చేశాడు. ఈ మూడు సార్లూ ప్రభాత్ బౌలింగ్లోనే బాబర్ అవుటయ్యాడు. దీంతో ప్రభాత్ను బాబర్ ఎదుర్కోలేడని విమర్శలు వచ్చాయి. అయితే అలాంటిదేం లేదని బాబర్ తేల్చిచెప్పాడు.గతేడాది నుంచి ఇప్పటి వరకు ప్రభాత్ బౌలింగ్లో బాబర్ ఏకంగా ఆరుసార్లు అవుటయ్యాడు. దీంతో బాబర్ బలహీనతను ప్రభాత్ పట్టేశాడని ఫ్యాన్స్ అంటున్నారు. అయితే ఈ వ్యాఖ్యలు ఏమాత్రం కరెక్ట్ కాదని బాబర్ అన్నాడు. 'ఒక మ్యాచ్లో ప్రభాత్ ఏకంగా 50 ఓవర్లు వేస్తే.. ఏదో ఒక టైంలో నేను పొరపాటు చేయడం సహజమే' అని చెప్పాడు. 'తను శ్రీలంక బెస్ట్ బౌలర్లలో ఒకడు. తన బౌలింగ్లో నేను చాలాసార్లు అవుటవడం నిజమే. అయితే దీనిపై నేను కూడా బాగా వర్క్ చేశా. చివరి ఇన్నింగ్సులో పరుగులు కూడా చేశా' అని బాబర్ అన్నాడు.

# ఆసీస్‌ను ఆదుకున్న స్టీవ్ స్మిత్



లండన్: యాషెస్ 2023 సిరీస్లో ఆస్ట్రేలియా బ్యాటర్ స్టీవ్ స్మిత్ తన జోరు కొనసాగిస్తున్నాడు. ఇంగ్లండ్తో జరుగుతున్న ఐదో టెస్టో స్మిత్ అసాధారణ బ్యాటింగ్తో ఆసీస్ను ఆదుకున్నాడు. తొలి ఇన్నింగ్స్లో 185 పరుగులకే 7 వికెట్లు కోల్పోయి ఆలౌట్ దిశగా కొనసాగుతున్న జట్టుకు తనకే సాధ్యమైన ఆటతో ఊపిరిపోసాడు. ఓవైపు వికెట్లు పడుతున్నా.. మరోవైపు పరిస్థితులు బ్యాటింగ్‌కు ప్రతికూలంగా ఉన్నా.. ఇంకోవైపు ఇంగ్లండ్ బౌలర్లు చెలరేగుతున్నా.. చెక్కు చెదరని ఆత్మవిశ్వాసంతో క్రీజులో అడ్డుగోడగా నిలబడ్డాడు. 123 బంతుల్లో 6 ఫోర్లతో 71 పరుగులు చేసిన స్మిత్.. ఇంగ్లండ్ భారీ ఆధిక్యానికి గండికొట్టాడు. చివరకు క్రిస్ వోక్స్ బౌలింగ్లో కీపర్ క్యాచ్గా వెనుదిరిగిన స్మిత్.. అప్పటికే చేయాల్సిన నష్టం చేసాడు. 61/1 ఓవ్నట్స్కోర్ రెండో రోజు తొలి ఇన్నింగ్సును కొనసాగించిన ఆసీస్‌కు ఆదిలోనే గట్టి షాక్ తగిలింది. ఓవ్నట్ బ్యాటర్ మార్నస్ లబుషేన్ను జోరూట్ స్టన్నింగ్ క్యాచ్తో పెవిలియన్ చేర్చడంతో ఆసీస్ 115/2 స్కోర్‌తో లంచ్ బ్రేక్కు వెళ్లింది.రెండో సెషన్ ఆరంభం లోనే ఉస్మాన్ ఖవాజా(47)ను స్టువర్ట్ బ్రాడ్ ఔట్ చేయగా... ఆ కొద్ది సేపటికి ట్రావిస్ హెడ్(4) కూడా అతని బౌలింగ్లోనే వెనుదిరిగాడు. ఈ పరిస్థితుల్లో స్మిత్, మిచెల్ మార్ష్ ఇన్నింగ్స్ చక్కదిద్దే ప్రయత్నం చేయగా.. అండర్సన్ దెబ్బకొట్టాడు. ఆ వెంటనే అలెక్స్ క్యారీని జోరూట్ ఔట్ చేయగా.. మిచెల్ స్టార్క్(7)ను మార్క్ వుడ్ పెవిలియన్ చేర్చాడు. ఈ పరిస్థితుల్లో ప్యాట్ కమిన్స్‌తో కలిసి స్మిత్ ఇన్నింగ్స్ చక్కదిద్దాడు. సెంచరీ దిశగా దూసుకెళ్తున్న స్మిత్‌ను క్రిస్ వోక్స్ ఔట్ చేయగా..8వ వికెట్‌ను నమోదైన 51 పరుగుల భాగస్వామ్యానికి తెరపడింది. 95 ఓవర్లు ముగిసే సరికి ఆసీస్ 8 వికెట్లకు 273 పరుగులు చేయగా.. క్రీజులో ప్యాట్ కమిన్స్, టాడ్ మర్ఫీ ఉన్నారు. ఈ మ్యాచ్లో ముందుగా బ్యాటింగ్ చేసిన ఇంగ్లండ్ బజ్‌బాల్ బ్యాటింగ్‌తో 54.4 ఓవర్లలోనే 283 పరుగులు చేసింది.

మనం సినిమా
manamcinema



## బన్నీ సినిమాకు నో చెప్పిన శ్రీలీల.. కారణం ఏంటంటే?

ఇప్పుడంతా టాలీవుడ్‌లో శ్రీలీల నామమే జపం చేస్తున్నారు. తెలుగులో ఇప్పుడు రానున్న క్రేజీయెస్ట్ సినిమాలన్నింటిలో ఆమెనే కథానాయిక. వచ్చే ఏడాది వరకు చేతినిండా సినిమాలతో తెగ బిజీగా గడుపనుంది. ఇక ఇప్పుడు ఏ యంగ్ హీరోను తట్టిన శ్రీలీలనే హీరోయిన్‌గా కావాలని అంటున్నారట. అంత లక్కీ ఛార్మ్ అయిపోయింది ఈ కన్నడ సొగసరి. డెబ్యూ సినిమాతో బోటా బోటి మార్కులతో సరిపెట్టుకున్నా.. ధమాకాతో తిరుగులేని క్రేజ్ సంపాదించుకుంది. అందం, నటనే కాదు తన డ్యాన్స్‌లతోనూ అందరితో విజిల్స్ వేయించుకుంది. ఇక ఇదిలా ఉంటే తాజాగా ఈ బ్యూటీ పుష్ప-2 ఆఫర్‌ను తిరస్కరించిందని టాక్ నడుస్తుంది. పుష్ప-2 సినిమాలో ఓ ఐటెం సాంగ్ కోసం మేకర్స్ సంప్రదించగా శ్రీలీల సున్నితంగా వద్దని చెప్పేసిందట. దానికి కారణం కూడా లేకపోలేదు. కెరీర్ పీక్స్ స్టేజీలో ఉన్నప్పుడు ఐటెం పాట చేయడం రిస్క్ అని భావిస్తుందట. ఈ బ్యూటీ. అంతేకాకుండా ఐటెం సాంగ్ అంటే గ్లామర్ ఒలకబోయాల్సి ఉంటుంది. కానీ అది తన వల్ల కాదని నో చెప్పిందట. ఇందులో నిజమెంతుందో తెలియదు కానీ ఈ వార్త మాత్రం నెట్టింట తెగ వైరల్ అవుతుంది. దీనిపై పలువురు నెటిజన్లు సైతం పాట చేయకపోవడమే సరైన నిర్ణయం అని కామెంట్స్ చేస్తున్నారు. ఇక ఆ మధ్య త్రివిక్రమ్ డైరెక్షన్‌లో బన్నీ, శ్రీలీల కలిసి ఓ యాడ్ చేశారు. యాడ్ చూసిన వాళ్లకు వీళ్ల పేయిర్ చాలా ఫ్రెష్‌గా అనిపించింది. భవిష్యత్తులో బన్నీతో సినిమా చేసే చాన్స్ కూడా వచ్చే అవకాశాలు పుష్కలంగా ఉన్నాయి. ఇక శ్రీలీల చేతిలో ప్రస్తుతం అరడజను సినిమాలకు పైగానే ఉన్నాయి. అందులో పెద్దది అంటే గుంటూరు కారం అనే చెప్పాలి. ఈ సినిమా గనుక క్లిక్ అయితే శ్రీలీల రేంజే మారిపోతుంది.

# జైలర్ ఆడియో లాంచ్‌లో స్పెషల్ అట్రాక్షన్‌గా తమన్నా




తమిళ సూపర్ స్టార్ రజినీకాంత్ టైటిల్ రోల్ పోషిస్తున్న చిత్రం జైలర్ . టాలీవుడ్ మిల్కీ బ్యూటీ తమన్నా ఫీ మేల్ లీడ్ రోల్లో నటిస్తోంది. జైలర్ ఆగస్టు 10న గ్రాండ్‌గా విడుదల కానుంది. ప్రమోషన్స్‌లో భాగంగా జైలర్ ఆడియో లాంచింగ్ ఈవెంట్‌ను చెన్నైలోని నెహ్రూ ఇండోర్ స్టేడియంలో నిర్వహించబోతున్నారు. ఈవెంట్లో నువ్ కావాలయ్యా సాంగ్‌కు రిహార్సల్స్ చేస్తున్న వీడియో ఇప్పుడు నెట్టింట్లో ట్రెండింగ్ అవుతోంది. ఆడియో లాంఛింగ్ ఈవెంటుకు తలైవా, డైరెక్టర్ నెల్సన్ దిలీప్ కుమార్‌తోపాటు నిర్మాతలు, నటీనటులు, అభిమానులు పెద్ద సంఖ్యలో చేరుకున్నారు. ఈవెంట్‌లో అభిమానుల కోసం 1000 ఉచిత పాస్లను జారీ చేస్తున్నట్టు ప్రకటించిన వెంటనే.. కేవలం 15 సెకన్లలో మొత్తం పాస్లు క్లెయిమ్ చేసుకున్నారని మేకర్స్ ఇప్పటికే అప్డేట్ అందించారు. యాక్షన్ కామెడీ బ్యాక్ డ్రాప్‌లో తెరకెక్కుతున్న ఈ మూవీలో మలయాళ సూపర్ స్టార్ హీరో మోహన్ లాల్, సునీల్, తమన్నా ప్రధాన పాత్రల్లో నటిస్తున్నారు. మేకర్స్ ఇప్పటికే సినిమాలోని పాత్రలను ఇంట్రడ్యూస్ చేస్తూ విడుదల చేసిన వీడియో నెట్టింట వైరల్ అవుతోంది. జైలర్లో కన్నడ స్టార్ హీరో శివరాజుకుమార్, రమ్యకృష్ణ, యోగిబాబు, వసంత్ రవి ఇతర కీలక పాత్రలు పోషిస్తున్నారు. ఈ చిత్రానికి అనిరుధ్ రవిచందర్ బ్యాక్‌గ్రౌండ్ స్కోర్, మ్యూజిక్ అందిస్తుండగా.. సన్ పిక్చర్స్ బ్యానర్‌పై కళానిధి మారన్ నిర్మిస్తున్నారు. రజినీకాంత్ మరోవైపు జై భీమ్ ఫేం టీజే జ్ఞానవేళ్ దర్శకత్వంలో తలైవా 170 కూడా ప్రకటించాడని తెలిసిందే. లీడింగ్ ప్రొడక్షన్ హౌజ్ లైకా ప్రొడక్షన్స్ ఈ చిత్రాన్ని నిర్మిస్తోంది.

# దుల్కర్ సల్మాన్ - రానా కాంబో రెడీ..

### ఇంట్రెస్టింగ్‌గా కాంత టైటిల్ లుక్




మలయాళ స్టార్ హీరో దుల్కర్ సల్మాన్ బర్త్ డే సందర్భంగా అభిమానులకు బ్యాక్ టు బ్యాక్ అప్‌డేట్స్ అందిస్తూ ఖుషీ చేస్తున్నాడు. తాజాగా కొత్త సినిమా వార్త అందించారు. బాహుబలి స్టార్ రానా దగ్గుబాటితో కలిసి తాజా సినిమాకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చాడు, దుల్కర్ సల్మాన్ హీరోగా నటిస్తున్న ఈ చిత్రానికి కాంత టైటిల్‌ను ఫిక్స్ చేశారు. ఈ విషయాన్ని తెలియజేస్తూ టైటిల్ లుక్ విడుదల చేయగా.. నెట్టింట ట్రెండింగ్ అవుతోంది. నీల ఫేం సెల్వమణి సెల్వరాజ్ ఈ చిత్రానికి దర్శకత్వం వహిస్తున్నాడు. సెల్వరాజ్ తెరకెక్కించిన డాక్యుమెంటరీ సిరీస్ ది హంట్ ఫర్ వీరప్పన్ ఆగస్టు 4న నెట్ఫ్లిక్స్లో విడుదల కానుంది. ఈ సినిమా ఏ జోనర్లో రాబోతుందనేది ప్రస్తుతానికి సస్పెన్స్ నెలకొంది. లేటెస్ట్ టాక్ ప్రకారం దుల్కర్ సల్మాన్ ఇదివరకెన్నడూ కనిపించని సరికొత్ అవతార్లో కనిపించబోతున్నాడట. వేఫరెర్ ఫిలిమ్స్, స్పిరిట్ మీడియా సంయుక్తంగా ఈ చిత్రాన్ని తెరకెక్కిస్తున్నాయి. కాంత అనేది మమ్మల్ని ఒకచోట కలిపిన ప్రాజెక్ట్. అపారమైన ప్రతిభావంతులైన దుల్కర్ సల్మాన్, వేఫేరర్ బ్యానర్‌తో ఈ ప్రయాణాన్ని ప్రారంభించడం పట్ల సంతోషిస్తున్నాము. దుల్కర్ సల్మాన్ బర్త్ డే శుభాకాంక్షలు తెలియజేస్తూ.. కాంత ప్రపంచంలోకి స్వాగతం అని ట్వీట్ చేశాడు రానా.

Printed and Published by VUPPARI RAMESH KUMAR on behalf of Navatharam Publications Private Limited, Printed at Akshara Printers, Jana chaitanya Colony, Plot No.47, Tiruchanoor Road, Tirupathi (AP), And Published at H.No. 23-3-46, 1st Floor, Katamaraju vari Veedhi, Amaravathi Road, Naidupet, Guntur (District), AP-522002. CHIEF EDITOR: VUPPARI RAMESH KUMAR. RNI Reg No.APTEL/2016/73939. Phone No.040-27819999. E-mail Id: editor@manamnews.com.